నవతెలంగాణ

1

వరంగల్-ములుగు

సోమవారం సెప్టెంబర్ 09, 2024

పూర్తిగా ధ్వంసమైన ఆకేరు వాగు గేట్లు

పట్టించుకోని నీటిపారుదల శాఖ అధికారులు

మరమ్మతులు చేపట్టాలని రైతుల వేడుకోలు

నవతెలంగాణ-పర్వతగిరి

వర్ధన్నపేట మండలంలోని ల్యాబర్తి ఆకేరు వాగు ఫీడర్ ఛానల్‌కు వాగు గేట్లు పూర్తిగా ధ్వంసమయ్యాయి. వాగుకు వెళ్లే గేట్ల నుండి నీరు కొత్తూరు ఫీడర్ ఛానల్‌కు వెళ్లకుండా నీరంతా వథాగా వాగు కిందికి వెళ్తున్నాయి. ఫీడర్ ఛానల్‌కు 5కిలోమీటర్ల దూరం వరకు వరినాట్లు వేశారు. సుమారు 200ఎకరాల్లో ల్యాబర్తి, బంధనపెల్లి రైతులు బంధనపెలి తండా గిరిజన రైతులు ఫీడర్ ఛానల్‌కు ఉండబడిన తూముల నుండి పంటకు నీటిని



వాడుకుంటారు. మిగతా నీరు కొత్తూరు చెరువులోకి వెళ్తుంది. ఈ చెరువు కింద సుమారు 400 ఎకరాలకు నీరు అందేది. కానీ నీరు వథాగా వాగులోకి వెళ్తుంది. ఈ ఫీడర్ ఛానల్ వర్ధన్నపేట నీటిపారుదల శాఖ డీఈ పరిధిలో ఉన్నది. దీని మెయింటనెన్స్ వర్ధన్నపేట నీటిపారుదల శాఖ అధికారులు అలసత్యం వహిస్తున్నారు. దీనికి 30ఏండ్ల క్రితం ముగ్గురు లస్కర్లు ఉండేవారు. ప్రభుత్వ అధికారులు ఫీడర్ ఛానల్ కు ఒక లస్కర్ ను కేటాయించాలని రైతులు కోరుతున్నారు. కొత్తూరు చెరువు పూర్తిగా నిండిన తర్వాత పర్వతగిరి మండలంలోని రావూరు, పెద్దతండ, అన్నారం షరీఫ్ చెరువులోకి నీరు వెళ్తుంది. దీనికి ఒక ఉద్యోగిని నియమించి పూర్తిగా గేట్లకు మరమ్మతులు చేపట్టి రిపేర్ సక్రమంగా నీరు పోయేలా చర్యలు తీసుకోవాలని ల్యాబర్తి, కొత్తూరు గ్రామాల రైతులు కోరుతున్నారు.

పేద విద్యార్థికి ఆర్థిక సాయం

నవతెలంగాణ-నర్సంపేట

బీటెక్ కంప్యూటర్ సైన్స్‌లో సీటు సంపాదించి ఫీజు చెల్లించలేని స్థితిలో ఉన్న ఓ పేద విద్యార్థికి పలువురు ఆర్థికసాయం అందజేసి దాతత్వం చాటుకున్నారు. పట్టణానికి చెందిన గణిపాక శ్రీహన్సిక అనే విద్యార్థికి ప్రముఖ వైద్యులు పీ.గోపాల్ రూ.20వేలు, మాజీ కౌన్సిలర్ మండల శ్రీనివాస్, ఎంఎఫ్సీ యజమాని పెండ్యాల యాదగిరి రూ.5వేలు ఆర్థికసాయం అంద



జేశారు. భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదివి మంచి పేరు తెచ్చుకోవాలని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ఎస్సీ సెల్ నియోజకవర్గ అధ్యక్షులు కల్లెపల్లి సురేష్, బాణాల రమేష్, తెలంగాణ ఉద్యమకారుడు తడిగొప్పుల మల్లేష్, ముడుసు రాజు పాల్గొన్నారు.

మాటకుంటకు శాశ్వత మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని జమాల్‌పురం గ్రామ పరిధిలో గల మాటకుంట మళ్లీ తెగిపోయింది. ఇదే కుంటకు ఇప్పటికే మూడుసార్లు మరమ్మతులు చేపట్టారు.గత సంవత్సరం ఎఫ్‌డిఆర్ కింద అధికారుల సూచన మేరకు తాత్కాలిక మరమ్మతులు చేపట్టినా ఎలాంటి ఫలితం లేదని స్థానికులు చెబుతున్నారు. ఈ కుంట కింద సుమారు 200ఎకరాలు ఆయకట్టు ఉందని ఎన్నిసార్లు అధికారులకు మొరపెట్టుకున్న ఎలాంటి ఫలితం లేకుండా పోయిందని గ్రామస్తులు



ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకు ప్రధాన కారణం ఐబీ అధికారుల నిర్లక్ష్యమేనని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మాటకుంటకు శాశ్వత మరమ్మతులు చేపట్టేలా ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు చొరవ తీసుకొని ఐబీ అధికారులతో సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

మానవత్వం చాటుకున్న గ్రామస్తులు

రమ్య, సింధుకు రూ.60వేలు పోస్టల్ డిపాజిట్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కుక్కల రమ్యసింధుల తల్లి పదేండ్ల క్రితం మరణించగా వారిని వారి నాయనమ్మ కుక్కల ముచ్చాలు పెంచారు. 15రోజుల క్రితం కుక్కల ముచ్చాలు అనారోగ్యం కారణంగా మరణించడంతో వారిద్దరి దీనపరిస్థితి చూసి గ్రామంలోని ఉద్యోగ, వ్యాపారవేత్తలు గ్రామ పెద్దలు వారికి సహకారం అందించాలని వాట్సాప్ గ్రూప్ అడ్మిన్ ఉపాధ్యాయుడు పులి దేవేందర్ ముదిరాజ్ సూచించారు. దీంతో



గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరి సహకారంతో 60వేల రూపాయలు పోగుచేసి కుక్కల రమ్య సింధులకు పోస్టల్ అకౌంట్ ద్వారా చెరి రూ.30వేల రూపాయలు ఫిక్స్ డిపాజిట్ చేయించారు. కలామ్స్ ఫౌండేషన్ కార్యదర్శి పరికి మధుకర్ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి యువతతోనే సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పోస్ట్ ఆఫీసర్ కొన్‌రెడ్డి సాంబరెడ్డి, వట్టే రవి కిరణ్, రాజనాల రాజు, దొనకొండ కర్ణాకర్‌రెడ్డి, వట్టే శీను, మాడుగుల కుమారస్వామి, గుల్లపల్లి స్వామి, మెరుగు కుమారస్వామి, కటుకూరి రాజు, కుక్కల రాజాలు, కుమార్, అశోక్, కుక్కల మహేందర్, సాంబరాజు, కుక్కల రమేష్, రాజు పాల్గొన్నారు.

గుడుంబా సీజ్.. ఇద్దరిపై కేసు నమోదు

నవతెలంగాణ-ఖానాపురం

గుడుంబా అక్రమంగా తరలిస్తున్న ఇద్దరిపై కేసు నమోదు చేసి గుడుంబాను సీజ్ చేసినట్లు ఎస్సై సిహెచ్ రఘుపతి తెలిపారు. ఆయన అందించిన వివరాల ప్రకారం.. మండలంలోని నాజీ తండా గ్రామ క్రాస్ రోడ్డు వద్ద అనుమానస్పదంగా ఉన్న భూక్య గణేష్ (20), బోడ సరోజన అనుమానాస్పదంగా ఉండడాన్ని గమనించిన పోలీసులు వారిని తనిఖీ చేయగా.. వారి వద్ద 26 ప్యాకెట్లలో గుడుంబాలు నింపి ఉన్నట్లు గమనించారు. గుడుంబా



స్వాధీనం చేసుకొని ఇద్దరు పై కేసు నమోదు చేసినట్లు వారి పేర్కొన్నారు. వారు ఇరువురు నాజీ తండా గ్రామానికి చెందిన వారిగా గుర్తించారు. 26 ప్యాకెట్లలో సుమారు 39 లీటర్ల గుడుంబాను అక్రమంగా తరలిస్తున్నట్లు వారు తెలిపారు. గుడుంబా తయారుచేసిన అక్రమంగా తరలించిన సంబంధిత వ్యక్తులపై చట్టరీత్యా కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాధిత కుటుంబానికి 'సిరిసిల్ల' పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రానికి చెందిన వరంగల్ మాజీ కార్పొరేటర్ పిన్నింటి దశరథ రామారావు ఇటీవల అనారోగ్యంతో మరణించగా ఆదివారం తెలంగాణ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య సందర్శించి దశరథ రామారావు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట వెంట కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్‌రావు, మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్



నాయక్, పట్టణ అధ్యక్షులు కూసం రామచందర్,నాయకులు ఎస్.కె మహమ్మద్‌అలీ, పోకల శంకర్, మండ రవి, బోట్ల కనకరాజు, వెంకటేశ్వర్లు గ్రామ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జిట్టా బాలకృష్ణారెడ్డి మృతి బాధాకరం

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ ఉద్యమకారుడు, యువజన సంఘాల సమైక్య వ్యవస్థాపకుడు జిట్టా బాలకష్ణారెడ్డి అకాల మరణం బాధాకరమని గ్రేటర్ వరంగల్ 17వ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షుడు, కేయూ జేఏసీ చైర్మన్ కత్తెరపల్లి దామోదర్ అన్నారు. భువనగిరి జిల్లాలో మలిదశ తెలంగాణ ఉద్యమం అంటే గుర్తుకు వచ్చేది జిట్టా బాలకష్ణారెడ్డి పేరేనని, తెలంగాణ రాష్ట్ర సాధనకు అనేక యువజన సంఘాలను ఏకతాటిపైకి తెచ్చారన్నారు. తెలంగాణ సాంప్రదాయ సంస్కృతికి అద్దం పట్టేలా పలు కార్యక్రమాలు నిర్వహణతో పాటు యువతను చైతన్యపరిచి ఆరోగ్య శిబిరాలు గ్రామీణ క్రీడలు శ్రమదానాలు రక్తదానాలను ప్రోత్స హించారన్నారు. యువత బాలకష్ణారెడ్డిని స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.

జర్నలిస్టు కుటుంబాలకు అండగా ప్రభుత్వం

-మృతి చెందిన జర్నలిస్టు కుటుంబానికి రూ.లక్ష అందజేత

నవతెలంగాణ-ఖానాపురం

మండలానికి చెందిన జర్నలిస్టు మానేపల్లి శివ ఆర్థిక ఇబ్బందులు తాళలేక క్రిమిసంహారక మందు సేవించి ఆత్మహత్య చేసుకున్న విషయము విధితమే. వారి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలిచింది. ఆదివారం హైదరాబాద్‌లో జరిగిన ప్రజాపాలనలో జర్నలిస్ట్ సంక్షేమ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబానికి ప్రభుత్వ పరంగా లక్ష రూపాయలు అందించి మతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలిచింది. కాగా మానేపల్లి శివ భార్య లతకు రాష్ట్ర



మీడియా అకాడమి చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా రూ.1లక్ష చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐజేయు రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కోదాటి గోపాల కృష్ణ, ఐజేయు నాయకులు శీలం రమేష్, తోట సుధాకర్ ఉన్నారు.

ఆకేరులో చెక్‌డ్యామ్‌లతోనే ముప్పు

5 గంటల్లో 35 సెంటిమీటర్ల వర్షం

1.50 లక్షల క్యూసెక్కుల వరద

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ, చిన్నగూడూరు, నర్సింహుల పేట, సీరోల్ మండలాల్లో ఆకేరు వాగు సృష్టించిన బీభత్సం అంతా ఇంతా కాదు. సెప్టెంబర్ 1వ తేదీన మరిపెడ మండలంలో 5 గంటల్లో 35 సెంటిమీటర్ల వర్షపాతం పడడంతో భారీ వరద పోటెత్తింది. ఆకేరు వాగులో ఏకంగా 1 లక్షా 50 వేల క్యూసెక్కుల వరద చేరి అల్లకల్లోలం సృష్టించింది. మరిపెడ మండలంలో సుమారు 60 చెరువులుంటే 8 చెరువులు తెగిపోయి ఆకేరులోకి వరద చేరింది. ఈ వరద అర్ధరాత్రి సమయంలో పోటెత్తడంతో మరిపెడ మండలంలో పంటనష్టంతోపాటు పశుసంపదను తీవ్రంగా నష్టపోయారు. ప్రాణనష్టం జరుగకపోయినా పశునష్టంలో ప్రతి కుటుంబంతో నష్టాలబారినపడ్డారు.

చెక్‌డ్యామ్‌లతోనే ముప్పు

ఈ ప్రాంతంలో ఆకేరు వాగుపై చెక్‌డ్యామ్‌లు సుమారు 7-8 వున్నాయి. ఈ చెక్‌డ్యామ్‌లతోపాటు పురుషోత్తమాయగూడెం వద్ద మరిపెడ-మహబూబాబాద్ మధ్య ఎన్‌హెచ్ 365 రహదారిపైనున్న బ్రిడ్జి పక్కన మిషన్ భగీరథ పైప్‌లైన్‌కు రక్షణకవచంగా ఇంచు మించు బ్రిడ్జిని నిర్మించారు. దీంతో ఆకేరు నుండి వచ్చిన వరదకు కొట్టు కువచ్చిన తాడిచెట్లు సైతం ఈ పైప్‌లైన్‌కు చిక్కుకుపోయాయి. చెక్ డ్యామ్‌లను అధికంగా నిర్మించడం వల్ల వరద సులభంగా కిందకు వెళ్లకుండా ఆగిపోవడం వల్ల కూడా ఈ ముప్పు దాపురించిందని పలువురు రైతులు అభిప్రాయపడ్డారు.

డోర్నకల్‌లో భారీ నష్టం

డోర్నకల్ నియోజకవర్గంలో ఒకేరోజు మరిపెడ, నర్సింహుల పేట, చిన్నగూడూరు, సీరోలు మండలాల్లో భారీ వర్షపాతం నమోదైంది. ఎగువన దంతాలపల్లి మండలం అవతలనున్న పాలేరు వాగు ఇవతల మరిపెడకు దిగువన ఆకేరు వాగుల నడుమ భారీ వర్షపాతం నమోదు కావడంతో డోర్నకల్ నియోజకవర్గం అతలాకుతలమైంది.

భారీ నష్టాలు..

డోర్నకల్ నియోజకవర్గంలో పొలాల్లో భారీగా ఇసుకమేటలు వేశాయి. 3-5 అడుగుల ఎత్తులో ఇసుక మేటలు పేరుకుపోవడంతో రైతులు తీవ్ర నష్టాలకు గురయ్యారు. వ్యవసాయ బావుల్లోకి ఇసుక, పూడిక చేరిపోయింది. మోటర్లు కొట్టుకుపోవడంతో రైతులు అనేక వ్యయప్రయాసాలకు గురవుతున్నారు. త్రీఫేస్ కరెంటు పూర్తిగా స్తంభించింది. ఎటు చూసినా విద్యుత్ స్తంభాలు విరిగిపోయి, ట్రాన్స్‌ఫార్మర్లు కొట్టుకుపోవడంతో ఇప్పుడప్పుడే త్రీఫేస్ కరెంటును పునరుద్ధరించే అవకాశం కనిపించడం లేదు. దీంతో వ్యవసాయ పనులు సాగేలా లేవు. త్రీఫేస్ కరెంటు పునరుద్ధరించడానికి చాలా సమయం పట్టే అవకాశముండడంతో పంటలను కాపాడుకునే పరిస్థితి కనిపించడం లేదు.

వేల కోట్ల నష్టం..

భారీ వర్షాలతో మహబూబాబాద్ జిల్లాలో ముఖ్యంగా డోర్నకల్ నియోజకవర్గంలో భారీ నష్టాలు సంభవించాయి. వేలాది ఎకరాల్లో పంట నష్టం జరిగింది. వరి పొలాల్లో ఇసుకమేటలు వేయడం, పొలాల్లో బొందలు పడి సారవంతమైన మృత్తిక నాశనమైంది. పత్తి, మొక్కజొన్న, పెసర్లు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఇండ్లల్లో వున్న ధాన్యం, ఇతర తృణధాన్యాలు తడిసిపోయి పనికిరాకుండా పోయాయి. ఉద్యానపంటలు, కూరగాయల పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయి.

వేలాది పశువుల మృత్యువాత

డోర్నకల్ నియోజకవర్గంలో తండావాసులకు పశుసంపద ముఖ్యంగా గొర్లు, మేకలు పెద్దసంఖ్యలో వుంటాయి. ఆకేరు వరద పోటెత్తడంతో ఎడ్లు, బర్లు, గొర్లు, మేకలు సైతం కొట్టుకుపోయాయి. దీంతో రైతులు తీవ్రంగా నష్టపోయారు.

సర్వేలో నిమగ్నమైన అధికారులు

భారీ వరదతో జరిగిన నష్టాలను రెవెన్యూ, వ్యవసాయ, ఉద్యాన శాఖ, పశుసంవర్ధక శాఖాధికారులు సర్వేలో నిమగ్నమయ్యారు. ఇల్లిల్లు తిరిగి నష్టాలను నమోదు చేసుకునే పనిలో వున్నారు. అదేవిధంగా చెరువులు, కుంటలు, రోడ్ల నష్టాలపై సైతం అంచనాలను సంబంధి తాధికారులు రూపొంది స్తున్నారు. మొత్తంగా భారీ వర్షాలతో వేలాది కోట్ల నష్టం జరిగింది. వీటిని పునరుద్ధరించడానికి వేలాది కోట్ల రూపాయలు అవసరం కానున్నాయి. పురుషోత్తమాయగూడెం బ్రిడ్జి మరమ్మతులకే పెద్ద ఎత్తున నిధులు అవసరం కానున్నాయి. వందల కిలోమీటర్ల రోడ్లు పూర్తిగా దెబ్బ తిన్నాయి. కల్వర్టులు దెబ్బతిన్నాయి. ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్ శాఖల రోడ్లకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఇదిలావుంటే దెబ్బతిన్న పంటలు, భూముల విషయంలో కోలుకోవడానికి పదేళ్లు పడుతుందని రైతులు వాపోతున్నారు.

మేడారం ఇంగ్లీష్ మీడియం విద్యార్థులకు వైద్యం

ఆర్వో వాటర్ ప్లాంట్ మరమ్మతులు ప్రారంభం

నవతెలంగాణ కథనానికి స్పందన

విరోచనాలకు, జ్వరాలపై స్పందించిన అధికారులు

నవతెలంగాణ ఎఫెక్ట్

నవతెలంగాణ-తాడ్వాయి

మేడారం ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వైద్యులు వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. విద్యార్థులకు తాగునీరు సరఫరా చేసే ఆర్ఓ వాటర్ ప్లాంట్ పాడై పట్టించుకోవడంలేదని 'నవ తెలంగాణ'లో కథనం ప్రచురితమైంది. ఈ కథనానికి ఐటీడీఏ పీవో, డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్ఓలు స్పందించారు. తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ చిరంజీవి, జ్వరం పీడితులను (ముగ్గురు) గుర్తించి, మరికొందరు విరోచనాలు ప్రబలితే తగు విధమైన వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ విద్యార్థులను తరగతి గదిలో నుండి బయటికి పంపరాదు, ఉపాధ్యాయులు జాగ్రత్తగా చూసుకోవాలని సూచించారు. ఇలా ఉండగా విద్యార్థులకు కావాల్సిన తాగునీరు అందించే ఆర్ఓ వాటర్ ప్లాంట్ తొందరగా మరమ్మతులు చేయించాలని సూచించారు. లేకపోతే పాఠశాల నిర్వాహకులకే ముప్పు వాటిల్లుతుందని తెలిపారు. విద్యార్థులకు వ్యక్తిగత, పాఠశాల పరిసరాల పరిశుభ్రత పై అవగాహన కల్పించారు. 'నవతెలంగాణ'లో ప్రచురితమైన 'ఆశ్రమ పాఠశాలలో జ్వరాలు, విరోచనాలు' అనే వార్తా కథనం జిల్లాలోని అధికారుల్లో కలకలం రేపింది. దీంతో అధికారులంతా కలెక్టర్, ఐటిడిఏపిఓ ఆదేశాల మేరకు కదిలారు. ఈ కార్యక్రమంలో మేడారం ఇంగ్లీష్ మీడియం ప్రిన్సిపాల్ సాయిబాబా, తాడ్వాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చిరంజీవి, మేడారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ వైద్యులు శ్యామ్ కుమార్, ఏఎన్ఎంలు, ఆశాలు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



రామంచ సమ్మక్క కుటుంబాన్ని ఆదుకోవాలి

సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి టి ఉప్పలయ్య

నవతెలంగాణ-వరంగల్

హన్మకొండలోని మెయిన్ రోడ్ టు ఓల్డ్ బస్ డిపో రోడ్ డివైడర్ వద్ద పని చేస్తుండగా కారు ప్రమాదానికి గురైన పరిశుధ్య కార్మికురాలు రామంచ సమ్మక్క కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సీఐటీయూ మున్సిపల్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఉప్పలయ్య అన్నారు. ఈ సందర్భంగా ఎంజిఎంలో వైద్యం పొందుతున్న రామంచ సమ్మక్కను యూనియన్ నాయకులు పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం



తెల్లవారుజామున 4 గంటల నుండి పని చేస్తున్న మున్సిపల్ పారిశుధ్య కార్మికురాలు సమ్మక్క హనుమకొండలోని మెయిన్‌రోడ్డు 2 ఓల్డ్ బస్ డిపో రోడ్‌లో డివైడర్ వద్ద పని చేస్తూ ఉండగా శ్రీరామ్‌రెడ్డి హాస్పిటల్ ఎదురుగా అంబేద్కర్ విగ్రహం వైపు వెళ్తున్న కారు వచ్చి నేరుగా ఢీకొట్టడం వల్ల ఆమె డివైడర్‌ని దాటి రోడ్డుపైన పడిపోయింది. దీంతో రెండు కాళ్లకు విరిగి పోయాయని తెలిపారు. చికిత్స పొందుతున్న సమ్మక్కను పరామర్శించిన వారిలో తెలంగాణ మున్సి పల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ వరంగల్, హనుమకొండ జిల్లాల నాయకులు మున్సిపల్ యూనియన్ హనుమకొండ జిల్లా కార్యదర్శి టి ఉప్పలయ్య, జిల్లా అధ్యక్షులు బరపట్టి మహేష్, వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను ప్రకాష్, సింగారపు బాబు, జీవన్, మున్సిపల్ యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు యాసబాబు సందర్శించారు.

పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యుడు మధూకర్

నవతెలంగాణ-చెన్నారావుపేట

భారీ వర్షాల నష్టపోతున్న రైతులను, కౌలు రైతులను ఆదుకోవాలని సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు పరికి మధుకర్ డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని ఉప్పరపల్లి, కల్‌నాయక్ తండా గ్రామాల్లో పత్తి,మిర్చి పంటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వాతావరణంలో వచ్చిన మార్పుల వల్ల అకాల వర్షాలు కురుస్తూ రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నాయన్నారు. ఒక ఎకరానికి 10నుంచి 20క్వింటాళ్ల పత్తి కాస్తుందని ఆశాభావంతో ఉన్న



రైతులకు భారీ వర్షాలతో కన్నీళ్లే ముగిలాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు రైతులు ,కౌలు రైతులు దిక్కు తోచని పరిస్థితిలో వున్నారని ఇప్పటికైనా వ్యవసాయ అధికారులు కుర్చీలకు పరిమితం కాకుండా మొద్దు నిద్ర వీడి గ్రామాలలో పంట సర్వే నిర్వహించి రైతులకు ఎంత మేరకు నష్టం జరిగిందో ప్రభుత్వం దష్టికి తీసుకెళ్లి రైతులను ఆదుకోవాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు,కౌలు రైతులకు ఎకరానికి 10 నుండి 20వేల వరకు నష్టపరిహారం అందించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వం చెప్పినట్టుగా కౌలు రైతులను గుర్తించి వారికి పంట రుణాలు కూడా అందించాలని ప్రభుత్వాన్ని కోరారు.తక్షణమే అధికారులు పంట నష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం చెల్లించాలని, లేనియెడల రైతులను,కౌలు రైతులను ఏకం చేసి ఆందోళన, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో రైతులు, కౌలు రైతులు పప్పు వెంకన్న, గుగులోతు లక్ష్మణ్, సమ్మలు, పప్పు శ్రీపాల్, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.

గ్రామాల్లో స్పెషల్ శానిటేషన్ నిర్వహించాలి

జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్

నవతెలంగాణ-ములుగు

గ్రామాల్లో ఎలాంటి అంటువ్యాధులు ప్రబలకుండా ప్రతిరోజు స్పెషల్ శానిటేషన్ నిర్వహించాలను జిల్లా పంచాయతీ అధికారి ఒంటేరు దేవరాజ్ తెలిపారు. జిల్లాలోని అందరు పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, మండల పంచాయతి అధికారులు, మండల పరిషత్ అభివద్ధి అధికారులు ఈ దిగువ సూచనలు పాటించాలని ఆయన అన్నారు. వర్షాకాలం, వరదలు దష్ట్యా ఎటువంటి అంటు రోగాలు తలెత్తకుండా ప్రతి రోజు స్పెషల్ శానిటేషన్ నిర్వ హించాలనీ,అవసరమైన గ్రామ పంచాయతీల్లో శివారు ప్రాంతాల్లో స్థానిక డాక్టర్స్, వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశాల సమన్వయంతో మెడికల్ క్యాంపు నిర్వహించి, ప్రజలు వ్యాధుల బారిన పడకుండా చర్యలు గైకొనాలన్నారు. శిథిలావస్థలో ఉండి, కూలి పోయే ఇండ్ల వివరాలు తీసుకొని వారిని వారి బంధువులు ఇండ్లకి కానీ, రెహాబిటేన్ సెంటర్ కి తరలించాలి. రోడ్లు, వరద కాలువలు, మునిగిన చోట బారికెడ్స్, నిషేధ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలన్నారు. వరదలకు ఆస్కారం ఉన్న ప్రాంతాల్లో అవసరమైన వరదనివారణ చర్యలు గైకొనటానికి అవసరమైన బోట్స్, రోప్స్ తదితరాలు సిద్ధంగా ఉంచుకుని, ఆస్తి, ప్రాణనష్టం తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. వాటర్ ఫ్లో ఎక్కువ ఉన్న చెరువులు, వాగులు, గోదావరి నందు చేపలు పట్టడం నిషేధం చెయ్యాలి. ప్రతి రోజు మైక్ ద్వారా, డప్పు ద్వారా టామ్ టామ్ వేయించాలని ఆదేశించారు. మండల అభివద్ధి అధికారులు, మండల పంచాయతీ అధికారులు మీ మీ గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకొని ప్రతి రోజు పర్యవేక్షణ చేయించాలని అట్టి పనులకు సంబంధించిన ఫోటోలను గ్రూప్‌లో పోస్ట్ చేయాలని ఈ విషయమై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు.

కాల్వల పునరుద్ధరణ పనులను పరిశీలించిన ఐబీ అధికారులు

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని పంభాపూర్ గ్రామంలో గౌరారం వాగుపై ఉన్న పంభాపూర్ ఆనకట్ట, అప్రోచ్ కెనాల్ వర్క్ ఉన్న ఇసుక మేటల తొలగింపు, కాల్వలో పునరుద్ధరణ పనులను స్థానిక పంభాపూర్ రైతులతో కలిసి శనివారం ఐబి శాఖ అధికారుల బందం పర్యటించారు. సుమారు రూ.15 లక్షలతో నిధులతో రైతులకు సాగునీరు అందించే ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు. గౌరారం చెక్ డ్యాం అనకట్ట, కాల్వల పునరుద్ధరణ, పంభాపూర్ ఊర చెరువు కట్టకు పడిన గండ్లు పూడ్చుట, ఎంసీ నర్సయ్యకుంట, అంకంపల్లి సత్తికుంట మొదలైన వివిధ రకాల పనులను కాలి నడకన తిరిగి పరిశీ లించారు. పంభా పూర్ రైతులకు సాగునీరు అందించేందుకు చర్యలు



చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. వర్షాలు తగ్గగానే పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.బి.ఈఈ నారాయణ, డిఈ ఎగ్గడి సదయ్య, ఏఈ ప్రశాంత్, ముక్తి రామస్వామి, కల్తి నారాయణ, జిగట కృష్ణ, కల్తి నర్సింగరావు, అర్రెం కష్ణ, అశోక్ పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు అండగా కాంగ్రెస్

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్

పిడుగుపడి, వాగులో పడి మృతి చెందిన వారి కుటుంబాలకు బియ్యం, ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని నార్లాపూర్ గ్రామంలో ఇటీవల భారీ వర్షాల కారణంగా పిడుగు పాటుకు పశువుల కాపరి పుట్ట మహేష్ మతి చెందగా, కాల్వపల్లి గ్రామంలో ప్రమాదవశాత్తు వాగులో పడి మృతి చెందిన జేరుపోతుల మల్లికార్జున్, అనే రెండు బాధిత కుటుంబాలకు, ఆదివారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్య క్షులు దేవేందర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి బాధిత కుటుంబాలను ఓదార్చి, పరామర్శించారు. వారి, వారి ఒక్కో



కుటుంబానికి రూ.5వేల రూపా యలు, 50కేజీల బియ్యం, నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సంద ర్భంగా మండల అధ్యక్షులు బొల్లు దేవేందర్ మాట్లాడుతూ ప్రకతి వైపరీ త్యాలకు మృతి చెందిన, నష్ట పోయిన కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంద న్నారు. కార్యక్రమంలో మేడారం ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ అర్రేం లచ్చు పటేల్, పిఏసిఎస్ మాజీ చైర్మన్ పాక సాంబయ్య, మాజీ సర్పంచ్ ఇర్ప సునీల్ దొర, మండల ఉపాధ్యక్షులు ఇప్ప నాగేశ్వరావు, నునావత్ శ్రీను, మడకం శోభన్, సంజీవరెడ్డి, తండాల శ్రీను, ఆకుల సమ్మయ్య ఎనగంటి రామయ్య పాల్గొన్నారు.

ముగ్గురు దొంగలు అరెస్టు రిమాండ్

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

వరుస దొంగతనాలకు పాల్ప డుతున్న ముగ్గురుని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై తాజుద్దీన్ తెలిపారు. ఎస్సై ఆదివారం విలేకరులతో మాట్లాడారు. ఆగస్టు 24న ఏటూ రు నాగరంలోని షిరిడి సాయి బాబా దేవాలయంలో దొంగలు పడి హుండీ ఎత్తుకెళ్లారన్నారు. మండల కేంద్రంలో సాయంత్రం వేళ వాహనాలను సోదాలు చేస్తుండగా ఒకరు అనుమానాస్పదంగా కనబడడంతో అదుపులోకి తీసుకొని విచారించామన్నారు. అతడు మంగపేట మండలం తిమ్మంపేట గ్రామానికి చెందిన నూనెవంతుల గాలయ్య అని తెలిసిందన్నారు. బాబా గుడిలో దొంగతనానికి పాల్పడింది తనే అన్నట్లుగా ఒప్పుకున్నట్లు తెలిపారు. మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని హనుమాన్ దేవాలయంలో కూడా హుండీ దొంగలించింది అతడే అని విచారణలో వెల్లడైందన్నారు. మండల కేంద్రంలో రాత్రివేళ గ్యాస్ సిలిండర్లు దొంగతనానికి గురవుతున్నట్లు కొంతమంది ఫిర్యాదు చేయగా రాత్రివేళ పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో ఇద్దరు మహిళలు అనుమానాస్పదంగా తచ్చాడుతో కనిపించారన్నారు. వారిని అదుపులోకి తీసుకుని విచారించగా చేన్న గణపతి ఇంట్లో రెండు గ్యాస్ సిలిండర్లు, లింగం లక్ష్మీ నరసింహస్వామి ఇంట్లో ఒక గ్యాస్ సిలిండర్ను దొంగలించినట్లు వారు ఒప్పుకున్నారు.ఈ మేరకు వారిపై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించినట్లు ఎస్సై తెలిపారు.



మరమ్మత్తులు చేపట్టాలి : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని పెద్దకోడపాక గ్రామం నుండి పరకాల క్రాస్ రోడ్ వరకు వెళ్లే రహదారి ప్రమాదకరంగా మారిందని, వెంటనే మరమ్మతులు చేపట్టి ప్రమాదాలను నివారించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి మంద శ్రీకాంత్ అన్నారు. ఆదివారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గుంతల మయమైన రోడ్డును పరిశీలించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ పెద్దకోడపాక నుండి పరకాల క్రాస్ లలిత రెస్టారెంట్ వరకు వెళ్లే రోడ్డు మొత్తం గుంతల మయంగా మారడంతో రాత్రివేళ వచ్చే ద్విచక్ర వాహన దారులు గుంతలను గమనించక ప్రమాదాల బారిన పడుతున్నట్లు తెలిపారు. అధిక వర్షాలు కురిస్తే రాకపోకలు కూడా బంద్ అవుతాయని అన్నారు. గుంతల మయమైన రోడ్డులో నీటితో నిండిపోయిందని అన్నారు. గత రెండు సంవత్సరాల నుండి రోడ్డు అధ్వానంగా ఉన్న స్థానిక ప్రజా ప్రతినిధులు, అధికారులు పట్టించుకోకపోవడంతో నిత్యం వాహనదారులు ప్రమాదాలబారిన పడుతున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా భూపాలపల్లి ఎమ్మెల్యే జీఎస్ఆర్ స్పందించి రోడ్డు మరమ్మతుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 9 నెలలు కావస్తున్న రోడ్డు మరమ్మతు చేపట్టడం లేదని మండిపడ్డారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బొచ్చు కళ్యాణ్, ఈశ్వర్, కోగిల హరీష్, గణేష్, సాయి, రాకేష్ పాల్గొన్నారు.

ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి : చిలువేరు రమేష్

నవతెలంగాణ -హసన్‌పర్తి

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పెట్టిన విధంగా ఉద్యమకారులకు ఇంటి స్థలంతో పాటు ఉద్యమకారులను గుర్తించడానికి ప్రత్యేక కమిటీ వేసి, ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరమ్ హసన్‌పర్తి మండల అధ్యక్షుడు చిలువేరు రమేష్ అన్నారు. ఆదివారం స్థానికంగా ఆయన మాట్లాడారు. హసన్ పర్తి మండలంలోని ఉద్యమకారులు తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న నాయకులపై కేసుల పాలైన వారు ఎఫ్ఐఆర్ కాపీతో పాటు ఆధార్ కార్డు జిరాక్స్, కేసులు లేనివాళ్ళు ఉద్యమ సమయంలోని ఫోటోలు,పేపర్ కటింగ్,ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలు సిద్ధం చేసుకోవాలని కోరారు. ఉద్యమకారుల హక్కుల కోసం త్వరలో నియోజక వర్గ ఎమ్మెల్యే, ఎంపీ,మంత్రిలను కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లి వినతి పత్రాలు అందచేసే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉద్యమ కారుల ఫోరం హన్మకొండ జిల్లా అధ్యక్షులు బాషబోయిన రవీందర్ యాదవ్, తౌకల సత్యపాల్ రెడ్డి, తదితరులు హాజరవుతున్నారని అన్నారు.

మహిళలు అన్ని రంగాలలో రాణించాలి



నవతెలంగాణ-శాయంపేట

పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సిఎస్ఐ క్రైస్తవ మందిరం పాస్టర్ డి. అనిల్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని సిఎస్ఐ చర్చిలో స్త్రీల ఆదివారాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాస్టర్ అనిల్ కుమార్ మాట్లాడుతూ మహిళలను ప్రోత్సహించడం వల్ల కుటుంబ అభివద్ధిలో ప్రత్యేక పాత్ర పోషిస్తారని అన్నారు. ప్రస్తుతం నిత్యావసర వస్తువులు ధరలు పెరిగిపోతున్నాయని, కుటుంబం మొత్తం పనిచేస్తేనే ఆ కుటుంబం ఆర్థికంగా ముందుకు సాగుతుందన్నారు. అనంతరం స్త్రీలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ ప్రవళిక, బి పౌల్, ఎం. బాబు, జ్యోత్స్న, సౌందర్య, అన్నపూర్ణ, ప్రమీల పాల్గొన్నారు.

తోటి విద్యార్థుల చేయూత



నవతెలంగాణ-ఎల్కతుర్తి

గుండెపోటుతో మృతిచెందిన పూర్వ విద్యార్థి కుటుంబానికి పాఠశాల పూర్వ విద్యార్థులు అండగా నిలిచారు. ఎల్కతుర్తి మండలం కోతులనడుమ గ్రామానికి చెందిన ఎర్రల చంటి కొద్ది రోజుల కిందట రోడ్డు ప్రమాదంలో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కోహెడ గురుకుల పాఠశాల 2005-06 10వ తరగతి బ్యాచ్ మిత్రులు వారి కుటుంబాన్ని ఆదివారం పరామర్శించారు. రూ.50 వేల ఆర్థిక సాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. కోహెడ హాస్టల్ పూర్వ విద్యార్థుల బందం జేరిపోతుల జనార్దన్, మేడి శ్రీనివాస్,ఆరేపల్లి కిరణ్,లంకదాసరి కళ్యాణ్,పెద్దెల్లి మహిపాల్, కౌటం శేఖర్, ఆరే శరత్, కనగండ్ల అజయ్, రాజు పాల్గొన్నారు.

బీఫార్మసీ సెకండ్ సెమిస్టర్ పరీక్షలు వాయిదా

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

భారి వర్షాలను దృష్టిలో ఉంచుకొని ముందు జాగ్రత్త గా కాకతీయ విశ్వవిద్యాలయ పరిధిలో సెప్టెంబర్ 9 వ తేది సోమవారం జరగాల్సిన బి ఫార్మసీ-2 సెమిస్టర్ పరీక్షలు వాయిదా వేస్తున్నట్టు, విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్. నరసింహ చారి ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షా ఎప్పుడు నిర్వహించేది తరువాత తెలియచేస్తామని, మిగిలిన పరీక్షలు యధావిధిగా జరుగుతాయని తెలిపారు.

విద్యాకమిషన్ ఏర్పాటు హర్షనీయం



నవతెలంగాణ-వేలేర్

రాష్ట్ర ప్రభుత్వం విద్యను మరింత పటిష్టం చేయడంలో భాగంగా విద్యాకమిషన్ ఏర్పాటు చేయడం మంచి పరిణామం అని తెలంగాణ గురుకుల ప్రిన్సిపాల్స్ అసోసియేషన్ రాష్ట అధ్యక్షుడు డాక్టర్ ఆర్ అజయ్ కుమార్ హర్షం వ్యక్తం చేశారు. టీజీపీఏ జిల్లా కార్యవర్గ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ప్రాథమిక విద్య నుంచి విశ్వవిద్యాలయం వరకు విద్యలో అనేక సంస్కరణలు చేపట్టేందుకు రిటైర్డ్ ఐఏఎస్ ఆకునూరి మురళిని విద్యా కమిషన్ చైర్ పర్సన్‌గా నియమించడం మంచి నిర్ణయం అన్నారు. గురుకులాల బలోపేతానికి ప్రిన్సిపాల్స్ గా మరింత సమర్ధవంతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని అన్నారు. టీ జీపీఏ ఆర్గనైజింగ్ సెక్రటరీ జీ బిక్షపతి మాట్లాడుతూ పెరిగిన నిత్యావసర ధరలకు అనుగుణంగా ప్రభుత్వం మెస్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు.గురుకుల ప్రిన్సిపాల్స్, బోధన సిబ్బందికి ఇతర ప్రభుత్వ ఉద్యోగులకు అందించే హెల్త్ కార్డులు, ఇతర సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీజీపీఏ రాష్ట మహిళా కార్యదర్శి టీ నీలిమ దేవి, ఉపాధ్యక్షులు ఎం నీరజ రెడ్డి, అధికార ప్రతినిధి టీ శ్రీనివాస్. వివిధ సొసైటీల బాధ్యులు విజయజ్యోతి, రవీందర్, శ్రీనివాస రావు, శైలజ రాణి తదితరులు పాల్గొన్నారు.

విద్యుద్ఘాతంతో రెండు పాడి గేదెలు మృత్యువాత



నవతెలంగాణ-దామెర

విద్యుత్ షాక్‌తో పాడి గేదెలు మృతి చెందిన సంఘటన కొత్తపేట శివారులో జరిగింది. వివరాల్లోకి వెళ్తే దామెర మండలం కేంద్రానికి చెందిన కన్నెబోయిన రాజయ్య తన పాడి గేదెలను మేపడానికి కొత్తపేట శివారులోకి తీసుకెళ్లాడు. గేదెలు మేస్తున్న సమయంలో అప్పటికే గాలివానకు తెగిపడిన విద్యుత్ వైర్లు వాటికి తగలడంతో రెండు గేదెలు అక్కడికక్కడే మృత్యువాతపడ్డాయి. వాటి విలువ రూ.2లక్షల వరకు ఉంటుందని యజమాని రాజయ్య తెలిపారు. గేదెలు చనిపోవడంతో జీవనాధారం కోల్పోయామని ప్రభుత్వం తమకు సహాయం చేయాలని వేడుకున్నారు.

మాజీ ఎమ్మెల్యేకు మహానటుడు అవార్డు ఇవ్వాలి

- వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

నవతెలంగాణ -హనుమకొండ చౌరస్తా

కమిషన్ల కోసం అభివృద్ధికి ఆటంకంగా నిలిచి, కబ్జాలు చేస్తూ మహానగరాన్ని భ్రష్టు పట్టించి నేడు చిలకపలుకులు పలికే మాజీ ఎమ్మెల్యేకు మహానటుడు అవార్డు ఇవ్వాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. కాళోజీ కళాక్షేత్రంను కమిషన్ల కోసం తొమ్మిదేండ్లు జాప్యం చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 8 నెలల్లోనే ప్రారంభానికి సిద్ధం చేశామని అన్నారు. రూ.95 కోట్లు కేటాయిస్తామన్న గత ప్రభుత్వం కేవలం రూ.10 కోట్లు అందించిందన్నారు. ధీన స్థితిలో ఉన్న కాళోజి కళాక్షేత్రానికి నేడు



పునర్ వైభవం తీసుకొచ్చింది తమ ప్రభుత్వమేనన్నారు. రోజువారీగా 380 మంది కూలీలు నిత్యం పనులలో పాల్గొన్నారని అన్నారు. నయీమ్‌నగర్ బ్రిడ్జి నిర్మాణం పట్ల పక్క నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వ్యాఖ్యలు సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కవులను కళాకారులను గౌరవించుకోవాలని కాళోజీ కళాక్షేత్ర నిర్మాణ పనులను వేగవంతం చేశామని అన్నారు. నయీంనగర్ బ్రిడ్జ్ పనులను నిర్ణీత సమయంలో ప్రజలకు అందుబాటులో తీసుకొచ్చామన్నారు. కవులను, కళాకారులను, ఉద్యమకారులను మోసం చేస్తూ 15ఏళ్ళు పబ్బం గడిపిన నీచ చరిత్ర గత పాలకులదని అన్నారు. నేటి ముఖ్యమంత్రి పర్యటన భారీ వర్షాల నేపథ్యంలో కేంద్ర ఆర్థిక శాఖ అధికారుల పర్యటన నేపథ్యంలో వాయిదా వేయడం జరిగిందని అన్నారు. త్వరలో ముఖ్యమంత్రి పర్యటన వివరాలు వెల్లడిస్తామని తెలిపారు. ఈ సమవేశంలో ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, డివిజన్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ హయాంలోనే కార్పొరేషన్ ఏర్పాటు

- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ - శాయంపేట

ఇందిరాగాంధీ హయాంలో 1976లో ఎరుకల కులస్తులను ఎస్టీ జాబితాలో చేర్చారని, ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి ఎరుకల కులస్తులను గుర్తించి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేశారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. శాయంపేట గ్రామానికి చెందిన ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ కూతాటి ప్రభాకర్ తన తల్లిదండ్రులు సాయమ్మ-ఎల్లయ్య స్మారకార్థం ఎంపీడీఓ కార్యాలయం ముందు ఏకలవ్య విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఆదివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు పాల్గొని విగ్రహావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదల కోసం పోరాడిన గొప్ప మహనీయుడు ఏకలవ్యుడు అని కొనియాడారు. రామానుజాపూరులో కాకతీయులు నిర్మించిన నాంచారమ్మ గుడికి వెళ్లడానికి సరైన రోడ్డు లేదని, మంత్రి సీతక్క సహకారంతో గుడికి వెళ్లడానికి బీటీ రోడ్డు, గుడి నిర్మాణం చేపడతానని హామీ ఇచ్చారు. ప్రభాకర్‌ను ఆదర్శంగా తీసుకొని సంపూర్ణ ప్రజా సేవకు సహకారం అందించాలని కోరారు. శాయంపేట ఎరుకల సంఘానికి కమ్యూనిటీ భవనం మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు.



అనంతరం ప్రభాకర్ దంపతులు ఎమ్మెల్యేను సత్కరించారు.

ఎమ్మెల్యేకు వినతి

ఎస్టీ షెడ్యూల్‌లో వర్గీకరణ సామాజిక, ఆర్థిక, రాజకీయ అభివృద్ధిని సూచికగా తీసుకొని వర్గీకరణ చేయాలని, ఎస్టి వర్గీకరణ కమిషన్ వేయించేలా సహకరించాలని ఎరుకల కుర్రు సంఘం మండల అధ్యక్షులు బిక్షపతి, ప్రధాన కార్యదర్శి సారయ్య కోరారు. పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావుకు అందజేశారు. విద్య, ఉద్యోగ, ఉపాధి, రాజకీయ రంగాలలో ఎరుకలు అత్యంత వెనుకబడి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. తెలంగాణ ఆదివాసీ ఎరుకల సంఘం జాతీయ అధ్యక్షులు బలిగి ప్రభాకర్, రాష్ట్ర అధ్యక్షులు లోకిని రాజు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవికుమార్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కోనేటి నరసింహ, కోశాధికారి వనం రమేష్, ఉపాధ్యక్షులు కోనేటి రాజు, శ్రీరామ్ ఆనంద్, కోనేటి సమ్మయ్య, కూతాడి సురేష్, వివిధ జిల్లాల అధ్యక్షులు రాజశేఖర్, సమ్మయ్య, శ్రీనివాస్, కేతరి సుభాష్, బాపు, నాయకులు పాల్గొన్నారు.

పీసీ శ్రీధర్ విగ్రహం ఆవిష్కరణ

నవతెలంగాణ - శాయంపేట

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన పోలీస్ కానిస్టేబుల్ అరికిల్ల శ్రీధర్ విగ్రహాన్ని కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయగా ఆదివారం భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చిన్న వయసులోనే శ్రీధర్ గుండెపోటుతో మరణించడం బాధాకరమని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల ఏఎంసీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పిటిసి చల్లా చక్రపాణి, మాజీ ఎంపిటిసి మామిడిపల్లి సాంబయ్య, నాయకులు నిమ్మల రమేష్, మారపల్లి రవీందర్, దుబాసి కష్ణమూర్తి, చిందం రవి, బాసాని మార్కండేయ, మారపల్లి కటయ్య పాల్గొన్నారు.



కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

పిసిసి అధ్యక్షునిగా బొమ్మినేని మహేష్‌గౌడ్ బాధ్యతలు చేపట్టినందుకు ఆదివారం మడికొండ చౌరస్తాలో మడికొండ గౌడ సంఘం తరఫున 64 డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ బైరి లింగమూర్తి ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించి పండ్లు పంపిణీ చేశారు. మహేష్ గౌడ్‌కు అధ్యక్ష పదవికి సహకరించిన జాతీయ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ కర్గే కి, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర రాజకుమార్, ఉపాధ్యక్షుడు మాచర్ల రాజ్ గౌడ్, డైరెక్టర్లు బుర్ర సతీష్, మాచర్ల రాజకుమార్, మునిగాల సదానందం, బైరి రాజు, బొల్లి కొండ సంపత్, మోడం సతీష్, తండా అఖిల్, 64 డివిజన్ అధ్యక్షుడు కుర్ల మోహన్, 46వ డివిజన్ అధ్యక్షుడు వస్కుల. నాగరాజు, 46వ డివిజన్ కాంటెస్ట్ కార్పొరేటర్ వస్కుల శంకర్, నగర ఉపాధ్యక్షుడు వస్కుల శ్రీను, మెట్టుగుట్ట చైర్మన్ పైడిపాల రఘు చందర్,యువజన కాంగ్రెస్ నాయకులు బైరపాక వేణు, తదితరులు పాల్గొన్నారు .

హసన్‌పర్తి : టీపీసీసీ అధ్యక్షులుగా బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ నియామకం పట్ల టీపీసీసీ ఎస్సీ విభాగం ఉపాధ్యక్షుడు బందెల రాజభద్రయ్య ఆదివారం ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చురుకైన నాయకుడిగా, వివాదరహితుడిగా పేరున్న మహేష్ కుమార్ గౌడ్ నియామకం హర్షనీయం అన్నారు. బడుగు,బలహీన వర్గాలకు చెందిన వారిని కూడా ఉన్నత పదవులలో నియమించడం ఒక్క కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమౌతుందని తెలిపారు. మహేష్ కుమార్‌గౌడ్‌ను టీపీసీసీ అధ్యక్షుడిగా నియమించిన కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీకి, ఇందుకు సహకరించిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. మహేష్ కుమార్ గౌడ్ సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ మరింతగా అభివృద్ధి సాధిస్తుందని, ప్రజలకు మరింతగా సేవలు చేసే అవకాశం ఉందని రాజభద్రయ్య తెలిపారు.

ఆర్‌సిఓపై అసత్య ప్రచారం తగదు : యూటీఎఫ్

నవతెలంగాణ-సుబేదారి

కొద్ది రోజులుగా మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ ఇన్స్టిట్యూషన్స్ వరంగల్ ఆర్సిఓపై గెస్ట్ టీచర్ల ఎంపికలు అవకతవకలని, మళ్ళీ కొత్తగా టెండర్లదారులతో కుమ్మక్కని వస్తున్న అసత్య ఆరోపణలు తగదని యూటీఎఫ్ హనుమకొండ, వరంగల్ జిల్లాల బాధ్యులు రవీందర్ రాజు, పెండెం రాజు ప్రకటనలో పేర్కొన్నారు. మనోహర్ రెడ్డి మనస్తత్వం ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేసే ప్రతి ఉపాధ్యాయుడికి తెలుసని, ఇప్పుడు నూతన ఆర్సిఓ నియామకంలో కూడా అసత్య వార్తలు వస్తున్నాయని అన్నారు. ఆర్సిఓ మనోహర్ రెడ్డి తన ఆరోగ్య పరిస్థితుల రీత్యా ఆర్సిఓగా చేయలేనని సెక్రటరీకి వారం రోజుల క్రితమే విన్నవించినట్టు చెప్పారు. సెక్రెటరీ సైదులు ఇచ్చిన ఆర్డర్ కాపీలో కూడా మనోహర్ రెడ్డి పెట్టుకున్న లెటర్ ను ఆధారం చేసుకుని తనను మారుస్తున్నామని స్పష్టంగా పేర్కొనడం జరిగిందన్నారు.

ఘనంగా మాజీ ఎమ్మెల్యే చల్లా జన్మదిన వేడుకలు

నవతెలంగాణ - ఆత్మకూరు

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు ఆదివారం బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే చల్లా నివాసానికి పరకాల నియోజకవర్గం నుండి బారీగా తరలివచ్చి శాలువాలు పూల బోకెలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అభిమానంతో తరలివచ్చిన వారికి చల్లా ధర్మారెడ్డి కృతజ్ఞతలు తెలిపి మాట్లాడారు. కార్యకర్తలే తన బలమని, కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. మాజీ జెడ్పీటీసీ బ ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి బొల్లోజుల కుమారస్వామి, మాజీ వైస్ ఎంపీపీ రేవూరి సుధాకర్ రెడ్డి యూత్ నాయకులు వంశీ మాజీ ఎంపిటిసి సావురే రాజేశ్వరరావు, పెరుమాండ్ల బిక్షపతి, చల్లా వీర అభిమాని వేల్పుల గణేష్ , వంగాల భగవాన్ రెడ్డి, నత్తి సుధాకర్ రేవూరి సంపత్ రెడ్డి, ఆత్మకూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు పాపని రవీందర్, రాజేష్ ,కొమ్ము కుమారస్వామి, భాష బోయిన సాగర్ తదితరులు పాల్గొన్నారు.

శాయంపేట : పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్వగ్రామం మండలంలోని ప్రగతి సింగారం గ్రామంలో ఆయన జన్మదిన వేడుకలను ఆదివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. మాజీ సర్పంచ్ పోతు సుమలత రమణారెడ్డి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణి చేశారు. బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ధర్మారెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు కర్ర



ఆదిరెడ్డి, సురేందర్, గ్రామస్తులు పాల్గొన్నారు.

నడికూడ: పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదినం సందర్భంగా హన్మకొండ నక్కలగుట్ట లోని వారి నివాసంలో నడికూడ మండల బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి(చందు), ప్రధాన కార్యదర్శి నందికొండ గణపతి రెడ్డి, మండల నాయకులు నందికొండ జయపాల్ రెడ్డి, చందా కుమారస్వామి, బీముడి నాగిరెడ్డి, తిప్పర్తి సాంబశివ రెడ్డి, సుధాటి వేంకటేశ్వర్ రావు, అశోక్ గౌడ్, యూత్ నాయకులు రఘుపతి, శివ, తదితరులు పాల్గొన్నారు.

దామెర : పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో ఘనంగా నిర్వహించారు. మండల నాయకులు కార్యకర్తలు పుష్ప గుచ్చములు అందించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. మండల అధ్యక్షుడు గండు రామకష్ణ, మాజీ ఎంపీపీ కాగితాల శంకర్, మాజీ ఎంపీటీసీ జాకీర్ అలీ, కష్ణమూర్తి, దాడి మల్లయ్య, గోవింద అశోక్ పాల్గొన్నారు.

పరకాల : మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలను ఆదివారం భవాని కుంకుమేశ్వర ఆలయ కమిటీ మాజీ చైర్మన్ గందె వెంకటేశ్వర్ల ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయం,చెన్నకేశవ ఆలయం, మండలంలోని మలక్పేట హనుమాన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి నిర్వహించారు. అనంతరం స్థానిక బస్టాండ్ కూడలిలో ఘనంగా జన్మదిన వేడుకలను ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు, పాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ పరకాల నియోజకవర్గం తో పాటు పట్టణ కేంద్రాన్ని అభివృద్ధి చెందేలా తనవంతు సహాయ సహకారాలను అందిస్తానని అన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ రేగూరి జైపాల్ రెడ్డి, కౌన్సిలర్ అడప రాము, నాయకులు నాగరాజు, వీరేష్, శ్రీనివాస్, నవీన్, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

ఇద్దరికీ గాయాలు, డ్రైవర్ పై కేసు నమోదు : ఎస్సై



నవతెలంగాణ - శాయంపేట

శుభకార్యానికి హాజరై తిరిగి ఇంటికి ద్విచక్ర వాహనంపై వెళుతున్న క్రమంలో కారు అతివేగంతో వచ్చి ఢీకొనడంతో ఇద్దరికీ గాయాలైన సంఘటన శనివారం రాత్రి చోటు చేసుకున్నట్లు ఎస్సై సిహెచ్ ప్రమోద్ కుమార్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం... మండలంలోని వసంతాపూర్ గ్రామానికి చెందిన కౌడగాని చాణక్య, ఆరెపల్లి గ్రామానికి చెందిన వజ్జీరు రంజిత్ లు ఆరెపల్లెలో శుభకార్యానికి హాజరై తిరిగి రాత్రి ద్విచక్ర వాహనంపై వెళ్తున్నాడు. ఈక్రమంలో శాయంపేట చౌరస్తా వద్ద పత్తిపాక నుండి మాందారిపేట వైపు వేగంగా వెళుతున్న కారు ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో బైక్ పై ఉన్న ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. ప్రమాదం జరిగినప్పటికీ కారు డ్రైవరు వాహనాన్ని ఆపకుండా వేగంగా వెళ్తుండడంతో అక్కడే ఉన్న శాయంపేట గ్రామానికి చెందిన విలేకరి మంత్రి వెంకటేశ్వర్లు కారును వెంబడించి మాందారిపేట గుట్టల్లో కారును పట్టుకున్నాడు. డయల్ 100కు సమాచారం ఇవ్వగా కానిస్టేబుల్ సంఘటన స్థలానికి చేరుకొని నిందితుని వివరాలు సేకరించారు. చాణక్య తల్లి కౌడగాని రజిత ఫిర్యాదు మేరకు కారు డ్రైవర్ ముప్పు శ్రీశైలంపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ప్రమోద్ కుమార్ తెలిపారు. కారును పట్టుకున్న రిపోర్టర్ వెంకటేశ్వర్లను గ్రామస్తులు అభినందించారు.

మర్యాదపూర్వకంగా మెదలాలి : ఈస్ట్ జోన్ డీసీపీ





నవతెలంగాణ-దామెర

పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా మెదలాలని ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్ అన్నారు. ఆదివారం దామెర మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ని తనిఖీ చేశారు. పరిసర ప్రాంతాలను పరిశీలించారు. అనంతరం రికార్డులను తనిఖీ చేశారు. సిబ్బంది యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎప్పటికప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. నూతన చట్టాలపై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని అన్నారు. జాతీయ రహదారిపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. గణపతి నవరాత్రులు ప్రశాంతంగా జరిగేలా చూడాలని అన్నారు. గంజాయి గుట్కా వంటి మారకద్రవ్యాలపై వినియోగం అమ్మకంపై ఉక్కు పాదం మోపాలని అన్నారు. గ్రామాల్లోని యువత పెడదారి పట్టకుండా ఉండేటట్టు చూడాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పరకాల ఏసీపీ కిషోర్ కుమార్, పరకాల రూరల్ సిఐ రంజిత్ రావు, దామెర ఎస్సై కొంకా అశోక్, దామెర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీఎస్‌సీ హెల్త్ కేర్ కార్మికశాఖ వైద్య శిబిరం



నవతెలంగాణ-గణపురం

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆదివారం సీఎస్‌సీ హెల్త్ కేర్ కార్మికశాఖ ఆధ్వర్యంలో ఉచిత ఆరోగ్య వైద్య శిబిరం డివిజన్ మేనేజర్ ఇల్లందుల రవితేజ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. లేబర్ కార్డు ఉన్న వారు భారీ సంఖ్యలో హాజరయ్యారు. వారికి 26 రకాల వైద్య పరీక్షలు గుండె, ఊపిరితిత్తులు, తదితర వ్యాధులకు సంబంధించిన పరీక్షలు ఉచితంగా చేస్తున్నామన్నారు. ప్రజలు లేబర్ కార్డు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ గాయత్రి, సిబ్బంది కొండా సాయి, పెద్ది సుస్మిత, జె సుస్మిత, తదితరులు పాల్గొన్నారు.

అలకనందకు సౌగంధిక అవార్డ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

కరీంనగర్ ఆర్యాణి సకల కళావేదిక మహానాట్య నివేదన ఆధ్వర్యంలో ఆదివారం ఫిల్మ్ భవన్‌లో జాతీయస్థాయి అవార్డుల ప్రధానోత్సవ వేడుకలు జరిగాయి. ఆగస్టులో జరిగిన జాతీయస్థాయి నృత్య ప్రదర్శన పోటీలలో భరత నాట్య నృత్య ప్రదర్శనతో అందరిని ఆకట్టుకుని నాట్య సౌగంధీక అవార్డుకు మండలంలోని ఆన్‌సాన్‌పల్లి గ్రామానికి చెందిన బానోత్ అలకనంద రాథోడ్ ఎంపికయ్యారు. ప్రముఖ శాస్త్రీయ నృత్యకారిణి టెంపుల్ సృష్టికర్త హీమాన్షి కాట్రగడ్డ చేతుల మీదుగా నాట్య సౌగంధిక అవార్డును ఆమె అందుకున్నారు. అలకనంద చదువుతో పాటు భరత నాట్యంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ముఖ్య అతిథులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్యాణి సకల కళా వేదిక చైర్మన్ దూడపాటి శ్రీధర్, కవి, గాయకులు డాక్టర్ ఎస్‌వీఆర్ వెంకటేష్,ప్రముఖ పారిశ్రామిక వేత్త ఒమర్ ఎజాస్ ఖాన్, హిందూ పరిషత్ అధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, తల్లిదండ్రులు బానోత్ దివ్య-రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పిడుగుపాటుకు మహిళ మృతి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

పిడుగుపాటుతో మహిళ మృతిచెందిన ఘటన భూపాలపల్లి మండలం శ్యామ్‌నగర్ గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం... శనివారం భూపాలపల్లి జిల్లా వ్యాప్తంగా కురిసిన వర్షం కారణంగా భూపాలపల్లి మండలం శ్యాంనగర్ గ్రామంలో మిరప నారు పెడుతుండగా ఒక్కసారిగా భారీ వర్షంతో పిడుగుపాటు పడింది. దీంతో పొనగంటి సులోచన(44) అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు.

ఆరోగ్య సమస్యల పట్ల అవగాహన

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ ఉమ్మడి మండలం ముకునూరు జీకే గ్రామంలో ఆదివారం పలిమల ఎస్సై థామస్ రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా స్పెషల్ పార్టీతో కలిసి ముకునూర్ జికె కమ్యూనిటీ సంప్రదింపు కార్యక్రమం నిర్వహించి ప్రజలతో మమేకమయ్యారు. ఆరోగ్య సమస్యలు, విద్య గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. గుర్తుతెలియని వ్యక్తులు సంచరిస్తే తన దృష్టికి తీసుకురావాలని ఎస్ఐ కోరారు. మావోయిస్టులకు మద్దతు ఇవ్వవద్దని కోరారు. వారికి సహకరిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.



మహాదేవపూర్ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రాజేంద్రప్రసాద్

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా రామగుండం రాజేంద్రప్రసాద్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మహాదేవపూర్ ప్రెస్ క్లబ్ గౌరవాధ్యక్షులు బి రామారావు, జిల్లా నాయకులు వెంకటేష్ ఆధ్వర్యంలో ఆదివారం ఏర్పాటు చేసిన ఎన్నికల సమావేశంలో రాజేంద్రప్రసాద్‌ను ప్రెస్ క్లబ్ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జర్నలిస్టు పాల్గొన్నారు.

అక్రమ మద్యం పట్టివేత

నవతెలంగాణ-మహదేవపూర్

మండలంలో ఎడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి కృష్ణ ఇంటి వద్ద సుమారు 16 బీర్లను ఆదివారం మాహదేవ్‌పూర్ పోలీసులు పట్టుకున్నారు. ఎస్సై కే పవన్ కుమార్ కథనం ప్రకారం మేడపల్లి గ్రామానికి చెందిన కుమ్మరి కృష్ణ ఇంటి వద్ద బీర్లను అమ్ముతున్నట్టు నమ్మదగిన సమాచారం మేరకు ఇంటిలో తనిఖీలు చేపటాట్మని, 16 బీర్లను స్వాధీనం చేసుకొని సదరు వ్యక్తి పై కేసు నమోదు చేసి దర్యాప్తు చెస్తూన్నట్లు ఎస్సై కె పవన్ కుమార్ తెలిపారు.



మహేష్‌కుమార్‌గౌడ్‌ను కలిసిన మంత్రి

నవతెలంగాణ-మల్హర్‌రావు

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడుగా నియమితులైన ఎంఎల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్‌ను ఆదివారం రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మర్యాదపూర్వకంగా కలిసి బొకే అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం శాలువాలతో ఘనంగా సత్కరించారు.

మట్టి వినాయక విగ్రహాల పంపిణీ విజయవంతం

నవతెలంగాణ-మహదేవపూర్

పర్యావరణ కలుషితానికి కారణమయ్యే విష పూరిత ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలను పూజించడం వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని, ప్రజలకు అవగాహన కల్పించడం కోసం మహదేవపూర్ జిల్లా పరిషత్ (బాలికల) ఉన్నత పాఠశాల విద్యార్థులు మట్టి వినాయకుల విగ్రహాల పంపిణీ చేపట్టారు. ఫిజికల్ సైన్స్ ఉపాధ్యాయుడు మడక ఆధ్వర్యంలో చేపట్టిన ఈ పంపిణీ కార్యక్రమం విజయవంతమైం ది. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయు లు బండం రాజిరెడ్డి, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ నల్లబూ గ ధర్మయ్య, ఉపాధ్యాయులు బొక్కల ప్రభాకర్ రెడ్డి, బొమ్మన తిరుపతి, రత్న తిరుపతిరెడ్డి, పూర్ణమ విద్యార్థులు పాల్గొన్నారు.

నేటి నుంచి శిక్షణా తరగతులు

- శ్రీపరివార్ యోగ గురువు మాధవాచారి



నవతెలంగాణ-భూపాలపల్లి

యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని, నేటి నుండి 21 రోజులపాటు జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం భవనంలో జరిగే ప్రత్యేక శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని శ్రీ పరివార్ యోగ గురువు యాసోజు మాధవచారి తెలిపారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ప్రజల ఆరోగ్యవంతమైన అనందమయ జీవనానికి శ్రీ పరివార్ యోగ దోహదపడుతుం దన్నారు. మానసికంగా, శారీరకంగా ఆరోగ్యవం'తమైన జీవితానికి యోగా ఉపయోగపడుతుందన్నారు. దీర్ఘకాలిక, రోగుల్లో జీవన పరిమితి పెంపొందుందని అన్నారు. ఇందుకోసం ఆనంద యోగ సాధన శిబిరం దోహద పడుతుందని అన్నారు. జిల్లా ప్రజలు సద్విని యోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

ఆగని 'రేషన్ బియ్యం' దందా..!

- రేషన్ డీలర్ల నుంచే అక్రమ రవాణా..
- పట్టించుకోని అధికారులు...?

నవతెలంగాణ-గణపురం

పేద ప్రజలకు అందాల్సిన రేషన్ బియ్యం పక్కదారి పడుతోంది. దీనికి సూత్రధారులు రేషన్ డీలర్లు కావడంతో గుట్టుచప్పుడు కాకుండా రేషన్ దందాను యథేచ్ఛగా కొనసాగిస్తున్నారు. ఆదివారం గణపురంలో పట్టుకున్న రేషన్ బియ్యం ప్రభుత్వం సరఫరా చేసిన లేబుల్. బియ్యం సంచుల ముద్ర ఉండడం పట్టి చూస్తే రేషన్ బియ్యాన్ని డీలర్లే బ్లాక్ మార్కెట్‌కు తరలించి అక్రమ సొమ్ము చేసుకుంటున్నట్లు తెలుస్తోంది. ప్రతినెల ఒకటో తారీకు నుండి 15వ తేదీ వరకు రేషన్ బియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేయాలి. రేషన్ కార్డు దారుడు రేషన్ షాపు వెళ్లి కార్డు నెంబర్ చెప్పి మిషన్ మీద కుటుంబ సభ్యుల్లో ఎవరో ఒక్కరు వేలిముద్ర పెడితేనే బియ్యం కాంట అవుతాయి. కానీ కొందరు రేషన్ డీలర్లు. ఓటిపి ద్వారా బియ్యాన్ని కాంటా వేసి అక్రమ దందాకు పాల్పడుతున్నట్లు సమాచారం

సంచులు కూడా మార్చని రేషన్ డీలర్లు

ప్రభుత్వం సరఫరా చేస్తున్న రేషన్ బియ్యాన్ని అక్రమంగా తరలిస్తున్న డీలర్లు ప్రభుత్వం నుండి వచ్చిన సంచులను కూడా మార్చడం లేదు. సంచులు వాటితోపాటు లేబుల్ ఉన్న సంచుల బియ్యం ను గుట్టుచప్పుడు కాకుండా దళారులకు అమ్ముతున్నారు. ప్రజలకు పంపిణీ చేయవలసిన బియ్యం దళారులకు రేషన్ షాప్ యజమానులు కిలోకు రూ.15 చొప్పున విక్రయిస్తున్నట్లు సమాచారం. బియ్యం కొన్న దళారి మహారాష్ట్రలో రూ.40 నుండి రూ.50కు అమ్ముతున్నట్లు సమాచారం. రేషన్ కార్డు లబ్ధిదారుల వద్ద బియ్యం కొనుగోలు చేస్తే రూ.10కి కిలో చొప్పున విక్రయిస్తున్నట్లు సమాచారం.

రేషన్ డీలర్‌కే బియ్యం అమ్మకం

రేషన్ డీలర్లు ప్రజలకు అందించే బియ్యం ఓటిపి ద్వారా కొనుగోలు చేస్తున్నారు. ఒక వ్యక్తి వేలిముద్ర పెట్టకుండానే ఓటిపి ద్వారా బియ్యాన్ని రేషన్ డీలరే కొనుగోలు చేస్తాడు మరికొందరు రేషన్ షాపుకు వెళ్లి వేలిమద్ర వేసి రేషన్ షాపులోనే బియ్యాన్ని విక్రయిస్తున్నట్టు తెలిసింది. రేషన్ డీలర్ లబ్ధిదారులకు కిలోకు రూ.10 చొప్పున ఇచ్చి, బియ్యం వ్యాపారికి రూ.15కు విక్రయిస్తున్నట్టు తెలిసింది. చాలా మంది లబ్ధిదారులు రేషన్ బియ్యం ఇంటికి తీసుకుపోకపోవడంతో రేషన్ డీలర్లు చేసేదేమీ లేక ఆ బియ్యాన్ని అమ్ముతున్నారు. ఎవరు కూడా రేషన్ బియ్యం తీసుకపోకపోవడంతో రేషన్ డీలర్లు సంచులు మార్చకుండానే అమ్ముతున్నట్టు పలువురు ఆరోపిస్తున్నారు.

సంచులు మార్చితే దొరుకుతామనే భయం

రేషన్ షాపులో బియ్యం సంచులు మార్చితే చుట్టు పక్కల వారు చూస్తారనే భయంతో రేషన్ డీలర్లు సంచులు మార్చకుండా అవే బియ్యాన్ని దళారులకు విక్రయిస్తున్నారు. సంచులు మార్చడం వల్ల హమాల్సీ ఉంటుందని భావించి రేషన్ సంచులతోనే బియ్యాన్ని విక్రయిస్తున్నారనే గుసగుసలొస్తున్నాయి.



172 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత.. ఇద్దరిపై కేసు నమోదు



గణపురం మండల కేంద్రంలోని కొత్తపల్లి ఏరియా లో రెండు ఇండ్లలో అక్రమంగా నిల్వ చేసిన పీడీఎస్ బియ్యంను ఎస్ఐ రేఖ అశోక్ పట్టుకున్నారు. కొత్తపల్లికి చెందిన తూర్పాటి శంకర్ ఇంట్లో సుమారు రూ. 4,86,330 విలువ గల 124.70 క్వింటాళ్ల బియ్యం 261 సంచులు, పస్తాం సారయ్య ఇంట్లో రూ.1,84,860 విలువ గల 47.40 క్వింటాళ్ల బియ్యం, 95 సంచులను 172 క్వింటాళ్ల బియ్యం స్వాధీనం చేసుకున్నట్టు తెలిపారు. పై ఇద్దరిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు రెవెన్యూ అధికారుల సమక్షంలో పంచానామా నిర్వహించి బియ్యం సీజ్ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం తెల్ల రేషన్ కార్డు దారులకు సరఫరా చేస్తున్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు తరలిస్తూ అక్రమ దందాకు పాల్పడుతున్న ఇద్దరిపై పోలీస్ స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

మున్సిపల్ రోడ్లకు మహర్దశ...

- రూ. 50 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- టీయూఎఫ్ ఐడీసీ నుంచి నిధులు
- మంచి నీటి సమస్యకు శాశ్వత పరిష్కారం
- అమృత్-2 పాయింట్ ద్వారా 3వాటర్ ట్యాంకుల నిర్మాణం



నవతెలంగాణ-భూపాలపల్లి

భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చిస్తోంది. పలు అంతర్గత రోడ్ల ఆధునీకరణతో పాటు సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేయనున్నది. ఇందుకోసం తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్(టీయూఎఫ్ ఐడీసీ) ఫేజ్-4లో రూ.30 కోట్లు, ఫేజ్ -5లో రూ.20కోట్లు మొత్తం రూ.50 కోట్ల నిధులు వెచ్చించారు.

భూపాలపల్లి మున్సిపాలిటీలో 30 వార్డులు ఉండగా, 25 వార్డులలో చేపట్టిన అభివృద్ధి పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ప్రధానంగా భాస్కర్ గడ్డకు రూ.కోటి50 లక్షలు కేటాయించి సైడ్ డ్రైనేజీ నిర్మాణం చేపడుతున్నారు. పెద్దకుంటపల్లి నుండి పీఆర్‌పల్లి వరకు మూడున్నర కోట్లతో బీటీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. బస్టాండ్ సమీపంలోని గాంధీ కాలేజీ నుండి శాంతినగర్ వరకు రూ.50 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. బీసీ కాలనీలో రూ.45 లక్షలతో సైడ్ డ్రైనేజీ పనులను ప్రారంభించారు. కుందూరుపల్లికి రూ.50 లక్షలు, మైసమ్మ కాలనీలో సీసీ రోడ్ నిర్మాణానికి 50 లక్షలు, పీఆర్‌పల్లి నుండి నరసింగపల్లి జంగేడు నుండి కట్ట కాలువ వయా పెద్ద పోచమ్మ గుడి నుండి కాసింపల్లి వరకు రూ.2 కోట్లతో సిసి రోడ్ నిర్మాణాలు చేపట్టనున్నారు. రామ్‌నగర్‌లో చేపట్టిన సీసీ రోడ్లు డ్రైనేజీ నిర్మాణ పనులు చివరి దశకు చేరుకున్నాయి. బాంబులగడ్డ సిఆర్‌నగర్‌లో సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.50 లక్షలు కేటాయించారు. సెగ్గంపల్లిలో చేపట్టిన నిర్మాణ పనులు పూర్తయ్యాయి. గతంలో ఉన్న సింగిల్ రోడ్లు అన్నీ డబుల్ బీటీగా మారనున్నాయి. స్ట్రీట్ లైట్స్, డ్రైనేజీ నిర్మాణపనులు, సెంట్రల్ లైటింగ్ సిస్టంను ఏర్పాటు చేయనున్నారు. పనులు పూర్తయితే మున్సిపాలిటీ పరిధిలోని పలు వార్డులకు రవాణా సౌకర్యం మెరుగుపడనుంది. అలాగే భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలో 14వేల ఇండ్లు ఉండగా, 70వేల జనాభా నివసి స్తున్నారు. ప్రజలకు మంచినీటికిఎలాంటి ఇబ్బంది లేకుండా శాశ్వత పరిష్కారం చేపడుతున్నారు. అ మృత్-2 పాయింట్ ద్వారా బీసీ కాలనీ, వంద పడ కల ఆస్పత్రి, కారులు మార్క్స్ కాలనీలో ఒక్కొక్కటి చొప్పున 3వాటర్ ట్యాంకులకు శంకుస్థాపన చేశారు.

పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి




రాష్ట్ర ప్రభుత్వం పట్టణ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించింది. అందుకు అనుగుణంగా నిధులు కేటాయిస్తోంది. దీంతోపాటు ఇంటి బకాయిలు 35 రోజులలో రూ.3కోట్లు 80శాతం వసూలు చేయడం జరిగింది. పట్టణంలోప్రధానంగా అంతర్గత రోడ్లు, డ్రైనేజీ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల సౌకర్యార్థం విధులు నిర్వహిస్తున్నాం. డ్రెయినేజీలను శుభ్రం చేయడం జరుగుతుంది. మున్సిపాలిటీలో కార్మికుల కొరత కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నెలకొకసారి తప్పనిసరిగా డ్రెయినేజీలను శుభ్రం చేస్తున్నారు. కాల్వల్లో చెత్తాచెదారం, ప్లాస్టిక్ వస్తువులు వేయడంతో కాల్వల్లో చెత్త పేరుకుపోతుంది. చెత్తను కాల్వలో వేయకుండా సహకరించాలి. ఖాళీ స్థలాలు కనిపిస్తే చాలు పట్టణంలో చెత్తతో నింపేస్తున్నారు. ఖాళీ ప్లాట్ల యాజమానులకు నోటీసులు ఇస్తాం. చెత్త పడేసే వారిపై కూడా చర్యలు తీసుకుంటాం. అంబేద్కర్ సెంటర్ నుంచి కృష్ణ కాలనీ వరకు రోడ్డుకు ఇరువైపులా సైడ్‌కాల్వలు నిర్మించేందుకు టెండర్ పూర్తయింది. కాంట్రాక్టర్ నిర్లక్ష్యం మూలంగా పనులు ప్రారంభం కాలేదు. కాల్వల నిర్మాణం పూర్తయ్యేవరకు తాత్కాలిక ఏర్పాట్లు చేస్తాం. పట్టణంలో పందులను ఇప్పటికే తరలించాం. ఇంకా మిగిలి ఉన్న పందులను కాపాలదారులు పట్టణానికి దూరంగా పంపించాలి. కుక్కల, కోతుల నివారణకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఆదేశాలు రావాల్సి ఉంది. వచ్చిన వెంటనే చర్యలు ప్రారంభిస్తాం.

- తాళ్లపల్లి రాజేశ్వర్, మున్సిపల్ కమిషనర్ భూపాలపల్లి

జిల్లా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



నవతెలంగాణ-భూపాలపల్లి

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింతగా బలపడుతోందని, దీని ప్రభావంతో రానున్న రెండు రోజుల్లో జిల్లాలో భారీ వర్షాలు కురిసే అవ కాశం ఉందని, రెండు రోజులు జిల్లా యంత్రాంగం అత్యంత అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఆదివారం ఆయన విలేకరు లతో మాట్లాడుతూ.... జిల్లాలోని అన్ని శాఖల జిల్లా అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడీఓలు కార్యస్థానాల్లో అందుబాటులో ఉండి ఎప్పటికప్పుడు పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లాకు వాతావరణ శాఖ రెడ్ అలెర్ట్ ప్రకటిం చిందని జిల్లా యంత్రాంగం సూచనలను పాటిస్తూ ప్రజలు అప్రమత్తంగా ఉం డాలన్నారు. అత్యవసరమైతే తప్ప ప్రజలుఇండ్ల నుండి బయటకి రావొద్దని, ప్రయాణాలను వాయిదా వేసుకోవాలని సూచించారు. వరద నీరు చేరి ప్రమాద కరంగా ఉన్న రహదారుల్లో ప్రయాణాలు చేయొద్దని అన్నారు. అట్టి రహదా రుల్లో రవాణా నియంత్రణకు భారికేడింగ్, ట్రాక్టర్లు వంటి వాహనాలు అడ్డుపె ట్టాలని ఆదేశించారు. చెరువులు పటిష్ఠతను పరిశీలిస్తూ పరిరక్షణ చర్యలు చేప ట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. ఉధృతంగా ప్రవహిస్తున్న వాగు లు, వంకలు, నదులు, చెరువులను చూసేందుకు ప్రజలు వెళ్ళొద్దని అన్నారు. వర్షాలు తగ్గే వరకు వ్యవసాయ కూలీలు పనులకు వెళ్ళొద్దని, పశువులను మేత కు వదలకుండా ఇంటి పట్టునే ఉంచాలని సూచించారు. మత్స్యకారులు చేపల వేటకు వెళ్ళొద్దని సూచించారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విపత్తువేళ ప్రజల రక్షణలో భాగస్వాములు కావాలని పేర్కొన్నారు. భారీ వర్షాల కారణంగా అకస్మాత్తుగా వాగులు, చెరువుల్లో నీటిమట్టం పెరిగే అవకాశం ఉ న్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అధికారుల సూచనలను పాటిస్తూ అప్ర మత్తంగా ఉండాలని అన్నారు. అవసరమైతే యంత్రాంగం ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాలకు తరలివెళ్లాలని విజ్ఞప్తి చేశారు. అత్యవసర సేవలకు జిల్లా కలెక్టర్ కార్యాలయంతోపాటు అన్ని మండల కేంద్రాల్లో కంట్రోల్ రూమ్‌లు ఏర్పాటు చేశామని తెలిపారు. కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబర్లు 9030632608, 18004251123లో సంప్రదించాలని కోరారు.

ఉచిత కంటి ఆపరేషన్

జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ ఆయిలీ మారుతి

నవతెలంగాణ-మహాదేవపూర్

జిల్లా వ్యాప్తంగా కంటి సమస్యతో బాధపడుతున్న పేద ప్రజలు ఉచిత కంటి ఆపరేషన్‌ను వినియోగించుకోవాలని జయశంకర్ ఫౌండేషన్ చైర్మన్ అయిలి మారుతి ఒక ప్రకటనలో తెలిపారు. నేడు ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచితంగా కరీంనగర్ కంటి ఆస్పత్రికి తీసుకువెళ్లి కంటి ఆపరేషన్, కంటి అద్దాలు ఉచితంగా ఇవ్వనున్నట్టు తెలిపారు. బస్సు సౌకర్యం ఉందని, పూర్తి వివరాలకు 9391075767లో సంప్రదించాలని ఆయన సూచించారు.

విద్యుత్ మీటర్లు లేని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలి

- 17 నుండి 10 రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమం

డీఈ నాగరాజు

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యుత్ మీటర్లు లేకుండానే చాలా మంది పేదలు విద్యుత్ ఉపయోగించు కుంటున్నారని, వీరికి ఉచిత విద్యుత్ అందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ముం దుకు వచ్చిందని భూపాలపల్లి డీఈ నాగరాజు తెలిపారు. విద్యుత్ మీటర్లు లేని కారణంగా గృహజ్యోతి పథకం వర్తించడం లేదని, ఈనెల 17 నుండి 10 రోజుల పాటు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించటం జరుగుతుందన్నారు. 15వ తేదీ వరకు విద్యుత్ మీటర్లు లేని వినియోగదారులు కొత్తగా కనెక్షన్ ఇచ్చి ఆ తర్వాత గృహజ్యోతి కోసం ధరఖాస్తు చేసుకోవటానికి అవకాశం కల్పించిందన్నారు. ధరఖాస్తు చేసుకున్న వారికి అదే నెల నుంచి గృహజ్యోతి కింద జీరో బిల్లులు ఇవ్వను న్నామని, పట్టణంలో సెప్టెంబర్ 15వ తేదీ వరకు విద్యుత్ సిబ్బంది పేద కుటుం బాలకు అవగాహన కల్పించి మీటర్ల కోసం ధరఖాస్తు చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. 15వ తేదీ వరకు ధరఖాస్తు చేసిన కుటుంబాలకు సెప్టెంబర్ 17న ప్రారంభం అయ్యే ప్రజాపాలనలో గృహజ్యోతి కింద ధరఖాస్తు చేసుకోవాలని. కొత్త మీటరుకు డెవలప్మెంట్ చార్జీల రూ.708, సెక్యూరిటి డిపాజిట్ రూ. 200, అప్లికేషన్ చార్జీలు రూ. 29.50 మొత్తం రూ. 937.50 చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు.

నేటి నుంచి12వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలు

- అర్హులైన దివ్యాంగులు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య



నవతెలంగాణ-భూపాలపల్లి

అర్హులైన దివ్యాంగులు పరికరాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమ అధికారి కె. చిన్నయ్య తెలిపారు. ఆదివారం ఆయన నవతెలంగాణతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాద్ అలిమ్కోసంస్థ ఆధ్వర్యంలో ట్రై సైకిల్, కృత్రిమ కాళ్ళు, వినికిడి మిషిన్లు, వీల్ చైర్లు, స్టిక్స్ అందించేందుకు ఎంపిక చేస్తున్నట్టు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా పరిధి(మహాదేవపూర్, మహాముత్తారం, చిట్యాల, భూపాలపల్లి) మండలాల్లో నేటి నుండి 12వ తేదీ వరకు ప్రత్యేక శిబిరాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అర్హతలు, సదరం సర్టిఫికేట్ ఉన్న వారు మాత్రమే హాజరుకావాలని సూచించారు. అర్హులైన శారీరక దివ్యాంగ అభ్యర్థులు కుల, ఆదాయ ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, వైకల్య ధృవీకరణ పత్రం పాస్ పోర్ట్ సైజు ఫోటోలతో హాజరు కావాలని అన్నారు. పూర్తి వివరాలకు జిల్లా సంక్షేమ అధికారిని గానీ, 9652311804లో గానీ సంప్రదించాలన్నారు.

నేడు(సోమవారం) మహదేవపూర్ మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో మహదేవపూర్, పలిమెల, మలహరావు మండలాల ప్రజలు హాజరు కావాలని అన్నారు. 10వ తేదీన మహ ముత్తారం మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం మహముత్తారం, కాటారం మండలానికి చెందిన అర్హులు హాజరు కావాల్సి ఉంటుందన్నారు. 11వ తేదీన భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పీ కార్యాలయంలో భూపాలపల్లి, గణపురం, రేగొండ మండలం కొత్తపల్లి గోరి మండలాల అర్హులు హాజరు కావాల్సి ఉంటుందని అన్నారు. 12వ తేదీన చిట్యాల తహసీల్దార్ కార్యాలయంలో చిట్యాల, టేకుమట్ల మొగుళ్ళపల్లి గ్రామాల వారు హాజరు కావాలని అన్నారు.

పర్యావరణ పరిరక్షణకు సహకారమందించాం



నవతెలంగాణ-మహదేవపూర్

సంజీవని స్వచ్ఛంద సేవా సంస్థ కాటారం సంతోషం శ్రీనివాస్ రెడ్డి, సురేష్ హాస్పటల్ ఆధ్వర్యంలో మహాదేవపూర్ మండలం సూరారం గ్రామంలో రావిచెట్టు చౌరస్తా వద్ద ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ చేపట్టారు. కాళేశ్వరం దేవస్థానం మాజీ డైరెక్టర్ చల్ల కృష్ణారెడ్డి, అంబటిపెల్లి యూపీఎస్ హెచ్ఎం చల్ల మొండయ్య,శ్రీనివాస్ రెడ్డి, కాటారం సురేష్ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ సురేష్‌రెడ్డి పాల్గొని పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వెన్నపురెడ్డి సురేష్‌రెడ్డి మాట్లాడుతూ ఇప్పుడున్న పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణకు తమవంతు సహకారం చేసినట్టు తెలిపారు.

నవతెలంగాణ

నమ్మకమైన తెలుగు దినపత్రిక

4

జనగామ

సోమవారం సెప్టెంబర్ 09, 2024 www.navatelangana.com



పీసీసీ అధ్యక్షుడిని మర్యాదపూర్వకంగా కలిసిన ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

నవతెలంగాణ-పాలకుర్తి

తెలంగాణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ ఏఐసీసీ నియమించడంతో ఆదివారం పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డితో పాటు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జ హనుమాండ్ల ఝాన్సీరెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి, ఇన్‌ఛార్జ్ ఝాన్సీ రెడ్డిలు మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీదే విజయమన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా పాలన తో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు, 6 గ్యారంటీలు అందుతున్నాయని తెలిపారు. ఎస్సీ ఎస్టీ, బీసీ మైనార్టీల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందన్నారు. పీసీసీ అధ్యక్షునిగా మహేష్ కుమార్ గౌడ్ ను నియమించడంతో పాలకుర్తి మాజీ ఎంపీపీ లు గడ్డం యాక సోమయ్య, కారుబోతుల శ్రీనివాస్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బొమ్మగాని భాస్కర్ గౌడ్, నలమాస రమేష్‌గౌడ్‌లు కలిసి శుభాకాంక్షలు తెలిపారు.

హన్మంతాపూర్ పోరు బాటలో సీపీఐ(ఎం)

నవతెలంగాణ-నర్మెట్ట



తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలు కార్యక్రమంలో భాగంగా హన్మంతాపూర్ గ్రామంలో మాచర్ల యాదగిరి స్థూపం వద్ద జెండా ఆవిష్కరణ గ్రామ నాయకుడు ఇరుగు కృష్ణమూర్తి చేయగా మాచర్ల వెంకట రాజు అధ్యక్షత వహించగా సీపీఐ(ఎం) జనగామ జిల్లా కార్యదర్శి మోకూ కనకారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి హన్మంతాపూర్ గ్రామ కేంద్రంగా ఈ ప్రాంత ప్రజల వద్ద నైజాం రజాకార్లకు వ్యతిరేకంగా భూ స్వామ్య పెత్తందారులుకు వ్యతిరేకంగా రైతులను కులీలను కూడ గట్టి సుమారు 16 మంది సాయుధ పోరాటానికి పాత్ర పోషించి ప్రజలకు సంరక్షణగా ఉన్నారన్నారు. వీరి పోరాటాల ఫలితంగా పేద ప్రజలకు భూములు దక్కడంతో పాటు వెట్టి చాకిరి రద్దు అయిందని, ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రం వచ్చిందని వీరి యాదిలో ప్రతి సంవత్సరం సీపీఐ(ఎం) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వీరి త్యాగాలను భవిష్యత్ తరాలకు తెలియేయడానికి సాయుధ పోరాట వారోత్సవాలు జరుగుతున్నాయి కావున ఈ నెల 17 వ తేదీన జనగామలో జరుగు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాల కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కనక రెడ్డి పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో నాయకులు రాజు సురేష్ ధర్మభిక్షం, సాయుధ పోరాట యోధుల కుటుంబ సభ్యులు నాయకులు పాల్గొన్నారు.

నేటి శౌర్యయాత్ర సభను జయప్రదం చేయాలి

సీపీఐ(ఎం) పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్



నవతెలంగాణ-జనగామ

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వీరుల యాదిలో నేడు జనగామ జిల్లా కేంద్రంలో నిర్వహించు శౌరయాత్ర సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జనగామ పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్ పిలుపునిచ్చారు. ఆదివారం పట్టణంలో సీపీఐ(ఎం) ఆఫీసులో కళ్యాణలింగం అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం నాడు సాగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరులను స్మరించుకుంటూ వారి పోరాట స్ఫూర్తిని భావి తరాలకు అందించినందుకు సీపీఐ(ఎం) కృషి చేస్తుందన్నారు. అందులో భాగంగా నేడు (సోమవారం) జనగామ నెహ్రూ పార్క్ చౌరస్తాలో సాయంత్రం 4 గంటలకు వీర తెలంగాణ సాయుధ పోరాట వీధి నాటికను ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ప్రదర్శించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ సభ ప్రదర్శన కార్యక్రమాన్ని జనగామ ప్రజలు కవులు కళాకారులు మేధావులు విద్యార్థులు కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎం) నాయకురాలు బండ సౌందర్య, కొమ్ము గళ్ళ మని, ఎర్ర రజిత, పద్మ, ఏనుగుల కమల, అంజమ్మ, రాజేశ్వరి, రమాదేవి, మమత, భాగ్య, నాజియా, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డిగూడెం, కడవెండి గ్రామాల్లో నేటి శౌర్య యాత్ర సభను విజయవంతం చేయాలి

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్

నవతెలంగాణ-దేవరుప్పుల

సీపీఐ(ఎం) రాష్ట్ర పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల పాక్షోత్సవాల్లో నేడు మండలంలోకి శౌర్య యాత్ర కామారెడ్డిగూడెం కడవెండి గ్రామల్లో కొనసాగనున్నదని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సింగారపు రమేష్ అన్నారు. ఉదయాన్నే కామారెడ్డిగూడెం షేక్ బందగీ స్తూపం వద్ద నుంచి కడవెండి దొడ్డి కొమరయ్య స్మారక స్థూపం వద్దకు చేరుకుంటుందన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ పోరాటం నేటికి 76 వసంతాలు పూర్తి చేసుకుందని నాటి నైజాం దేశముఖ్ దొరలు, జమీందారులు ,పెత్తందారులకు వ్యతిరేకంగా ప్రజలు ఉవ్వెత్తున కదలారని, మన దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15 వచ్చిన తెలంగాణకు మాత్రం రాలేదని తెలిపారు. సాయిధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాల చేత లిఖింపబడిందని ఇంతటి పోరాట చరిత్రను కొందరు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారని ఈ పోరాటానికి సంబంధం లేని వారు కూడా మేమే పోరాటం చేశామని చెప్పి కులం మతం రంగు పూసి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. నేడు మండలంలోని కడవెండి గ్రామంలో 35 మంది కళాకారులతో వీర తెలంగాణ నాటక కళారూపాలు ప్రదర్శనల ఆనాటి దేశ్‌ముఖ్ పాలన ఏవిధంగా ఉండేదో పోరాటం ఏవిధంగా మొదలైందో కళ్లకు కట్టేలా నాటిక రూపంలో ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో ప్రదర్శన నిర్వహించనున్నట్లు ప్రజలు ఆధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

కొలువుదీరిన గణనాధులు

నవతెలంగాణ-పాలకుర్తి

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శనివారం పాలకుర్తి తోపాటు మండలంలోని పురవీధుల్లో గణనాధులు కొలువుదీరాయి. మండలంలోని 36 గ్రామ పంచాయతీల పరిధిలో సుమారు 120 గణనాధులను గణేష్ ఉత్సవ కమిటీలు ప్రతిష్ఠించాయి. ప్రతిష్ఠించిన గణనాదుల వద్ద నిర్వాహకులు కుటుంబ సభ్యులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో గల రాజీవ్ చౌరస్తా, గుడివాడ చౌరస్తా, కోకిల సెంటర్, ఎస్సీ కాలనీ తో పాటు మండలంలోని గ్రామాల్లో వినాయకులను ప్రతిష్టించారు. వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈకార్యక్రమాల్లో గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యే కడియంను కలిసిన రజక సంఘం మండల కమిటీ

చాకలి ఐలమ్మ వర్ధంతికి ఆహ్వానం..

నవతెలంగాణ-లింగాలఘణపురం



హనుమకొండ ఎమ్మెల్యే నివాసంలో చాకలి ఐలమ్మ 39 వర్ధంతికి స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి, ఎంపీ కడియం కావ్యలను రజక సంఘం మండల కమిటీ మండల అధ్యక్షులు ధీకొండ రాజు, ఏదునూరి వీరన్న రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఏదునూరి నడిపి వీరయ్య గ్రామ కుల పెద్దమనిషిల ఆధ్వర్యంలో శనివారం మర్యాద పూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈకార్యక్రమంలో చెన్నూరు లింగరాజు, దేవరకొండ శంకరయ్య, దోర్బాయ్ అంజయ్య, ఏదునూరి అంజయ్య , ఏదునూరి శ్రీశైలం, ఏదునూరి నాగరాజు, పాశం పాపయ్య గుమ్మడవెల్లి ఎదునూరి కృష్ణ, ఎదునూరి భిక్షపతి, దేవరకొండ భద్రయ్య, ధీకొండ సోమన్న పటేల్ గూడెం తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ..



వర్షాలకు దెబ్బతిన్న కుటుంబాలకు పరామర్శ

బాధితులకు అండగా ప్రభుత్వం

ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

అర్హులైన పేద కుటుంబాలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరీ చేస్తామని స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని తానేథార్‌పల్లి గ్రామంలో వర్షాలతో ఇండ్లు దెబ్బతిని నష్టపోయిన బాస్కుల చిన్న నర్సయ్య, కొత్తపల్లి వెంకటయ్య, గాదె భాస్కర్, పలువురు బాధిత కుటుంబాల ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. ఈమేరకు ఆదివారం పరిశీలించి బాధితులను పరామర్శించి ధైర్యం చెప్పి, ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా కడియం మాట్లాడుతూ వర్షాలతో నష్టపోయిన వారికి ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. మరో పదిహేను రోజుల్లో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి వస్తుందని, గ్రామానికి 50 ఇందిరమ్మ ఇల్లు ఇస్తామని హామీ ఇచ్చారు. వర్షాలకు ఇండ్లు దెబ్బతిని పూర్తిగా నష్టపోయిన బాధితులకు మొదటి ప్రాధాన్యతలో ఇండ్ల కేటాయింపు చేస్తామన్నారు. విశ్వనాథ్ పూర్ కూడలి రోడ్డు నుండి తమ్మడపల్లి(జి) వరకు సుమారు రూ.1 కోటి 20 లక్షల వ్యయంతో డబుల్ రోడ్డు, మురుగు కాలువలను నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపామని త్వరలో నిధులు మంజూరు అవుతాయన్నారు. ఇందిరమ్మ ఇల్లు, డబుల్ రోడ్డు తోపాటు పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అందించి గ్రామాన్ని అభివద్ధి చేస్తానన్నారు. ఖరీఫ్ సీజన్ తర్వాత 1ఎల్, 2ఎల్, 3ఎల్ మరమ్మత్తుల పనులు చేపట్టి సాగునీటి సమస్య పరిష్కారం చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర రైస్ మిల్లర్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు బెలిదే వెంకన్న, మండల పార్టీ అధ్యక్షుడు శిరీష్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు లింగారెడ్డి నాయకులు ఇంద్రారెడ్డి, కుమారస్వామి, దుంపల పద్మా రెడ్డి, గాదె సుధాకర్, దయాకర్, సుదర్శన్, చంద్రయ్య, సురేష్, వెంకటయ్య, క్రిష్ణమూర్తి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

భారత దేశం గర్వించదగ్గ వ్యక్తి మహారాణ ప్రతాప్ సింగ్

స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి

నవతెలంగాణ- జఫర్‌గడ్



ప్రపంచంలో గొప్ప వీరునిగా, భారత దేశం గర్వించదగ్గ వ్యక్తి మహారాణ ప్రతాప్ సింగ్ అని భారత దేశ మహా వీరులలో మహారాణా ప్రతాప్ సింగ్ ఒకరు అని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి పేర్కొన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బొందిలి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మహారాణా ప్రతాప్ సింగ్ విగ్రహ రాజ్ పుత్ వంశస్తులతో కలిసి మహారాణా ప్రతాప్ సింగ్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. రాజపుత్ర సంఘం అధ్యక్షులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత దేశం గర్వించదగ్గ మహా వీరులలో మహారాణా ప్రతాప్ సింగ్ ఒకరన్నారు. తాను పాఠశాలలో చదువుకునే సమయంలో మహారాణా ప్రతాప్ సింగ్ చరిత్రను పాఠ్యంశంగా నేర్చుకున్నానని తెలిపారు. రాజస్థాన్ రాష్ట్రంలోని ఉదయ్ పూర్ ప్యాలెస్ పైన 1000సంవత్సరాల మేవార్ వంశస్తుల చరిత్ర లిఖించబడి ఉందని వివరించారు. తాను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లెక్చరర్‌గా పని చేస్తున్న సమయంలో విద్యార్థులతో కలిసి ఉదయ్ పూర్ ప్యాలెస్‌ను సందర్శించినట్లు తెలిపారు. మేవార్ వంశస్తులలో ప్రముఖమైన వ్యక్తి మహారాణా ప్రతాప్ సింగ్ అని వెల్లడించారు. అంతగొప్ప చరిత్ర కలిగిన మేవార్ రాజ్ పుత్ వంశస్తులకు అభినందనలు తెలియజేశారు. త్వరలోనే మహారాణా ప్రతాప్ సింగ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేసుకుందామని హామీ ఇచ్చారు. అలాగే మండల కేంద్రంలోని లక్ష్మినరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి ఆలయ కమిటీ ఏర్పాటు చేసుకొని కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని అభివృద్ధి చేసుకుందామన్నారు. గొప్ప చరిత్ర కలిగిన జఫర్‌ఘడ్ మండలాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందని తెలిపారు. జఫర్‌గడ్ పెద్ద చెరువును రిజర్వాయర్ చేయడానికి ఇప్పటికే రూ.6కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అలాగే జఫర్‌గడ్ మండల కేంద్రంలో నాలుగు లైన్ల రోడ్డుగా మార్చి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. మండల పరిధిలో ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు చేసుకోవాల్సిన అవసరం ఉందని, మీ అందరి సహకారంతో మండలాన్ని, నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామన్నారు. రాజ్‌పుత్ వంశస్తుల కోరిక మేరకు అవసరమైతే హన్మకొండలో మహారాణా ప్రతాప్ సింగ్ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో రాజపుత్ర సంఘం కార్యదర్శి చంద్ర కిషోర్ సింగ్, కోశాధికారి శ్రీధర్ సింగ్, ఉపాధ్యక్షులు రంజిత్ సింగ్, సంయుక్త కార్యదర్శి హరిసింగ్, కార్యవర్గ సభ్యులు ఠాగూర్ వివేక్ సింగ్, హరి సింగ్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

శౌర్యయాత్ర బహిరంగ సభను జయప్రదం చేయాలి: సీపీఐ(ఎం)



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్:

సెప్టెంబర్ 10న వీరనారి చిట్యాల ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల యాదిలో మండలంలోని ఇప్పగూడెంలో నిర్వహించబోయే శౌర్య యాత్రను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మునిగెల రమేష్ పిలుపునిచ్చారు. ఆదివారం మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ నాడు భూమి, భుక్తి, వెట్టి చాకిరి విముక్తి కోసం కమ్యూనిస్టుల ఆధ్వర్యంలో ఆంధ్ర మహాసభ పేరుతో జరిగిన వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట ఘట్టాలను నేటి సమాజానికి తెలపడం కోసం ప్రజా నాట్యమండలి రాష్ట్ర కమిటీ సారథ్యంలో 35మంది రాష్ట్ర స్థాయి కళాకారులతో వీర తెలంగాణ నాటిక, కళా రూపాలను ప్రదర్శిస్తూ రాష్ట్ర వ్యాప్తంగా ఈ యాత్ర సాగనుందని తెలిపారు. ఈనెల 10మండలంలోని ఇప్పాగూడెం గ్రామంలో జరిగే శౌర్య యాత్రకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో చిలుముల్ల భాస్కర్, నీరటి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తి రూరల్:

నేటి సమాజానికి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులు ఎవరో తెలుపడం కోసం ప్రజానాట్యమండలి రాష్ట్ర కమిటీ కృషి చేస్తుందని ఇందులో భాగంగానే ఈనెల 10వ వతేదీన ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకొని పాలకుర్తి నియోజకవర్గం కేంద్రంలో 35 మంది కళాకారులతో వీర తెలంగాణ సాయుధ పోరాట ప్రదర్శన ఉంటుందని ఇట్టి సభను ప్రజాసామికవాదులు, మేధావులు , విద్యార్థులు యువత, రైతులు ,కార్మికులు వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు చిట్యాల సోమన్న మండల కార్యదర్శి మాచర్ల సారయ్యలు కోరారు. ఆదివారం పాలకుర్తి నియోజకవర్గంకేంద్రంలో వారు మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ పోరాటం నేటికి 76 వసంతాలు పూర్తి చేసుకుందని, నాటి నైజాం దేశముఖ్ దొరలు జమీందారులు పెత్తందారులకు వ్యతిరేకంగా ప్రజలు ఉవ్వెత్తున కదలారని ,మన దేశానికి స్వాతంత్రం 1947 ఆగస్టు 15 వచ్చినను తెలంగాణకు మాత్రం రాలేదని తెలిపారు. తెలంగాణలో నైజాం నిరంకుశ ఉక్కు పాదాల కింద నలిగిపోయిందని, దొరలు భూస్వాములు ప్రజలను అనేక రకాలుగా హింసించేవారని వివరించారు. సాయిధ పోరాటం ప్రపంచ చరిత్రలో సువర్ణ అక్షరాల చేత లిఖింపబడిందని, ఇంతటి పోరాట చరిత్రను కొందరు వక్రీకరించే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇట్టి పోరాటానికి సంబంధం లేని వారు కూడా మేమే ఉద్యమ పోరాటం నిర్వహించామని చెప్పి కులం, మతం, రంగు పులిమి గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. నిజమైన విప్లవ పోరాటం నైజాం నవాబు పై తిరుగు చేసిందీ ఎవరో ప్రజల తెలుసు కోవాలని పిలుపునిచ్చారు.



అనారోగ్య ప్రమాదాన్ని తగ్గించడంలో ఫిజియోథెరపి ఉపకరిస్తుంది

ఫిజియోథెరపీ వైద్యుడు డాక్టర్ శివశంకర్‌రావు

నవతెలంగాణ-జనగామ

గాయాలు అనారోగ్యం, వైకల్యంతో ప్రభావితమైనప్పుడు కదలిక, పనితీరును పునరుద్ధరించడానికి ఫిజియోథెరపీ సహాయపడుతుందని, అనారోగ్యం ప్రమాదాన్ని తగ్గించడంలో కూడా సహాయపడుతుందని లయన్స్ క్లబ్ బి. బాయిజ్ అధ్యక్షుడు, ఫిజియోథెరపీ వైద్యుడు డాక్టర్ డి.శివశంకర్ రావు అన్నారు. సెప్టెంబర్ 8 ఫిజియోథెరపీ డే సందర్భం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ బి బాయ్స్, ఫిజియోథెరపీ డాక్టర్స్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో కోమటి రెడ్డి సుశీలమ్మ స్మారక వృద్ధాశ్రమంలో హెల్త్ చెకప్ క్యాంప్ నిర్వహించారు. ఈసందర్భంగా డాక్టర్ శివశంకర్ రావు మాట్లాడుతు ఇది రోగిని నేరుగా వారి స్వంత సంరక్షణలో చేర్చే సమగ్ర విధానాన్ని తీసుకుంటుందన్నారు. ఫిజియోథెరపీ డాక్టర్లు వృద్ధాశ్రమంలో వృద్ధులందరికీ ప్రతి ఒక్కరికి వైద్యం చేయడం జరిగిందన్నారు. . అలాగే ఆశ్రమంలోని వృద్ధులందరికీ ఉచితంగా డయాబెటిక్, బిపి పరీక్షలు చేసి వారికి తగిన సూచనలు చేశారు. ఈ శిబిరంలో డాక్టర్ పి.ప్రసాద్, డాక్టర్ డి.దేవేందర్, డాక్టర్ ఎస్.వసుమతి, డాక్టర్ ఎం.అనిత తదితరులు పాల్గొని వైద్య సేవలందించారు. లయన్స్ క్లబ్ బి బాయ్స్ కార్యదర్శి బాలకష్ణ, పూర్వ అధ్యక్షులు బుక్కబాల భరద్వాజ్, రీజియన్ కార్యదర్శి కన్నా శ్రీనివాస్, రుద్రమదేవి మ్యాక్స్ సొసైటీ బాధ్యులు దేవేందర్, వృద్ధాశ్రమం బాధ్యులు టి.లక్ష్మణ్ ఆశ్రమ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు. ఫిజియోథెరపిస్టు డే సందర్భం పురస్కరించుకొని లయన్స్ క్లబ్ బి బాయ్స్ పక్షాన శిబిరంలో పాల్గొని సేవలందించిన ఫిజియోథెరపీ డాక్టర్లను ఘనంగా సన్మానించారు..

అల్పపీడనం దృష్ట్యా ప్రజలు జాగ్రత్తగా ఉండాలి

కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్



బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో రానున్న రెండు, మూడు రోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఆదివారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఒక ప్రకటనలో కోరారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఎట్టి పరిస్థితుల్లోనూ విద్యుత్ స్తంభాలను తాకరాదన్నారు. పశువులను విడిచిపెట్టరాదని, రైతులు, వ్యవసాయ కూలీలు పొలం పనులకు వెళ్ళరాదన్నారు. ప్రాణ, ఆస్తి నష్టం కలుగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శిథిలావస్థకు చేరుకున్న భవనాల్లో ఉండరాదన్నారు. పొర్లి పొంగే వాగులను ప్రజలు దాటే ప్రయత్నం చేయకూడదన్నారు. అత్యవసరం అయితేనే బయటకు రావాలన్నారు. ఏదైనా సమస్య తలెత్తితే ప్రజలు కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ నెంబర్ 9052308621లో సంప్రదించాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

అంగరంగ వైభవంగా పద్మశాలీల బోనాలు

నవతెలంగాణ - జనగామ కలెక్టరేట్



జిల్లా కేంద్రంలోని పద్మశాలి కులస్తులు ఆదివారం బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. దశాబ్దాలుగా ప్రతి సంవత్సరం సాంప్రదాయ పద్ధతిలో వినాయక చవితి పండుగ తర్వాత నిర్వహించే పద్మశాలి బోనాలను పోచమ్మ తల్లికి చెల్లించి మొక్కులు సమర్పించారు. ఈ కార్యక్రమంలో పోప కార్యదర్శి మాదాసు ఎల్లయ్య, పోప అధికార ప్రతినిధి పిట్టల సతీష్, నవీన్, హరి, బూరల వెంకటేశ్వర్లు, గడ్డం రమేష్, మాదా శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.





సమాజాభివృద్ధిలో గురువుల పాత్ర కీలకం

జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

గురుపూజోత్సవం సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం

నవతెలంగాణ-జనగామ

సమాజాభివద్ధిలో గురువుల పాత్ర కీలకమైనదని, విద్యా వ్యవస్థకు ఉపాధ్యాయులు వెన్నెముకలాంటి వారని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 5న గురుపూజోత్సవాన్ని పురస్కరించుకొని జనగామ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో గురుపూజోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపికైన జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు తల్లిదండ్రులు మొదటి గురువులైతే ఉపాధ్యాయులు స్ఫూర్తి ప్రదాతలని కొనియాడారు. అనంతరం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషాషేక్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడానికి ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, బడి మానేసిన విద్యార్థులను గుర్తించి బడిలో చేర్పించేందుకు కృషి చేయాలని కోరారు. నేషనల్ అచీవ్మెంట్ సర్వేలో జనగామ జిల్లాను ఉత్తమ స్థానంలో నిలబెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల సేవలను గుర్తించి జిల్లాలో 75మంది ఉత్తమ ఉపాధ్యాయులను సత్కరించారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులుగా సన్మానం పొందిన వారిలో పాలకుర్తి మండలం చెందిన వాల్మిడీ ప్రాథమిక పాఠశాలకు చెందిన సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయురాలు ఆకుల సరితను, చిల్పూర్ మండలం పల్లగుట్ట ఉన్నత పాఠశాలకు చెందిన స్కూల్ అసిస్టెంట్, ఇంగ్లీష్ టీచర్ ఓమా ప్రకాష్‌ను సన్మానించారు.

పీసీసీని కలిసిన డీసీసీ

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా ఇటీవల నియమింపబడ్డ మహేష్ కుమార్‌గౌడ్‌ను శనివారం మాజీ ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కలిసి అభినందించి పుష్పగుచ్ఛం అందజేశారు. హైదరాబాదులో తన కుమారుడు, యువజన కాంగ్రెస్ నాయకుడు ప్రశాంత్ రెడ్డితో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ మహేష్‌కుమార్‌గౌడ్ నియామకంతో సంస్థాగతంగా పార్టీ మరింత పటిష్టమవుతుందన్నారు. మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాలను సూచనలు, సలహాలను పాటిస్తూ జనగామ జిల్లాలో కూడా కాంగ్రెస్ పార్టీని మరింత ముందుకు తీసుకెళ్తామన్నారు.

వీరనారి చాకలి ఐలమ్మ వర్ధంతిని జయప్రదం చేయాలి

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్



తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి చిట్యాల ఐలమ్మ 39వ వర్ధంతిని సెప్టెంబర్ 10న జయప్రదం చేయాలని, పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు మైలారం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి మదార్‌లు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడిన వీరవనిత చాకలి ఐలమ తెలంగాణ సాయుధ పోరాటంలో విస్నూరు దొరల గడీలనే గడగడలాడించిన వీరవనిత ఐలమ్మ అని అన్నారు. విస్నూరు దొర రామచంద్ర రెడ్డి కొడుకు బాబు దొర ఆగడాలను ఎదిరించిన నాటి రజాకార్లను ఎదుర్కొన్న వీర వనితగా ప్రపంచవ్యాప్తంగా సువర్ణ అక్షరాలతో లిఖింపబడ్డ వ్యక్తిగా గుర్తింపు పొందిన వ్యక్తి అని వారాన్నారు. వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు జనగామ జిల్లాలో అన్ని మండల కేంద్రాల్లో, గ్రామాలలో వర్ధంతిని జయప్రదం చేయాలని జనగామ తెలంగాణ రజక తృత్తిదారుల సంఘం జిల్లా కమిటీ ద్వార పిలుపు ఇచ్చారు.

జఫర్ గడ్:

తెలంగాణ సాయుధ రైతాంగ ఉద్యమకారిణి, చాకలి ఐలమ్మ వర్ధంతి వర్ధంతిగ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి సోమయ్య పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో ఒక ప్రకటన విడుదల చేస్తూ గ్రామ గ్రామాన చాకలి ఐలమ్మ వర్ధంతిని పార్టీ కార్యకర్తలు, ప్రతి ఒక్కరూ గ్రామాలలో ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ వర్ధంతిని నిర్వహించాలని పిలుపునిచ్చారు.

హనుమాన్ దేవాలయ పునర్నిర్మాణానికి రూ.25 వేల విరాళం అందజేత



నవతెలంగాణ-నర్మెట్ట

బొమ్మకూరు గ్రామంలో హనుమాన్ దేవాలయం పునర్నిర్మాణానికి బీఆర్‌ఎస్ జిల్లా నాయకులు పెద్ది రాజిరెడ్డి రూ.25 వేలు విరాళంగా అందజేశారు .ఈ కార్యక్రమంలో హనుమాన్ దేవాలయ నిర్మాణ కమిటీ బానోత్ శంకర్ నాయక్, పండుగ మల్లేష్, ఇట్ట బోయిన రమేష్ మహేష్ రవి, కిష్టయ్య, భరత్, చంద్రమౌళి రాజు సంపత్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

మస్జీద్-ఏ-హైదర్ గుండ్లగడ్డ నూతన కమిటీ ఎన్నిక

నవతెలంగాణ- జనగామ కలెక్టరేట్

మస్జీద్-ఏ-హైదర్ గుండ్ల గడ్డ జనగామ నూతన కమిటీని మౌలానా అబ్దుల్ హఫీజ్ అధ్యక్షతన హైదర్ మస్జిద్ మసలిల సమక్షంలో ఆదివారం ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో ఎండి ఖాదర్ షరీఫ్ ను అధ్యక్షులుగా, ఎండి జహంగీర్‌ను కార్యదర్శిగా, ఎండి ఖాసింను కోశాధికారిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.




జర్నలిస్ట్ సోమశేఖర్ ఇకలేరు..

అనారోగ్యంతో ఆస్పత్రిలో మృతి

చిన్నవంగర లో నేడు అంత్యక్రియలు

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి, పలువురు జర్నలిస్టుల సంతాపం

నవతెలంగాణ-పెద్దవంగర:

మీడియా రంగంలో వార్తలు మోసుకొచ్చే వార్త శ్రామికుడు కన్నుమూశాడు. నిత్య స్ఫూర్తిని నింపే అక్షర గొంతుక మూగబోయింది. ఎలక్ట్రానిక్ మీడియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు, సీనియర్ జర్నలిస్టు జలగం సోమశేఖర్ కన్నుమూశారు. గత కొంతకాలంగా లివర్ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఆయన హైదరాబాద్ లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ.. తుదిశ్వాస విడిచారు. సోమశేఖర్ స్వస్థలం మహబూబాబాద్ జిల్లా, పెద్దవంగర మండలం, చిన్నవంగర గ్రామం. విద్యార్థి దశ నుంచే విద్యారంగ సమస్యలపై చురుకుగా పాల్గొన్నాడు. ప్రగతిశీల భావాలు కలిగిన సోమశేఖర్ ప్రజా వ్యతిరేక విధానాలపై అలుపెరుగని పోరాటం సాగించాడు. గత 20 ఏళ్లుగా జర్నలిస్టుగా సేవలందిస్తూ, యువ జర్నలిస్టులకు స్ఫూర్తిగా నిలిచారు. తెలంగాణ యూనియన్ వర్కింగ్ జర్నలిస్టు (ఐజేయూ-143) యూనియన్ కార్యకలాపాల్లో పాల్గొని చురుకైన నాయకుడిగా ఎదిగారు. స్నేహశీలి, జర్నలిస్టుల శ్రేయోభిలాషిగా పలువురి మన్ననలు పొందిన సోమశేఖర్ అకాల మరణంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. పలువురు జర్నలిస్ట్ యూనియన్ నాయకులు సోమశేఖర్ పార్థివ దేహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. కాగా అంత్యక్రియలు స్వస్థలం చిన్నవంగర లో సోమవారం జరగనున్నాయి. ఆయనకు భార్య సునీత, ఇద్దరు కుమారులు శివ చందన్, శివ రామకృష్ణ ఉన్నారు. తల్లి లక్ష్మి చిన్నవంగర సర్పంచ్ గా ఇటీవల సేవలందించారు.

జర్నలిస్టు లోకానికి తీరనిలోటు
ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

సోమశేఖర్ అకాల మరణం జర్నలిస్టు లోకానికి తీరని లోటని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి అన్నారు. ఆయన మృతి పట్ల ఎమ్మెల్యే సంతాపం ప్రకటించారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వ సహాయం అందించడానికి కృషి చేస్తానన్నారు.

కన్నీళ్లు పెట్టుకున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి

బక్క చిక్కిన సోమశేఖర్ పార్థివ దేహాన్ని చూసి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ కన్నీళ్లు పెట్టుకున్నారు. మృతుడి భార్య, కుమారులకు ధైర్యం చెప్పి, అండగా ఉంటానన్నారు. సోమశేఖర్ కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.

నష్టపోయిన పంటల పరిశీలన

నష్టపోయిన రైతులు సర్వే చేయించుకోవాలి

వ్యవసాయ సహాయ సంచాలకులు అజ్మీర శ్రీనివాస రావు

నవతెలంగాణ-నెల్లికుదురు



గత కొద్ది రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు రైతులు వేసిన పంటలు నష్టపోయిన క్షేత్రాలు వద్దకు వెళ్లి పరిశీలి స్తున్నట్లు మహబూబాద్ డివిజన్ వ్యవసాయ సహాయ సంచాలకులు శ్రీనివాసరావు తెలిపారు మండలంలోని శ్రీరామగిరి ముప్పారం గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి యాస్మిన్ తో కలిసి ఆదివారం పలు పంట క్షేత్రాలను సందర్శించి పరిశీలించే కార్యక్రమాన్ని నిర్వహించారు ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులచే పంటలు నష్టపోయిన రైతులు సర్వే చేయించుకోవాలన్నారు. ఇటీవల కొన్ని రోజుల నుండి భారీ వర్షాలు కురవడంతో చెరువులు, వాగులు ఉప్పొంగి పోతున్నాయని వాటి పరిహార ప్రాంతంలో కొట్టుకుపోయిన వరి పంట, ఇసుక మేటలు నేలకోత గురైన పంట వరి పంటల సర్వే చేస్తున్నారు కావున ఆయా గ్రామాల రైతులు వ్యవసాయ విస్తరణాధికారులచే సర్వే చేయించుకోవాలని సూచించారు అదేవిధంగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో వివిధ పంటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తల మీద సలహాలు సూచనలు ఇచ్చారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ విస్తరణ అధికారులు ముజాహిద్,ప్రవీణ్, కళ్యాణి, చందన, రవి, ఆయా గ్రామా రైతులు పాల్గొన్నారు.

ఇనుగుర్తి:



వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల కారణంగా దెబ్బతిన్న పత్తి, వరి పంటలను మహ బూబాబాద్ డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ అధికారి అజ్మీర శ్రీనివాసరావు ఆదివారం మండల కేంద్రంతో పాటు చిన్న ముప్పారం గ్రామాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వారం రోజులుగా కురుస్తున్న వర్షానికి నష్టపోయిన రైతులు వివరాలను మండల వ్యవసాయ అధికారికి సమాచారం అందించాలన్నారు. గ్రామాలలో వ్యవసాయ విస్తరణ అధికారిచే సర్వే చేయించుకోవాలని సూచించారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బి. మహేందర్ ఇనుగుర్తి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి భాస్కర్ పాల్గొన్నారు

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి



నవతెలంగాణ-గార్ల:

గత వారం రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పంటలు దెబ్బతిన్న రైతులకు ప్రభుత్వం అధిక మొత్తంలో నష్టపరిహారం చెల్లించాలని మాజీ ఎంపీపీ మాళోత్ వెంకట్ లాల్ ఆదివారం ఒక ప్రకటనలో కోరారు. భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాలలో వరి, మిరప, ప్రత్తి తదితర పంటలు వరదనీటి తో మునిగి పోయాయని ఆవేదన వెలిబుచ్చారు.ముఖ్యంగా మండలం లో సుమారు గా 5 వేల ఎకరాల కు పైగా సాగు చేసిన మిర్చి పంటలు దెబ్బతినడం వలన దాదాపుగా ఎకరానికి యాభై వేల రూపాయల వరకు రైతు లకు నష్టం వాటిల్లుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి, రాష్ట్ర మంత్రులు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.

భారీ వర్షాలకు ఇల్లు నేలమట్టం

ప్రభుత్వమే ఆదుకోవాలి

బాధితుడు గుండా రాజేందర్

నవతెలంగాణ-నెల్లికుదురు



మండల కేంద్రంలో శనివారం రాత్రి కురిసిన వర్షాలకు నా ఇల్లు నేలమట్టమయిందని దీంతో నా ప్రాణాపాయం తప్పి నిత్యవసర వస్తువులు పూర్తిస్థాయిలో నష్టం వాటిల్లిందని నన్ను ప్రభుత్వం, సంబంధిత అధికారులు తక్షణమే సహాయం ప్రకటించి నన్ను ఆదుకోవాలని బాధితుడు గుండా రాజేందర్ ఆదివారం కోరినట్లు తెలిపారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వారం రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో నాకు ఉండబడినటువంటి ఇల్లు పూర్తిగా నాని కూలిపోయిందని అందులో ఉండబడినటువంటి నిత్యవసర వస్తువులు, బియ్యం, పప్పులు మొత్తం తడిసి ముద్దయి పూర్తిస్థాయిలో నష్టపోయానని ఇప్పుడు నేను ఉండడానికి ఇల్లు లేక రోడ్డు మీద పడ్డానని ఉండడానికి నివాసం లేక ఇబ్బందులకు గురవుతున్నానన్నారు. నేను నిరుపేద కుటుంబానికి చెందిన తనను ప్రభుత్వమే అధికారులు స్పందించి నాకు తక్షణ సహాయం కల్పించి ఇల్లు నిర్మించి ఇవ్వాలని బాధితుడు గుండా రాజేందర్ తెలిపారు.

గణేష్ విగ్రహ ఏర్పాటుకు మహ్మద్ అలీ విరాళం

నవతెలంగాణ-గూడూరు



మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో సర్వమత సమ్మేళనం వెల్లివిరిసింది. కులాలు, మతాలకతీతంగా తామంతా ఒక్కటేనని నిరూపిస్తూ వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా గణేష్ విగ్రహ ఏర్పాటుకు ఓ ముస్లిం విరాళం అందించాడు. గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని బ్రాహ్మణపల్లి గ్రామంలోని హనుమాన్ ఆలయంలో వినాయక విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. ఇందుకోసం గ్రామానికి చెందిన మహ్మద్ అలీ కూడా తనవంతుగా విరాళం అందించారు. ఈ నేపథ్యంలో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ ఆలయ పూజారి రాజు, బుడిగె సతీష్, యాకచారి, భూపతిశ్రీను, దొణికెల కుమారస్వామి, కారింగుల శ్రీను, పూనెం మునేందర్, వీరేందర్, మోటపోతుల రాజు, పెద్ద వీరస్వామి, పూనెం సాయి తదితరులు పాల్గొన్నారు.

వరద బాధితులకు నిత్యవసర సరుకులు పంపిణీ..



ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీనాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయినటువంటి ప్రజలను ఆదుకోవాలని మంత్రులు శ్రీధర్ బాబు, తుమ్మల నాగేశ్వరరావు సుదీర్ఘ చర్చలు నిర్వహించి స్వచ్ఛంద సంస్థల ద్వారా మహబూబాబాద్ నియోజకవర్గానికి నిత్యవసర వరుకులను పంపిణీ చేసే విధంగా కృషి చేసినట్లు మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీనాయక్ తెలిపారు. ఆదివారం హైదరాబాదులో సచివాలయంలో మంత్రులతో చర్చలు నిర్వహించగా అంగీకరించినట్లు తెలిపారు. నియోజకవర్గంలో భారీ వర్షాల నష్టపోయినటువంటి ప్రజలను ఆదుకోవాలని గత రెండు రోజుల నుండి మంత్రివర్గ సభ్యులతో అలాగే స్వచ్ఛంద సంస్థలతో సుదీర్ఘ చర్చలు నిర్వహించి నియోజకవర్గానికి నిత్యవసర సరుకులను పంపిణీ చేసే విధంగా ప్రత్యేక శ్రద్ధతో వారిని ఆదుకునే విధంగా నిత్యవసర సరుకులను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. సహకరించిన మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తుమ్మల నాగేశ్వరరావులకు ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా కోదండరాంరెడ్డికి, స్వచ్ఛంద సంస్థలు, ఎన్‌జీవోస్ సంస్థల వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. మంత్రి తుమ్మల సూచన మేరకు ఐ.టి శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో హైదరాబాద్ సాఫ్ట్ వేర్ ఎంటర్ ప్రైజెస్ అసోసియేషన్ వారు మున్నేరు వరద బాధితులకు రూ.3 కోట్ల విలువైన పదివేల కిట్లు నిత్యవసర సరుకుల కిట్లు వాహనంలో లోడింగ్ చేసి మానుకోటకు పంపించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు జెన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ ఉమా మురళి నాయక్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవ పెద్ది రమేష్ చందర్ రెడ్డిలు పాల్గొన్నారు.

పంట నష్ట సర్వేలో ఏఈఓ ల నిర్లక్ష్యం..

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు నంబూరి మధు

నవతెలంగాణ-బయ్యారం:



అకాల వర్షం కారణంగా పంట నష్టపోయిన రైతుల పంటలను సర్వే చేయడంలో వ్యవసాయ విస్తరణ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పంట నష్ట సర్వే సమగ్రంగా చేపట్టడం లేదని సీపీఐ(ఎం) అనుబంధ సంస్థ తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నంబూరి మధు ఆరోపించారు. శనివారం మండలంలో పంట నష్టపోయిన పొలాలను ఆయన సందర్శించిన అనంతరం విలేకరులతో మాట్లాడుతూ..అకాల తుఫాన్ కారణంగా మండలంలో సాగు చేస్తున్న వరి, మొక్కజొన్న, పత్తి, మిర్చి పంటలు తీవ్రంగా దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన నష్టపోయిన రైతుల పంటలు సమగ్ర సర్వే నిర్వహించి నివేదిక పంపాలని ఆదేశించడంతో మండలంలో పంట నష్ట సర్వే వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ సర్వేలో వ్యవసాయ విస్తరణ అధికారులు పంట నష్టపోయిన పంటలను అంచనా వేయడంలో తీవ్రంగా జాప్యం, నిర్లక్ష్యం చేస్తున్నారని, పంట నష్టపోయిన రైతుల పంటల నివేదిక తీసుకోవడంలో పంట నష్టం అంతగా జరగలేదని, నష్టపరిహారం రాదని రైతులతో చెప్పడంతో రైతులు తీవ్ర ఆందోళన, ఆవేదనకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. పంట నష్ట సర్వే నిర్వహిస్తున్న మండల వ్యవసాయ విస్తరణ అధికారులు సమగ్రంగా పంట నష్ట సర్వే నిర్వహించాలని ఆయన అన్నారు.

మొక్కజొన్న పూర్తిగా నష్టపోయా : రైతు రాంబాబు

అకాల వర్షం కారణంగా చేతికి అందించిన మొక్కజొన్న పంట పూర్తిగా నష్టపోయాను. వర్షం కారణంగా మొక్కజొన్న అంతా రెండు మూడు రోజుల పాటు నీట మునిగి ఉండడంతో మొక్కజొన్న పంట పూర్తిగా పాడైపోయి మొక్కజొన్న కంకిలో నీరు నిలువ ఉండి పులిసిపోయి అంత పూర్తిగా నష్టపోయారని వాపోయారు. సర్వే నిర్వహిస్తున్న మండల వ్యవసాయ విస్తరణ అధికారులు పంట నష్ట సర్వేను సమగ్రంగా చేయడంలో అలసత్వం వహిస్తూ రైతులను గందరగోళ పరిస్థితికి నెట్టవేస్తున్నారని ఆరోపించారు. ఉన్నతాధికారులు స్పందించి పంట నష్ట సర్వే సమగ్రంగా నిర్వహించి నష్టపోయిన రైతులను ఆదుకోవాలని కోరారు.

నివేదిక రాగానే బాధితులకు నష్టపరిహారం అందిస్తాం

ఇంకా కొన్ని రోజులు అప్రమత్తంగా ఉండాలి..!

ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్


నవతెలంగాణ-మరిపెడ



భారీ వర్షాల వల్ల ప్రజలు ఇంకా కొన్ని రోజులు అప్రమత్తంగా ఉండాలని ముంపు గురైన వరద బాధితులకు తాత్కాలిక సహాయం క్రింద ఉప్పు, పప్పులు, బియ్యం దుస్తులు అందిస్తున్నామని, అధికారులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిన తర్వాత బాధితులకు నష్టపరిహారం అందించి ప్రభుత్వం బాధితులకు అండగా నిలుస్తుందని, ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ అన్నారు. ఆదివారం ఆయన మరిపెడ మండలంలోని సీతారాంతండా, ఉల్లేపల్లి గ్రామాన్ని సందర్శించారు. అనంతరం బాధిత 176 కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి తరపున అందించిన బియ్యం. నిత్యవసరాలను ఎమ్మెల్యే రామచంద్రనాయక్, జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథన్ కేకన్ లు బాధితులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత 2వ తేదీ నుండి చరిత్రలో కనివిని ఎరుగని రీతిలో నష్టం వాటిల్లిందని, వరద తీవ్రతతో నియోజకవర్గంలో చాలా గ్రామాలు నష్టపోయాయన్నారు. ప్రధానంగా రైతాంగం తీవ్రంగా నష్టపోయిందని అధికారులు వివరాలు నమోదు చేస్తున్నారన్నారని అనేక గ్రామాలు నీట మునిగాయని, నియోజకవర్గంలోని ఎనిమిది గ్రామాలు తీవ్రంగా నష్టపోయినట్లు ఈ గ్రామాలలో కట్టు బట్టలు తప్ప వారికి ఏమీ మిగలలేదని వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం సాయశక్తుల కృషి చేస్తుందన్నారు. బాధితులు నష్టం తాలూక వివరాలను అధికారులకు తెలపాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉండాలన్నారు. అంతేగాక వర్షాలు తగ్గగానే వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశాలు ఉన్నాయని వాటి పట్ల ప్రజలు జాగ్రత్తగా ఉండాలని ఇప్పటికే అనేక గ్రామాలలో వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది హెల్త్ క్యాంపులు నిర్వహిస్తున్న పరిస్థితి ఉందన్నారు. ఆయన వెంట కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నూకల నరేష్ రెడ్డి, జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మరిపెడ మండల పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షుడు షేక్ తాజోద్దీన్, మాజీ సర్పంచ్ పానుగోత్ రామ్‌లాల్ , మాజీ ఎంపీటీసీ, పట్టణ నాయకులు గంధసిరి అంబరీష, మూడు మండలాల ఇన్‌ఛార్జ్‌లు కాలం రవీందర్ రెడ్డి, కాంగ్రెస్ మండల నాయకులు మెంచ్ అశోక్, గండి వీరభద్రం, ఐలమల్లు, మాజీ సర్పంచ్ మద్దోజు వెంకన్న, మద్దోజు మురళి, బొడ్డు వెంకన్న, శ్రీనివాస్, బిక్కు నాయక్, గుండ గాని సుందర్, బాబు, సోషల్ మీడియా నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ ఇస్లావత్ సుధాకర్ తదితరులు ఉన్నారు.

వైభవంగా గణేష్ మహారాజ ఉత్సవాలు..

నవతెలంగాణ-మరిపెడ



గణేష్ నవరాత్రి ఉత్స వాలలో భాగంగా మరిపెడ పట్టణ కేంద్రంలో ఆర్ఎస్ ప్లాజా గణేష్ ఉత్సవ కమిటీ, వినాయక విగ్రహ దాత రేసు సునీత, సత్తిరె డ్డి దంపతుల ఆధ్వర్యంలో నెల కొల్పిన గణనాథుడు అంగరంగ వైభవంగా కొలువుదీరాడు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు పట్టణ వ్యాపారస్తులు తదితరులు ఉన్నారు.

పోరాటాల గొంతుక మూగబోయింది

ఐద్వా పట్టణ అధ్యక్షురాలు సూర్ణపు సావిత్రమ్మ మృతి

సీపీఐ(ఎం) సీనియర్ నేత సోమన్నకు సతీ వియోగం

పార్టీ నేతలతోపాటు పలువురి ఘన నివాళి

నేడు మానుకోటలో అంత్యక్రియలు

నవతెలంగాణ-మహబూబాబాద్





అన్నా బాగున్నావా... అక్క ఎట్లున్నావ్.. తమ్మి కనిపిస్త లేవు.. చెల్లి ఏం చేస్తున్నావ్.. అన్నం తిన్నావా.. అందరూ బాగున్నారా.. పిల్లలు చదువుకుంటున్నారా.. అంటూ ఆప్యాయంగా పరికరించే ఆ గొంతు మూగపోయింది... అన్యాయానికి గురైన అతివలకి అండదండగా నిలిచే ఆ రూపం కనుమరుగవుతుంది.. పేదల పక్షపాతిగా అన్ని వర్గాల ప్రజలకు అండదండగా నాలుగు దశాబ్దాలుగా కమ్యూనిస్టు పోరాటాల మమేకమైన అయిన సుర్ణపు సావిత్రమ్మె ఇక లేరు. ఆమె రూపం ఇక కనిపించేదని తెలిసిన మహిళలు పట్టణ ప్రజలు బోరున విలపించారు. మహబూబాబాద్ జిల్లా కేంద్రమైనప్పటికీ పట్టణ ప్రజలందరికీ సురపరిచితురాలు పోరాటాలలో అగ్రస్థానంలో నిలిచే సావిత్రమ్మ గొంతు ఇక వినిపించదు అంటేనే సీపీఐ(ఎం) శ్రేణులు తల్లడిల్లుతున్నారు. పేదలకు భూ పంపిణీ, గుడిసెల పోరాటంలో నేనున్నా అంటూ రాత్రి పగలు వెన్నంటే నిలిచిన సావిత్రమ్మ ఇక లేరనే విషయాన్ని పట్టణ ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారు. మానుకోట పట్టణ రాజకీయాల్లో ఐదు దశాబ్దాలుగా అహర్నిశలు కషి చేస్తున్న సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్ లీడర్ సుర్ణపు సోమయ్య సతీమణి సువర్ణపు సావిత్రమ్మ(54) అకాల మరణం చెందారు. నాలుగు దశాబ్దాలుగా సీపీఐ(ఎం) పోరాటాలలో, మహిళా సంఘం పోరాటాలలో ఆమె అగ్రస్థానంలో నిలిచారు. ఆమె మతి పట్ల సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి నాగయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్, ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్, జిల్లా నాయకులు ఘనంగా నివాళి అర్పించారు. సోమన్న ఇంటికి వెళ్లి సావిత్రమ్మ మతదేహం పై ఎర్రజెండా కప్పి పూల మాలలు వేసి జీ నాగయ్య, సాదుల శ్రీనివాస్ నివాళి అర్పించారు. అలాగే ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు, మాజీ ఎంపీ మాలోతు కవిత, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి, జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు నివాళు లర్పించారు.

అనారోగ్యంతో మృతి

ఎప్పుడు ఉల్లాసంగా ఉత్సాహంగా ఉషారుగా చురుకుగా కనిపించే సావిత్రమ్మ అనారోగ్యంతో మతి చెందిందంటే ప్రజలు నమ్మలేకపోతున్నారు. ఎప్పుడు ఆమెకు జ్వరం వచ్చిన దాఖలాలు కూడా లేవు. ఈనెల 4న సావిత్రమ్మ సమీప బంధువు విజయ్ ప్రమాదవశాత్తు యాక్సిడెంట్ లో మతి చెందారు. విజయ్ మరణ వార్త విని తల్లడిల్లిపోయి విజయ ఇంటికి వెళ్లి కుప్పకూలిపోయింది. ఆమెను వెంటనే మహబూబాబాద్ లోని తేజస్విని నర్సింగ్ హోమ్‌కు తరలించగా అక్కడి నుంచి ధరణి హాస్పిటల్‌కు తరలించారు. అక్కడ ఆమెకు బ్రెయిన్ స్ట్రోక్ వచ్చినట్లుగా వైద్యులు నిర్ధారించారు. వెంటనే హైదరాబాదులోని అపోలో ఆసుపత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ ఆదివారం ఉదయం నాలుగున్నర గంటలకు తుది శ్వాస విడిచారు.

నేడు మానుకోటలో అంత్యక్రియలు

మహబూబాబాద్ సీపీఐ(ఎం) అనుబంధం ఐద్వా పట్టణ అధ్యక్షురాలు సుర్ణపు సావిత్రమ్మ అంత్యక్రియలు నేడు సోమవారం మహబూబాబాద్‌లో నిర్వహించనున్నారు. ఆమె స్వగహం నుంచి నంది నగర్ వరకు అంతిమయాత్ర నిర్వహించనున్నారు. అంతిమయాత్రలో పార్టీ, పార్టీ అనుబంద సంఘాల నాయకులు పాల్గొననున్నారు. రాష్ట్ర, జిల్లా నాయకత్వం అంతిమయాత్రలో పాల్గొననుంది.

కుటుంబ నేపథ్యం...

మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం ఎడిజర్ల గ్రామానికి చెందిన రామచంద్రయ్య రంగమ్మ దంపతుల కూతురు అయిన సావిత్రమ్మను 1985లో మహబూబాబాద్ చెందిన సుర్ణపు సోమయ్య కు ఇచ్చి వివాహం చేశారు అప్పటికే సువర్ణపు సోమయ్య కమ్యూనిస్టు పోరాటాల్లో ఉన్నారు. వివాహం అయిన నాటి నుండే సోమయ్య సావిత్రమ్మ దంపతులు అన్యోన్యంగా జీవించారు. సోమయ్య ప్రజా ఉద్యమాలలో ఉండగా సావిత్రమ్మ కూడా అదే బాటలో నడిచారు వారికి ముగ్గురు సంతానం ఉన్నారు. కొడుకు శ్రావణ్ కూతుళ్లు స్వప్న స్వరాజ్యం ఉన్నారు. వారందరికీ వివాహం జరిగింది. దళిత సామాజిక వర్గానికి చెందిన సావిత్రమ్మ కుటుంబం అన్ని వర్గాల ప్రజలతో మమేకమై జీవించేవారు. ఆ కుటుంబం భార్యాభర్తలు మానుకోట ప్రజలకు ఆదర్శంగా నిలిచారు.

కదిలి వచ్చిన మానుకోట ప్రజలు

సీపీఐ(ఎం) అనుబంధ పట్టణ ఐద్వా పట్టణ అధ్యక్షురాలు సువర్ణపు సావిత్రమ్మ మతి జిల్లా ప్రజలను, ముఖ్యంగా మానుకోటవాసులను తీవ్రంగా కలచి వేసింది. హైదరాబాద్ నుంచి మానుకోటకు సావిత్రమ్మ భౌతిక దేహాన్ని మధ్యాహ్నం 3 గంటలకు మానుకోటకు తరలించారు. ప్రజల సందర్శనం సోమయ్య ఇంటి వద్ద పట్టణ ప్రజలు భారీగా తరలివచ్చారు. జిల్లా వ్యాప్తంగా పార్టీ నాయకులు, శ్రేణులు అనుబంధ సంఘాల నాయకులతోపాటు మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, బండి పుల్లయ్య, మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, వైస్ చైర్మన్ మారినేని వెంకన్న, కౌన్సిలర్ పద్మ సీతారాంనాయక్ నివాళులర్పించారు.

కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం

గుర్తూర్ లో పెరమాండ్ల పిచ్చమ్మ సంస్కరణ సభలో నాయకులు

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్



తెలంగాణ రాష్ట్రంలో ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనని సీపీఐ(ఎం) పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బొల్లం అశోక్ అన్నారు. ఆదివారం గుర్తూరు గ్రామంలో గ్రామ కార్యదర్శి గుడ్డేటి సాయి మల్లు అధ్యక్షతన పెరుమాండ్ల పిచ్చమ్మ వర్ధంతి సభ జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా బొల్లం అశోక్ హాజరై మాట్లాడుతూ జీవితకాలం కమ్యూనిస్టు పార్టీ ఉద్యమంలో బ్రతికిన అమర జీవీ కామ్రేడ్ పెరుమాళ్ళ జగన్నాథం జీవిత భాగస్వామి కామ్రేడ్ పెరుమాళ్ళ పిచ్చమ్మ, జగన్నాథంకు అండగా నిలిచిన కామ్రేడ్ పిచ్చమ్మ నేటికీ ఎర్రజెండా ముద్దు బిడ్డగా నిలిచారన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) తొర్రూర్ మండల కార్యదర్శి ఎండి. యాకూబ్, సోమిరెడ్డి మార్క, సాంబయ్య ఉమ్మగాని యాకయ్య , జగన్నాథం శిష్యులు రాంనర్సయ్య, గుడ్డేటి మల్లయ్య, మాజీ ఎంపీటీసీ పెరమాల గుట్టయ్య, సీపీఐ(ఎం) నెల్లికుదురు మండల నాయకులు ఇసంపల్లి సైదులు, మార్క సుధాకర్, సోమయ్య, చామకూరి ఐలయ్య, దొమ్మటి సోమయ్య, బొల్లం మమత, వారి కుటుంబ సభ్యులు పెరమండ్ల మధుబాబు, తిలక్ బాబు, లెనిన్ బాబు, పుష్పలత, సరోజన తదితరులు పాల్గొన్నారు

రిటైర్డ్ ఎంఈఓ నల్ల లింగయ్యకు సీపీఐ(ఎం)నివాళి

నవతెలంగాణ-మహబూబాబాద్



గత మూడు సంవత్సరాలుగా అనారోగ్య సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న మహబూ బాబాద్ మాజీ ఎంఈఓ నల్ల లింగయ్య మృతి చెందగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు జి.నాగయ్య, జిల్లా కార్యదర్శి సాధుల శ్రీనివాస్, నాయకులు అలువాల వీరయ్య, ఆకుల రాజు గునిగంటి రాజన్న, డి.రామ్మూర్తిలు ఘన ంగా నివాళులర్పించారు. ఆదివారం మహ బూ బాబాద్ హస్తినాపురంలో నల్ల లింగయ్య ఇంటికి వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను ఓదార్చారు. కురవి మండలం రాజోలు గ్రామానికి చెందిన నల్ల లింగయ్య మహ బూబాబాద్‌లో స్థిరపడ్డారు. జిల్లా కేంద్రంలోని హస్తినాపురం కాలనీలో నివాసం ఉంటున్నారు. ఐదు ఆరు సంవత్సరాల క్రితం పదవీ విరమణ పొందారు. కరోనా బారిన పడిన లింగయ్య తీవ్ర అనారోగ్యంతో కొట్టుమిట్టాడుతున్నారు. ఆయనకు ఇద్దరు కుమారులుండగా హైదరా బాదులో కుమారుల వద్ద ఉంటున్నారు అనా రోగ్యంతో ఉండగా కొండాపూర్ కిమ్స్ హాస్పిటల్ కి తరలించగా మృతి చెందినట్లు వెద్యులు తెలిపారు. నల్ల లింగయ్యకు భార్య ఇద్దరు కుమా రులు నల్ల పవన్, నల్ల ముఖేష్‌లు ఉన్నారు.

మాజీ ఎమ్మెల్యే చల్లా జన్మదిన వేడుకలు

వరదబాధితులకు నిత్య అవసర సరుకులు పంపిణీ

నవతెలంగాణ-గీసుగొండ

మండలంలోని కోనయమాకుల వద్ద గల పీడీఆర్ ఫంక్షన్ హాల్లో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి జన్మదిన వేడుకలు మండల బీఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చల్లా పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదానం చేశారు. తదుపరి చల్లా యువసేన వెల్ఫర్ అసోసియేషన్ తరపున ఖమ్మం జిల్లా అకేరు వాగు ఏటి



తండాలో ఇటీవల కురిసిన బారి వర్షానికి తినడానికి తిండి లేక ఇబ్బంది పడుతున్న వరదబాధితులకు నిత్య అవసర సరుకులు మండల చల్లా యువసేన తరపున పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పోలీసు ధర్మారావు,మండల యూత్ అధ్యక్షులు సిరిసే శ్రీకాంత్,చల్లా వేణు,బోడ కుంట్ల ప్రకాష్,గోలి రాజయ్య కొల్పుల కట్టయ్య ముంత రాజయ్య,రఘుపతి రెడ్డి, జైపాల్ రెడ్డి, అడ్డాల భీమా రావు,కోట ప్రమోద్,సల్ల రాజు,చల్లా యువసేన అధ్యక్షుడు మంద రాజేందర్, ఉపాధ్యక్షులు మున్నా అజార్, కోశాధికారి గోనే నాగరాజు, సంయుక్త కార్యదర్శి ఐలోని అభిషేక్, కార్యవర్గ సభ్యులు కుక్కమూడి ప్రవీణ్, కుక్కమూడి రాము,కోల అనిల్ తదితరులు పాల్గొన్నారు.

మహేష్‌కుమార్‌గౌడ్ ఎన్నిక పట్ల హర్షం

నవతెలంగాణ-కాశిబుగ్గ

తెలంగాణ రాష్ట్ర నూతన పీసీసీ అధ్యక్షునిగా బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ ఎన్నిక కావడం పట్ల కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా సీనియర్ నాయకుడు జన్ను అరుణాకర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం పైడిపల్లిలో ఆయన మాట్లా డుతూ పార్టీ బలోపేతానికి అంకితభావంతో పనిచేసే వారికి సముచిత స్థానం దక్కు తుంద నడానికి మహేష్ కుమార్‌కు పదవి దక్కడమే నిదర్శనమన్నారు. మహేష్ నియామకం ద్వారా జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు సముచిత న్యాయం



దక్కిందన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునకార్గే, అగ్రనేతలు సోనియా, రాహుల్, సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు, తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు.

మృతురాలి కుటుంబానికి బియ్యం పంపిణీ

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 15వ డివిజన్ పరిధిలోని మొగిలిచర్లలో ఇటీవల మతి చెందిన మల్లికాంబ కుటుంబాన్ని శనివారం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కొండేటి కొమురారెడ్డి, ఎలగొండ ప్రవీణ్‌లు పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు. అనంతరం బియ్యం అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు



తిరుపతి, మద్దెల కనకయ్య, కొత్తపల్లి రమణ, పుచ్చ క్రాంతి, అల్లం సూరయ్య బెజ్జల వీరన్న, బందెల రాజు, దిలీప్, రంజిత్, రాజు, నవీన్, మనోజ్ పాల్గొన్నారు.

చెన్నారావుపేట ఎస్సైని కలిసిన జన్ను రమేష్

నవతెలంగాణ-చెన్నారావుపేట

చెన్నారావుపేట పోలీస్‌స్టేషన్‌లో ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన రాజేష్‌రెడ్డిని ఆదివారం సీపీఐ(యు) మండల కార్యదర్శి, విద్యార్థి సంఘం వరంగల్ జిల్లా కార్యదర్శి జన్ను రమేష్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ ఎస్సైతో మండలంలోని పలు సమస్యలపై చర్చించారు. కార్యక్రమంలో రాజు పాల్గొన్నారు.



మున్నేరు వాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి

ఎంసీపీఐ(యూ) డిమాండ్

నవతెలంగాణ-చెన్నారావుపేట

మండల కేంద్రానికి శివారులో ప్రవహిస్తున్న మున్నేరువాగుపై, పాపయ్యపేట గ్రామ శివారులో సుద్దరేవుల చెక్ డ్యాం దగ్గర బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఎంసీపీఐ(యూ) డిమాండ్ చేసింది. ఈ సందర్భంగా యూపీఎస్ఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కన్నం వెంకన్న మాట్లాడుతూ పాపయ్యపేట గ్రామ శివారులో బ్రిడ్జి నిర్మాణం లేక రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అసంపూర్తిగా వదిలేసిన ఈ ప్రాజెక్టు పనులను మళ్లీ వెంటనే చేపట్టి ప్రాజెక్టులో నిల్వ ఉన్న నీటిని తూముల ద్వారా



విడిచిపెట్టి కాలువల ద్వారా ఆయకట్టు రైతులకు నీరును అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు ఇప్పటికైనా రైతుల కష్టాన్ని గుర్తించి తక్షణమే సుద్ద రేవుల ప్రాజెక్టుపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దీంతో పాటు పాత ముగ్ధంపురం శివారులోనిలో లెవెల్ పై హై లెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల పార్టీ కార్యదర్శి జన్ను రమేష్, మండల కమిటీ సభ్యులు ముర్రి శ్రీనివాస్, మెతుకు పెళ్లి రాజిరెడ్డి, ఏఐఎఫ్టీఎస్ జిల్లా కమిటీ సభ్యులు పేరుక వంశీ బానోతు వీరా సింగ్, దసురు రవి తదితరులు పాల్గొన్నారు.

టీఎంఎస్‌ఎంకే జిల్లా అధ్యక్షుడిగా శ్రీనివాస్

నవతెలంగాణ-పర్వతగిరి

హైదరాబాద్ బర్కత్‌పుర సామాజిక భవన్‌లో ఆదివారం జరిగిన ఉమ్మడి వరంగల్ జిల్లా తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇన్చార్జిగా సూరారపు నిరంజన్‌ను,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులుగా పర్వతగిరి మండలంలోని ఏనుగల్ గ్రామానికి చెందిన మాంకాల శ్రీనివాస్‌ను నియమించారు. అదే గ్రామానికి చెందిన మాసాని భాస్కర్‌ను ఉమ్మడి వరంగల్



జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రాష్ట్ర చైర్మన్ పోకల కిరణ్‌ను నియమించారు. ఈ సందర్భంగా పోకల కిరణ్ మాట్లాడుతూ తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమిని పల్లెపల్లెలో పటిష్ఠపరిచి మాదిగల ఆత్మగౌరమే పునాదిగా రాజ్యాధికారం మా జన్మ హక్కు అంటూ నినదిస్తూ మాదిగల రాజ్యాధికారం లక్ష్యంగా మానసికంగా త్యాగాలకు సిద్ధపడి ప్రతి గ్రామంలో పట్టణంలో తెలంగాణ మాదిగ సంఘాల మహాకూటమి వివిధ విభాగాల కమిటీలను నిర్మాణం చేయాలని తెలిపారు.ఈ సందర్భంగా ఎన్నికైన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు.

పర్యాటకులు అప్రమత్తంగా ఉండాలి

-ఎస్‌సి హెచ్ రఘుపతి

నవతెలంగాణ-ఖానాపురం

పాకాల సరస్సులు సందర్శించే పర్యా టకులు అప్ర మత్తంగా ఉండాలని, గత వారం రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో పాకాల సరస్సు 2ఫీట్ల పై నుంచి అలుగు పోస్తుందని ఎస్‌సి హెచ్ రఘుపతి అన్నారు. కాగా పాకాల అందాలను వీక్షించేందుకు అధిక సంఖ్యలో పర్యా టకులు వస్తు న్నారని, పర్యా టకులు సాహసం చేసి అలుగు ప్రాంతానికి వెళ్లి ప్రమాదానికి గురి కావద్దని హెచ్చరించారు. పర్యాటకుల పరిశీలనకై అలుగు వద్ద పోలీస్



సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు వారు పేర్కొన్నారు. పర్యాటకులు అప్రమత్తంగా ఉండి అధికారులకు సహకరించాలని వారు కోరారు.

చల్వాయిలో సీఎంఆర్ఎఫ్ చెక్ అందజేత

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలం లోని చల్వాయి గ్రామంలో ఆదివారం ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ ఆధ్వర్యంలో సిఎం ఆర్ఎఫ్ చెక్ పంపిణీ చేశారు. చల్వాయి గ్రామానికి చెందిన ఎండీ షరీఫ్‌కు ఏడాది క్రితం రోడ్డు ప్రమాదం జరిగి హాస్పటల్లో చికిత్స పొందారు. దానికి వారు సొంత ఖర్చు పెట్టుకొని వైద్యం చేయించుకున్నారు. ఆ వైద్య ఖర్చులను అంతకు ముందున్న బీఆర్ఎస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపగా రూ.18వేల చెక్కును విడుదల



చేశారు. ముఖ్యమంత్రి సహాయనిధికి అప్లై చేసుకున్న వారి చెక్కులను పెండింగ్లో ఉండగా చొరవ తీసుకొని వారికి అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లకావత్ నర్సింగ్‌నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు నాం పూర్ణచందర్ మండల అధికారి ప్రతినిధి బురెడ్డి మధు, బొల్లం ప్రసాద్, మండల ఉపాధ్యక్షుడు చుక్కగట్టయ్య, సీనియర్ నాయకులు రేండ్ల శ్రీను, బైకని ఓదెలు, కొండ రమేష్, కొంపల్లి కష్టారెడ్డి, గోదా కనకయ్య, బొడిగే రఘు, గజ్జెల రంజిత్, కుమ్మరి వెంకన్న, ఎర్రమల్లె శ్యామ్, ఇర్పా విజయ, రాస్తమల్ల సమ్మయ్య, వాడి అశోక్, తదితరులు పాల్గొన్నారు.

అన్నారం చిన్న దర్గాల్లో దోపిడీపై పట్టింపేదీ ?

అంతులేని దోపిడీతో సందర్శకుల విస్మయం

ప్రైవేటు వ్యక్తులను ఏర్పాటు చేసి బలవంతపు వసూళ్లు

పట్టించుకోని సంబంధిత వక్ఫ్ బోర్డు అధికారులు

దోపిడీపై పట్టించుకోకపోవడంలో అంతర్యమేమిటో..!?

నవతెలంగాణ-పర్వతగిరి

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని అన్నారం షరీఫ్ దర్గాలో యాకూబ్ షావాలీబాబా దర్శనార్థం వచ్చే భక్తులను నిలువు దోపిడీకి గురి చేస్తున్నారు. అన్నారం షరీఫ్ లో యాకూబ్ బాబా దర్గాతో పాటు మరో ఐదు చిన్న దర్గాలు ఉన్నాయి. అందులో గౌస్ పాక్, మహబూబీ మా, గుంశవాలి, బోలేషావలీ దర్గాలు ఉన్నాయి. ఇందులో యాకూబ్‌బాబా దర్గా ప్రతిఏటా వక్ఫ్ బోర్డు అధికారులు టెండర్ ద్వారా కాంట్రాక్టర్‌కు అప్పచెబుతారు. ప్రస్తుత సంవత్సరం యాకూబ్ బాబా దర్గాను రూ. రెండు కోట్ల పైబడి టెండర్ ద్వారా ఓ కాంట్రాక్టర్ దక్కించుకున్నాడు. అయితే మిగతా చిన్న దర్గాలు మాత్రం ఇక్కడ ముజేవార్ల ఆధీనంలో ఉన్నాయి. 20ఏళ్ల క్రితం చిన్న దర్గాలను వక్ఫ్ బోర్డ్ అధికారులకు లంచాలు ఇచ్చి బురహనుద్దీన్ అనే వ్యక్తి పేరు మీద నాలుగు చిన్న దర్గాలను ధూప దీప నైవేద్యం కింద ఇక్కడి ముజేవార్లు రాయించుకున్నారు. బురహనుద్దీన్ అనే వ్యక్తి అన్నారంలో అసలే లేరని, ముజావర్లు మాత్రం లేని మనిషి పేరుతో చిన్నదర్గాలను రాయించుకుని ఇష్టారాజ్యంగా భక్తులను దోపిడీకి గురిచేస్తున్నారని స్థానికులు, సందర్శకుల నుంచి బహిరంగా ఆరోపణలు వినిపిస్తున్నాయి.

అయితే అన్నారం దర్గాలో ప్రత్యేక ప్రార్థనలు చేసుకునేందుకు వచ్చే సందర్శకుల నుంచి ఊహించలేని విధంగా దోపిడీకి పాల్పడుతున్నట్టు పలువురు సందర్శకులు ఆరోపిస్తున్నారు.



తాయత్తులు, ముడుపు కొబ్బరికాయల పేరు మీద సుమారు రూ.200నుంచి రూ.300 వరకు ముక్కుపిండి వసూలు చేయడంతో సందర్శకులు అన్నారంలో దోపిడీని భరించలేకపోతున్నామని విస్మయం వ్యక్తం చేస్తున్నారు. దీంతో పాటు హలాల్ గద్దె వద్ద సందర్శకులు తమ మొక్కులు తీర్చేందుకు యాటలు, కోళ్లను ఇక్కడకు తీసుకొస్తుంటారు. అయితే వాటిని హలాలు చేయాలంటే తై బజార్ రషీద్ తీసుకున్నప్పటికీ ముజేవార్లు యాటకు 100, కోడికి 50 చొప్పున వసూలు చేస్తున్నారు.

వాహన పూజల వద్ద అధిక వసూళ్లు

సందర్శకులు కొత్తగా కొనుక్కున్న వివిధ వాహనాలను ఇక్కడ పూజలు చేసుకునేందుకు తెచ్చుకుంటారు. ఈ క్రమంలో లారీలు, ట్రాక్టర్లు, కార్లు, జీపులు, టూవీలర్లకు పూజలు చేసుకోవాలంటే దర్గా కాంట్రాక్టర్‌కు టికెట్ రేటు చెల్లించినప్పటికీ... ముజేవార్లకు ముడుపులు చెల్లించాల్సిందే... లేకపోతే వాళ్లు వదిలి పెట్టేది లేదు. పెద్ద వాహనాలకు 1000 రూపాయలు, చిన్న వాహనాలకు 500లకు తక్కువ తీసుకోకుండా వదిలి పెట్టడంలేదు. వాహనాల పూజకు కావాల్సిన సామాగ్రిని సైతం తమ వద్దే కొనాలని ఒత్తిడి చేయడం గమనార్హం. సందర్శకులు తమ మొక్కులను అప్పజెప్పేందుకు పాతియా చెల్లిస్తుంటారు. పాతియా మొక్కు చెల్లించాలంటే ముజేవార్లు అడిగినంత భక్తులు చెల్లించాల్సిందే.

వక్ఫ్ బోర్డు నుంచి జీతాలు చెల్లిస్తున్నప్పటికీ దోపిడీ

అన్నారంలో యాకూబ్ బాబా దర్గాతో పాటు చిన్నదర్గాలలో పూజలు నిర్వహించేందుకు ముజేవార్లకు వక్ఫ్ బోర్డు నుండి అధికారులు జీతాలు చెల్లిస్తున్నారు. జీతాలతో పాటు దర్గాకు వచ్చే సందర్శకులకు ఉచితంగా పూజలు చేయాల్సి



ఉండగా... భక్తుల నుంచి ఇష్టారాజ్యాంగ వసూలు నిర్వహిస్తున్నారు. ఇదంతా జరుగుతున్న వక్ఫ్ బోర్డు అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపిస్తున్నారు. చిన్న దర్గాలకు వచ్చే భక్తులకు ముజేవార్లు ధూప దీప నైవేద్యం నిర్వహించుకుంటూ భక్తులు వేసే కానుకలు తీసుకోవాల్సి ఉంది. అలా కాకుండా ముజేవార్లు ఒక్కో దర్గాలో పెద్దపెద్ద హుండీలు ఏర్పాటు చేసి, ప్రైవేటు వ్యక్తులను హుండీల వద్ద నిలబెట్టి భక్తుల వద్ద బలవంత వసూళ్లు నిర్వహిస్తున్నారు. అంతేకాక కందూర్లు నిర్వహించిన వారి వద్ద అధిక మొత్తంలో డబ్బులు డిమాండ్ చేస్తూ హుండీలో డబ్బులు వేయకపోతే .. భక్తులు తెచ్చుకున్న ఫాతియా బేసన్లు, పల్లెములను లాక్కుని ఇబ్బందులకు గురి చేస్తు న్నారని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. నిబంధనలకు విరుద్ధంగా ముజేవార్లు వ్యవహరి స్తున్నప్పటికీ వక్ఫ్‌బోర్డు అధికారులు చోద్యం చూస్తుండటంలో ఆంతర్యమేమిటనీ పలు గ్రామాల ప్రజలు, భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

బురహనుద్దీన్ వారసత్వమే ఇప్పటి ముజావర్లు : వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ రియాజ్

బురహనుద్దీన్ వారసత్వానికి చెందిన వారే ఇక్కడ ఉన్న ముజావర్లు అని వారి పేరు మీదనే పూజలు చేయడం ఆనవాయితీగా వస్తున్నదని తెలిపారు. ఏదీ ఏమైనా ఇక్కడి ముజావర్ల దోపిడీ పై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. అసలు ముజావర్లు ఎవరో తెలియాలని మండల ప్రజలు,స్థానికులు కోరుతున్నారు.



మూఢనమ్మకాల నిర్మూలనకు కృషి చేయాలి

నవతెలంగాణ-ఏటూరు నాగారం (ఐటీడీఏ)

మూఢనమ్మకాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ విధిగా కృషి చేయాలని జన విజ్ఞాన వేదిక పిలుపునిచ్చింది. జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా మహాసభలు ఏటూరునాగారంలోని గిరిజన బాలికల గురుకుల జూనియర్ కళాశాలలో ఆదివారం జరిగాయి. ఈ సమావేశంలో ఇటీవల జరిగిన మేడారం, తాడ్వాయి అడవుల మహా ప్రళయం గురించి ప్రధాన వక్తగా విచ్చేసిన రిటైర్డ్ డీఎఫ్ఓ పురుషోత్తం విద్యార్థులకు శాస్త్రీయంగా అవగాహన కల్పించారు. నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. జన విజ్ఞాన వేదిక ములుగు జిల్లా కమిటీ గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ కలకొట్ల నరేష్‌రెడ్డి, డాక్టర్



చంద్రశేఖర్, అధ్యక్షులుగా కొయ్యడ మల్లయ్య, ఉపాధ్యక్షులుగా జనగాం బాబురావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డి శ్రీనివాస్, అనుబంధ విభాగలైన ఆరోగ్యం విభాగం మునిగాలా రాకేష్, సామాజిక న్యాయ విభాగం కె. నరేష్, మహిళా సమతా విభాగం యమున, చెకుముకి కన్వీనర్ పీ. నాగరాజు, మీడియా ఇంచార్జ్ గంపల. శివను ఎన్నికల పరిశీలకులు కె.బి.ధర్మ ప్రకాష్ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కొయ్యడ మల్లయ్య, ప్రధాన కార్యదర్శి గడ్డి శ్రీనివాస్ ఎన్నికల అనంతరం మాట్లాడుతూ వారి ఎన్నిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ప్రజలలో శాస్త్రీయ దృక్పథం పెంచి మూఢ నమ్మకాల పట్ల అవగాహనా కల్పిస్తామని, రాష్ట్ర కమిటీకి, సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ఇంచార్జి ప్రిన్సిపాల్, జన విజ్ఞాన వేదిక సీనియర్ నాయకులు ఐ. నాగేశ్వర్‌రావు, రేలా విజయ్, వివిధ సంఘాల నాయకులు పోడెం సమ్మయ్య, వాసుదేవ రెడ్డి, నర్సింహ, శివ, కిరణ్, ఇంతియాజ్ పాల్గొన్నారు.

నాగులమ్మ ఆలయంలో పొట్ట పండగ

ఘనంగా నిర్వహించిన ఆదివాసీ పూజారులు, వడ్డెలు

అలరించిన ఆదివాసీ నత్యాలు

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని వాగొడ్డుగూడెం గ్రామ పంచాయతీ పరిధి లక్ష్మీనర్సాపూర్ గ్రామంలో గల గిరిజన దైవం నాగులమ్మ ఆలయంలో ఆదివాసి సాంప్రదాయాల ప్రకారం ఆదివారం కొత్తల పండగ (పొట్ట పండగ)ను ప్రధాన పూజారి బాడిషా రామకృష్ణ స్వామి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం పుబ్బాకార్తిలో ఈ పండగను నిర్వహించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా గిరిజనులు ఆదివారం అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చి వారి సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ కొత్తల పండుగను అంగరంగ వైభవంగా జరిపించారు. కొత్తల పండగలో భాగంగా ఆదివాసి వడ్డెలు, పూజారులు నాగులమ్మ అమ్మవారి గద్దెలను, అడారాలను శుద్ధి చేసి, పసుపు కుంకుమలతో అలంకరించారు. సామలు, కొర్రలు, మొక్కజొన్నలతో వండిన ప్రసాదాలను ఆర్తి బిడ్డల డోలు వాయిద్యాల నడుమ నాగులమ్మ ఆలయ ప్రధాన పూజారి బాడిశ రామ కృష్ణ స్వామి ఇంటి నుండి తీసుకు వచ్చారు. నాగులమ్మ ఏల్పుల జెండాలతో తీసుకు వచ్చిన నైవేద్యాన్ని ఆలయంలోని అమ్మవారికి సమర్పించారు. కొత్తగా పండిన కూరగాయలను అమ్మవారి గద్దెపై పెట్టి పూజలు నిర్వహించారు. కొత్తల పండగలో ముఖ్యమైన ఘట్టం యెన్ను కట్టడం. యెన్ను కట్టడంలో భాగంగా పొట్ట దశలో ఉన్న వరి, మొక్కజొన్న,సామలు, కొర్రలు మొక్కజొన్న, గోంగూర వంటి వాటితో పాటుగా మద్ది, పాల మండలతో దండగా చేసి శ్రీ నాగులమ్మ గద్దె మీద ఉన్న స్తంభానికి,



ఆలయ ప్రాంగణంలో ఉన్న పగిడిద్దరాజు, ఘడికమారాజు, ఎర్రమ్మ, సమ్మక్క, సారలమ్మ గద్దెల మీద ప్రతిష్ఠించిన స్తంభాలకు పూజారులు, వడ్డెలు ప్రత్యేక పూజలు జరిపి యెన్ను కట్టారు. నాగులమ్మ అమ్మవారికి సంబంధించిన ఏల్పుల జెండాలతో డోలు వాయిద్యాల నడుమ పూజారులు జాగారం నిర్వహించారు. ఆదివాసీలు తమ పంటలు సమద్ధిగా పండాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుతూ నాగులమ్మ ఆలయంలో ఈ కొత్తల పండగను వైభవోపేతంగా జరుపుకున్నారు. కొత్తల పండగలో ఆదివాసీలు తమ సాంప్రదాయం ఉట్టి పడేలా వస్త్రధారణ కావించారు. తలపై కొమ్ము పాగాలు, బూర వాయిద్యాలతో కనువిందు చేస్తూ తమ సాంప్రదాయ నత్యాన్ని చేశారు. ఈ కొత్తల పండుగ వేడుకలను తిలకించేందుకు వందలాదిగా తరలి వచ్చిన యాత్రికులకు ఆదివాసీల సాంప్రదాయ నత్యం ఎంతగానో అలరించింది. ఈ కార్యక్రమంలో పూజారులు ,వడ్డెలు సోడి సత్యం, కుర్సం పుల్లయ్య, కోర్స శ్రీకాంత్, శివ, కుర్సం నాగ సాంబయ్య, తుర్స చిన్నబ్బాయి,కట్టం సమ్మక్క,సోడి శ్రీను కులపెద్దలు కుర్సం విష్ణుమూర్తి ,కోర్స సమ్మక్క, కోర్స ముసలయ్య, కుర్సం శ్రీను పాల్గొన్నారు.





మృతుల కుటుంబాలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-మంగపేట

మండలంలో రాష్ట్ర యువజన కాంగ్రెస్ సెక్రటరీ దనసరి సూర్య ఆదివారం పర్యటించారు. ఈ సందర్భంగా పలువురు మృతుల కుటుంబాలను పరామర్శించి వారికి ఆర్థికసాయం అందజేశారు. మంగపేట మండలంలోని పాలయిగూడెం గ్రామానికి చెందిన చుక్కల రమణమ్మ అనా రోగ్యంతో మృతి చెందగా దశదిన కర్మకు హాజరై రూ.5వేల ఆర్థిక సహాయంగా అందించారు. రాజుపేట గ్రామానికి చెందిన సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బోనుగు సాయన్న ఇటీవల అనారోగ్యం మృతి చెందగా వారి



నివాసంకు వెళ్లి అయన చిత్ర పటానికి పూల మాల వేసి నివాలులు అర్పించి వారి కుటుంబాన్ని పరామర్శించారు. నర్సంపేట సీఐ గన్‌మెన్‌గా పని చేస్తున్న మండలంలోని నిమ్మగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని చింతగుంట గ్రామానికి చెందిన కొముకం జగన్ ఇటీవల గుండెపోటుతో మరణించగా మృతుని కుటుంబాన్ని పరామర్శించి నివాళి అర్పించారు. అదే గ్రామనికి చెందిన బండ్ల ముత్యపు రావు దశదిన కర్మలకు హాజరై వారి చిత్రపటానికి పూలమాల వేసి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం సూర్య మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తను వారి కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి, జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్ బాబు, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్ష అభ్యర్థి ఇస్సార్ ఖాన్, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకష్ణ,జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, తదితరులు పాల్గొన్నారు.

గోదావరి నదిలో ఇసుక వెలికితీత జరగడం లేదు

టీజీ యండిసి ప్రాజెక్ట్ అధికారి అలువాల శ్రీకాంత్

నవతెలంగాణ-ములుగు

భారీ వర్షాల కారణంగా ప్రస్తుతం గోదావరి నదిలో ఇసుక వెలికితీత కార్యకలాపాలు జరగడం లేదని ములుగు టీజీఎండిసి ప్రాజెక్ట్ అధికారి అలువాల శ్రీకాంత్ తెలిపారు. ఆదివారం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ములుగు జిల్లాలో గోదావరి నదిలో ఇసుక వెలికితీత లేదా ఇసుక మైనింగ్ కార్యకలాపాలు జరగడం లేదని, కేవలం ఇసుక నిల్వల ప్రాంతం నుండి మాత్రమే ఆన్లైన్ ద్వారా ఇసుక కొనుగోలు బుకింగ్ చేసుకున్న వారికి ఇసుక పంపకాలు మాత్రమే జరుగుతున్నాయని, స్టాక్‌యార్డులలో ఎలాంటి లోడింగ్ ఛార్జీలు వసూలు చేయబడడం లేదని, లోడింగ్ కొరకు డబ్బులు ఇవ్వవద్దని లారీ యజమానులకు ఆయన ఆ ప్రకటనలో సూచించారు.

అంబేద్కర్ సంఘం పట్టణ అధ్యక్షుడిగా శ్రీనివాస్

నవతెలంగాణ-పర్వతగిరి

పర్వతగిరి మండల కేంద్రం అంబేద్కర్ సంఘం అధ్యక్షుడిగా పర్వతగిరికి చెందిన జిల్లా శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ మేరకు పర్వతగిరి జెడ్పీ ఎస్ ఎస్ పాఠశాలలో ఆదివారం నిర్వ హించిన ఎలక్షన్లలో బొట్ల సుధాకర్ పై 21 ఓట్ల మెజారిటీతో గెలిచారు. ఇద్దరి మధ్యలో ఉత్కంఠ భరితంగా పోటీ జరిగింది. ఈ క్రమంలో 141 ఓట్లు ఉండగా..జిల్లా శ్రీనివాస్ కు 77 ఓట్లు పోలు కాగా... సుధాకర్ కు 56 ఓట్లు పోలైనట్లు ప్రిసైడింగ్ ఆఫీసర్ చింతపట్ల సురేందర్ రావు ఎన్నికల అధికారులు మహంకాళి రామస్వామి, కత్తి భాస్కర్, సింగారపు రమేష్ వెల్లడించారు.



ఘనంగా పద్మశాలి పరపతి సంఘం వార్షికోత్సవం

నవతెలంగాణ-కాశిబుగ్గ

కాశిబుగ్గ పద్మానగర్ పద్మశాలి పరపతి సంఘం 23వ వార్షికోత్సవ సమావేశం ఆదివారం కేవీఎస్ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం గౌరవాధ్యక్షుడు, 20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేంద్రకుమార్ మాట్లాడుతూ పరపతి సంఘాల ద్వారా పద్మశాలీలు ఆర్థికంగా అభివద్ధి చెందాలన్నారు. అనంతరం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. సంఘం నూతన అధ్యక్షునిగా మామిడి ఈశ్వరయ్య,



కార్యనిర్వాహక అధ్యక్షునిగా కుసుమ సారంగపాణి కార్యదర్శిగా దూలం అనిల్‌కుమార్ కోశాధికారులుగా గడ్డం రమేష్ భరద్వాజ్, వడ్డేపల్లి శ్రీనివాస్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు కుసుమసాగర్, కూరపాటి మోహన్, మామిడి అశోక్‌లు తెలిపారు. అనంతరం పాత కమిటీని ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో గంజి సాంబయ్య, బైరి రఘుపతి, మూలక సురేష్, పిట్టల ఉపేందర్,తదితరులు పాల్గొన్నారు.

రామన్ కుమార్‌గౌడ్ ప్రథమ వర్ధంతి

నివాళులు అర్పించిన కల్లు గీత కార్మిక సంఘం నాయకులు

నవతెలంగాణ-ములుగు

జిల్లా కేంద్రంలోని పొగాకుల సునీల్ గౌడ్ కుమారుడు కీర్తి శేషులు రామన్ కుమార్‌గౌడ్ ప్రథమ వర్ధంతి కార్యక్రమానికి కల్లు గీత కార్మిక సంఘం నాయకులు హాజరై రామన్ కుమార్‌గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు గొల్ల పల్లి రాజేందర్



గౌడ్ మాట్లాడుతూ రామన్ మతి చెందడం చాలా బాధాకరం అని అన్నారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని ఓదార్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్, జిల్లా నాయకులు ముస్నిపల్లి కుమార్ గౌడ్, కునూరు అశోక్ గౌడ్, పైడి మల్ల అనిల్ కుమార్ గౌడ్, పైడిమల్ల రంజిత్ కుమార్ గౌడ్, బొమ్మగాని ప్రభాకర్ గౌడ్, పైడి మల్ల రాకేష్ గౌడ్, రాజు గౌడ్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణ కోసం బారీకేడ్ల ఏర్పాటు

నవతెలంగాణ -తాడ్వాయి

ఇటీవల తుఫాన్ కారణంగా మండలంలోని జలగలంచ వాగు వద్ద సైడు కొంత కోతకు గురి కావడంతో ప్రమాదాలు జరగవచ్చనే ముందస్తు చర్యల్లో భాగంగా ఆదివారం పస్రా సిఐ గద్ద రవీందర్, తాడ్వాయి ఎస్సై ననిగంటి శ్రీకాంత్ రెడ్డిలు స్వయంగా భారీకేడ్లను మోసుకొచ్చి, బార్కెట్లను ఏర్పాటు చేశారు. వర్షాల అనంతరం



మరమతులు జరుగుతాయని అన్నారు. వాహనదారులు గమనించాలి అని, అతివేగంగా ప్రయాణించరాదన్నారు. బారికెట్లు వేగం నియంత్రణకు దోహద పడతాయన్నారు. ప్రమాదాల నివారణకు ప్రజలు సహక రించాలని పేర్కొన్నారు. కార్య క్రమంలో సిఆర్పిఎఫ్ పోలీసులు తాడ్వాయి పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

వీఆర్వో, వీఆర్ఏ వ్యవస్థను పునరుద్ధరించాలి

దళితులపై అక్కస్సుతోటే వీఆర్వో వ్యవస్థ రద్దు

తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్

నవతెలంగాణ-మంగపేట

గ్రామ రెవెన్యూ వ్యవస్థలో కీలక పాత్ర పోషించిన విఆర్ఓ, వీఆర్ఏ వ్యవస్థను రాష్ట్ర ప్రభుత్వం పునరుద్ధరించాలని తెలంగాణ మాల మహానాడు ములుగు జిల్లా అధ్యక్షుడు రాజ మల్ల సుకుమార్ కోరారు.. ఆదివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. గత ప్రభుత్వం దళితులపై అక్కసుతోనే వీఆర్వో వీఆర్ఏ వ్యవస్థలను రద్దు చేసిందని అన్నారు. ప్రజలకు అందుబాటులో రెవెన్యూ సేవలు అందాలంటే ఇతర శాఖలలో సర్దుబాటు చేసిన వీఆర్వోలను తిరిగి రెవిన్యూ శాఖలో సర్దుబాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరాడు. గత ప్రభుత్వం ఆశాస్త్రీయ పద్ధతిలో వీఆర్వో వ్యవస్థను రద్దు చేసిందని ఆరోపించారు. వీఆర్వోలను రద్దు చేయడంతో గ్రామాలలో విపత్కర పరిస్థితులు ఏర్పడ్డాయని, ఖరీదైన ప్రభుత్వ భూములు అన్యాక్రాంతానికి గురవుతున్నాయని తెలిపారు. వీఆర్వోలు లేకపోవడం వలన సంక్షేమ పథకాల అమలులో అనేక అవకతవకలు చోటు చేసుకుంటున్నాయని పేర్కొన్నారు. గత ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 121 రద్దుచేసి ఇతర శాఖలలోకి బదిలీ అయిన వీఆర్వోలు అందరినీ రెవెన్యూ శాఖలోకి తీసుకోవాలని సుకుమార్ కోరారు.



టీపీసీసీ అధ్యక్షుడిని కలిసిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు

నవతెలంగాణ-తాడ్వాయి

తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ నూతన అధ్యక్షుడిగా బొమ్మ మహేష్‌కుమార్‌గౌడ్ ఎన్నికైన సందర్భంగా ములుగు జిల్లా తాడ్వాయి మండల కేంద్రానికి చెందిన, ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లు రమేష్ ముదిరాజ్ హైదరాబాదులో కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పి మార్యాదపూర్వకంగా కలిశారు. నూతన టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్‌గౌడ్‌తో ఉమ్మడి వరంగల్ జిల్లా, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ వ్యవహారాలపై చర్చించారు. ఆయన వెంట ఇల్లందు టౌన్ మాజీ ప్రెసిడెంట్ ఈశ్వర్ గౌడ్ ఉన్నారు.



'చల్లా'కు జన్మదిన శుభాకాంక్షలు

నవతెలంగాణ-పరకాల

పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికి పరకాల మండలం కామారెడ్డిపల్లికి చెందిన బీఆర్ఎస్ నాయకులు సీపతి రాజయ్య(కల్‌నాయక్), ఎక్కటి కర్ణాకర్‌రెడ్డి, రేణికుంట్ల కుమారస్వామి(ధర్మ), జన్ను కుమారస్వామి (జానీ), మామిడి జగన్, జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆదివారం హన్మకొండలోని చల్లా ధర్మారెడ్డి నివాసంలో ధర్మారెడ్డిని కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.



మట్టి విగ్రహాల పంపిణీ

నవతెలంగాణ-వరంగల్

వరంగల్ 12 డివిజన్ వీవర్స్ కాలనీలో మారుతీ అసోసియేషన్ అధ్యక్షులు బండారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మట్టి విగ్రహాల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 12 డివిజన్ కార్పొరేటర్ కావటి కవిత రాజుయాదవ్ పాల్గొని భక్తులకు విగ్రహాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని రక్షించడానికి మట్టి గణపతిని పూజించడం శ్రేయస్కరమని ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలు వాడడం వల్ల కాలుష్యం దెబ్బతినే ప్రమాదం ఉంద న్నారు. ఈ కార్యక్రమంలో 12వ డివిజన్ సీనియర్ నాయకులు కాశెట్టి వేణు , పోచమ్మ బోనాల కమిటీ అధ్యక్షులు కొంతం సంగీత్, కాలనీ నాయకులు, చత్రపతి శివాజీ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణలో విశ్వబ్రాహ్మణులు

నల్ల రేగడి మట్టితో వినాయక విగ్రహాల తయారీ

నవతెలంగాణ-శాయంపేట

తమ తాత ముత్తాతలు వంశపారంపర్యంగా నల్ల రేగడి మట్టితో తయారుచేసిన మట్టి వినాయక విగ్రహాల తయారీతో పర్యావరణ పరిరక్షణకు పాటుపడ్డారని, మేము సైతం అంటూ విశ్వబ్రాహ్మణులు మట్టి విగ్రహాలను తయారు చేస్తున్నారు. శాయంపేట గ్రామంలో గత 60 ఏళ్ల నుండి విశ్వబ్రాహ్మణ కులస్తులు నల్లగుంట చెరువులో నుండి తెచ్చిన నల్లరేగడి మట్టిలో బూడిద కలిపి చెక్క అచ్చులతో నూనె సహాయంతో వినాయక ప్రతిమలను తయారు చేస్తున్నారు. వంశపారంపర్యంగా వారి మనుమలు కూడా ప్రతి ఏడాది వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ మత్స్యగిరి స్వామి దేవాలయంలో వినాయక ప్రతిమలు తయారు చేస్తూ గ్రామస్తులకు విక్రయిస్తున్నారు. ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తో చేసిన విగ్రహాలతో పర్యావరణానికి ముప్పు కలుగుతుందని, అందుకే మట్టితో వినాయక ప్రతిమలు చేసి కేవలం 50 రూపాయలకే విగ్రహాన్ని విక్రయిస్తున్నట్లు తెలిపారు. తమ



సంతతి వరకు మాత్రమే వినాయక విగ్రహాల తయారీ ఉంటుందని, తర్వాతి తరం ఈ పనులు చేస్తారని నమ్మకం లేదని విశ్వబ్రాహ్మణులు వంగాల పరమేశ్వర్, జయప్రకాష్ తెలిపారు.

జోరుగా మట్టి విగ్రహాల విక్రయాలు

వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని కుమ్మరి కులస్తులు మట్టితో తయారుచేసిన వినాయక విగ్రహాలను శనివారం తై బజార్లో జోరుగా విక్రయాలు చేపట్టారు. గ్రామస్తులు కూడా మట్టి విగ్రహాలను కొనుగోలు చేయడంలో ఆసక్తి చూపారు.

32ఏళ్లుగా గ్రామంలో ఒకే వినాయక మండపం

ఆదర్శంగా నిలుస్తున్న సూరంపేట

నవతెలంగాణ-శాయంపేట

గణేష్ నవరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ప్రతి వీధి వీధికి వినాయక మండపాలు ఏర్పాటు చేస్తుండగా, వీటికి భిన్నంగా మండలంలోని సూరంపేట గ్రామస్తులు గత 32 ఏళ్లుగా కుల మతాలకతీతంగా ఒకే ఒక వినాయక విగ్రహ మండపం ఏర్పాటుచేసి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు. 32 ఏళ్ల క్రితం గ్రామంలో ప్రైవేట్ పాఠశాల టీచర్ వెంకట్రాం రావు వినాయక విగ్రహం ఏర్పాటు చేసి ఉత్సవాల నిర్వహించినట్లు గ్రామస్తులు తెలిపారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఏడాది గ్రామస్తులందరూ కలిసికట్టుగా శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయంలో ఒకే ఒక వినాయక మండపం ఏర్పాటు చేసి, వినాయక నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ పావురాల సారంగం తెలిపారు. ఈ ఏడాది వినాయక



ప్రతిమను సూరం రజిత-మాధవరెడ్డి దంపతులు బహుకరించినట్లు తెలిపారు. గ్రామంలో ఒకే ఒక వినాయక మండపం ఏర్పాటు చేయడంతో గ్రామస్తులు అందరూ ఐకమత్యంతో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహిస్తూ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తూ మిగిలిన గ్రామాలకు ఆదర్శంగా నిలుస్తున్నారు.

మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ-మహదేవపూర్

మినిస్టర్ క్వార్టర్స్ లో ఐటి మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు, అన్నారం మాజీ ఎంపిటీసి మంచినీళ్ళ దుర్గయ్య, యూత్ నాయకులు పర్శవెన నగేష్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెన్నపురెడ్డి రాజశేఖర్,కోడిపెల్లి అనుదీప్ శనివారం కలిసి వినతి పత్రాలు అందచేసారు. అన్నారం వెటర్నరీ హాస్పిటల్‌కు కొత్తగా డాక్టర్ పోస్ట్ ఇప్పించాలని, మహాదేవపూర్,సూరారం,అన్నారం గ్రామాల వెటర్నరీ హాస్పిటల్లకి మరమత్తులు ఇప్పించాలని. అన్నారం ఎస్టి కాలనీ కి త్రీ ఫేజ్ లైన్ మంజూరు ఇప్పించుట రాష్ట్ర ఎస్సీ సెల్ నుండి ఎస్సి నామినేటెడ్ పోస్టు మంచినీళ్ళ దుర్గయ్యకు ఇవ్వాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యుత్ భత్రతా నియమాలు పాటించాలి

నవతెలంగాణ-పర్వతగిరి

వినాయక చవితి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన గణేష్ మండపాల వద్ద విద్యుత్ భద్రతా నియమాలు తప్పనిసరిగా పాటించాలని పర్వతగిరి ఏడీఈ చంద్రమౌళి సూచించారు.ఈ పండుగ ఉత్సవాలు 11రోజుల పాటు నిర్వహి స్తున్నందున మండపాలకు ప్రజలు, భక్తులు వస్తున్న క్రమంలో మండప నిర్వాహకులు ఎలాంటి ప్రమాదాలు జరుగకుండా మండపాల వద్ద విద్యుత్ భద్రతా చర్యలు, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలు సూచనలు చేశారు.

నేడు దివ్యాంగులకు సహాయ ఉపకరణాలకు ఎంపిక శిబిరం

నవతెలంగాణ-మహదేవపూర్

శారీరక దివ్యాంగులకు సహాయ ఉప కరణాలు అందించడానికి ఎంపికకు ఉచిత శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు తాసిల్దార్ ప్రహ్లాద్ రాథోడ్ ఆదివారం ప్రకటనలతో పేర్కొన్నారు. నేడు తహసీల్దార్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ, హైదరాబాద్ ఆధ్వర్యంలో నిపుణుల సహ కారంతో శారీరక దివ్యాంగులకు అవసరమగు బ్యాటరీ ట్రై సైకిల్, కాలిపర్స్, కత్రిమ కాళ్ళు, వినికిడి మిషిన్లు, వీలు చైర్లు, స్టిక్స్ అందజేయుటకు ఎంపిక శిబిరం ఏర్పాటు చేస్తున్నామన్నారు. అర్హులైన దివ్యాంగులు సదరం ధ్రువీకరణ పత్రం గలవారు మాత్రమే హాజరు కావాలని తెలిపారు. శారీరక దివ్యాంగ అభ్యర్థులు తమ కుల, ఆదాయం ధ్రువ పత్రం, ఆధార్ కార్డు, వైకల్య ధ్రువ పత్రం(సదరం),మూడు పాస్ పోర్ట్ సైజ్ ఫొటోలు తప్పక తీసుకు రావాలని ఈ అవకాశాన్ని సద్వి నియోగం తాసిల్దార్ చేసుకోవాలని కోరారు.

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా కొలువుదీరిన గణనాథులు

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వినాయక చవితి సందర్భంగా గణనాథులను ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టింపజేశారు. యువత ఆనందోత్సహాలతో శుక్రవారం రాత్రి నుంచే వినాయక విగ్రహాలను ట్రాక్టర్లు, లారీలు తదితర వాహనాల్లో తరలించి శనివారం ఉదయం ప్రత్యేక పూజలతో ప్రతిష్టింపజేశారు. యువత డప్పు చప్పుళ్లు, డీజే మోతలతో అలరిస్తూ పండుగ వాతావరణాన్ని సృష్టించారు. ఆదివారం పలు వినాయక మండల వద్ద అన్నదాన కార్య క్రమాలు ప్రారంభమయ్యాయి. నవరాత్రులు పూర్తయ్యే వరకు అన్నదాన కార్యక్రమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, ఉదయం, సాయంత్ర నిర్వహించనున్నారు. పోలీసు శాఖ, విద్యుత్ శాఖ అధికారులు మండపాల నిర్వాహకులకు సూచనలు చేస్తున్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబాబాద్
సోమవారం సెప్టెంబర్ 09, 2024 www.navatelangana.com

విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు..

గురుకుల పాఠశాల తనిఖీలో ఎమ్మెల్యే రాంచంద్రునాయక్



నవతెలంగాణ-మరిపెడ

ప్రభుత్వ గురుకుల పాఠశాలలో సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, విధుల్లో అలసత్వం వహిస్తే కఠిన చర్యలు తప్పవని ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రాంచంద్రునాయక్ హెచ్చరించారు. ఆదివారం ఆయన మరిపెడ మున్సిపల్ కేంద్రంలోని మహాత్మా జ్యోతి రావు పూలే బాలికల గురుకుల పాఠశాలను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రునాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసమయంలో ప్రిన్సిపాల్ అందుబాటులో లేకపోవటంతో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎడతెరిపి లేని వర్షాల కారణంగా గురుకులంలో విద్యార్థుల స్థితిగతులను గురించి ఆరా తీసేందుకు గురుకులాన్ని సందర్శించారు. అనంతరం పాఠశాల పరిసరాలను, తరగతి గదులు, విశ్రాంతి గదులను పరిశీలించారు. భోజన మెనూ గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి వారి సమస్యలు విన్నారు. వర్షాలు తగ్గుముఖం పట్టకా మరో మారు వస్తానని, విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన నాణ్యమైన విద్య అందిస్తామన్నారు.

శాస్త్రీయ సమాజం నిర్మాణంలో జేవీవీ కృషి అభినందనీయం

జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్



నవతెలంగాణ-మహబూబాబాద్

శాస్త్ర సమాజ నిర్మాణంలో జేవీవీ కృషి అభినందనీయమని మహబూబాబాద్ అడిషనల్ కలెక్టర్ డేవిడ్ అన్నారు. ఆదివారం మహబూబాబాద్ లో ఐఎంఏ హాల్‌లో పడకమల్ల బ్రహ్మం అధ్యక్షతన జన విజ్ఞాన వేదిక ఐదవ మహాసభ అత్యంత ఉత్సాహంగా జరిగింది ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ తో పాటు పూర్వ నీట్ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు, జిల్లా గౌరవ అధ్యక్షులు డాక్టర్ బానోతు నెహ్రూ రాథోడ్, డాక్టర్ భువనగిరి అనిల్ గుప్తా, డాక్టర్ బి వెంకట్రాములు. డాక్టర్ ఎస్ .బీంసాగర్‌లు మాట్లాడారు

జిల్లా నూతన కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ జిల్లా జన విజ్ఞాన వేదిక నూతన కమిటీ జన విజ్ఞాన వేదిక రాష్ట్ర బాధ్యులు ఎన్ఐటి పూర్వ ప్రొఫెసర్ కొత్త లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అలవాల నాగేశ్వరరావు ఎన్నికల అధికారులకు వ్యవహరించగా అధ్యక్షులుగా కనుమర్లపూడి సాహితీ శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా చొప్పరి శ్రీనివాస్, కోశాధికారిగా ఇమ్మడి సునీత ఏకగ్రీవంగా ఎన్నిక కావడం జరిగింది. గౌరవ అధ్యక్షులుగా డాక్టర్ బి.నెహ్రూ రాథోడ్, డాక్టర్ బి.అనిల్ గుప్తా, డాక్టర్ కాలేరు సత్యనారాయణ ఉపాధ్యక్షులుగా చిర్ర ఏకాంతం గౌడ్ ప్రతాపనీ, మంగపతి రావు మైసూర్ నాగయ్య, నాగన బోయిన స్వప్న రాచకట్ల రవి, వై కృష్ణ ప్రసాద్, కార్యదర్శులుగా ఆర్‌పీ ప్రసాదరావు, రాయపల్లి యాకయ్య ,కొండం వసుంధర్ సామ మల్లారెడ్డి, పి సాంబయ్య, శేషు, విద్య కన్వీనర్‌గా తడకమల్ల బ్రహ్మం ఆరోగ్యం కన్వీనర్‌గా తేలుకుంట్ల సునీత, శాస్త్ర ప్రచార రంగం కన్వీనర్ గా లింగంపల్లి దయానంద్, పర్యావరణం కన్వీనర్ జంపాల యాకయ్య,సమతా కన్వీనర్ ఎర్రంరెడ్డి ఉమాదేవి, సాంస్కృతిక కన్వీనర్ జక్కి నాగేశ్వర్, చెకుముకి అండ్ పబ్లికేషన్స్ కన్వీనర్ ఆగుర్తి సురేష్ ,సోషల్ మీడియా కన్వీనర్ నాగన్న బోయిన బాలాజీ, సోషల్ జస్టిస్ కన్వీనర్ కళ్లెం వెంకట్ రెడ్డి, ఆడిట్ కన్వీనర్ లుగా పరమాత్మ చారి, తుమ్మనపల్లి వెంకన్న, జిల్లా కమిటీ సభ్యులు లను ఎన్నుకున్నారు.

ముంపు ప్రాంతాల్లో కొనసాగుతున్న హెల్త్ క్యాంపులు

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాద్ జిల్లా మరిపెడ మండలంలోని ముంపు ప్రాంతాల ల్లో హెల్త్ క్యాంపులు కొనసాగుతున్నట్లు మరిపెడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గుగులోతురవి తెలిపారు. మండలంలో వరద ముంపు గ్రామాలైన సీతారాంతండ, బాల్ని ధర్మారం,ఉల్లేపల్లిలలో ఆదివారం వైద్యశిబిరాలు. కొనసాగుతుండగా శిబిరాలను ఆయన తనిఖీ చేసి పరిశీలించారు.ఈ శిబిరాల్లో మొత్తం 90మందికి పరీక్షించి మందులు పంపిణీ చేశారు. ఈకార్యక్రమం లో డాక్టర్ స్వామి, పల్లె దవాఖాన సిబ్బంది అఖిల, ఆచార్యులు, నర్సయ్య ఏఎన్ఎం లు కళ్యాణి ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

జనగాం

11కు ప్రజాభవన్ ప్రజావాణి వాయిదా

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

హైదరాబాద్‌లోని మహాత్మ జ్యోతిబా పూలే ప్రజాభవన్ లో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమం ఈ నెల 11వ తేదీకి వాయిదా వేసినట్లు ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్య ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అర్జీలను స్వీకరించేందుకు ప్రతి మంగళవారం, శుక్రవారం నిర్వహిస్తున్న క్రమంలో ఈనెల 10న ప్రజాభవన్‌లో 16వ కేంద్ర ఆర్థిక సంఘంతో ముఖ్యమైన సమావేశం జరుగుతున్న నేపథ్యంలో ఆరోజు జరగాల్సిన ప్రజావాణిని మంగళవారం నుంచి బుధవారానికి మార్చినట్లు వివరించారు. వివిధ జిల్లాల నుండి వచ్చే ప్రజలు ఈ విషయాన్ని గమనించాలని ప్రజాపాలన ప్రత్యేక అధికారి కోరారు.


మృతుల కుటుంబాలకు నాయకుల పరామర్శ.. ఆర్థికసాయం అందజేత



నవతెలంగాణ-బచ్చన్నపేట

బండనాగారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇజ్జగిరి రాములు తండ్రి ఇజ్జగిరి బాలయ్య మరణించారు. విషయం తెలిసిన డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. అలాగే బచ్చన్నపేట మండలం, గోపాల్ నగర్ గ్రామంలో నసిరుద్దీన్ కుమారుడు యువకుడు షాకీర్ మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం బచ్చన్నపేట మండల అధ్యక్షుడు నూకల బాలిరెడ్డి ఆధ్వర్యంలో జంగిటి విద్యానాథ్ ఆర్థిక సాయం అందించారు. అనంతరం ఆ కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని తెలియజేశారు. చిన్నరాంచర్ల గ్రామంలో జిల్లా మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు పిన్నింటి కావ్యరెడ్డి మామ ఉపాధ్యాయుడు పిన్నింటి మాధవరెడ్డి రిటైర్డ్ మృతి చెందగా, చిన్న రామచర్ల గ్రామంలో వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి పరామర్శించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు నూకల బాలిరెడ్డి, జంగిటి విద్యనాథ్, మాజీ మార్కెట్ చైర్మన్ మాసాపేట రవీందర్ రెడ్డి, అలువాలఎల్లయ్య, జిల్లా సందీప్, మహమ్మద్ మసూద్, గ్రామ శాఖ అధ్యక్షులు ఘనపురం నాగేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, కొప్పుల శ్రీధర్, దాచేపల్లి నర్సింగరావు, దిడిగా రమేష్, మాజీ సర్పంచ్ ఆముదాల మల్లారెడ్డి, గుర్రపు బాలరాజు, జ్యోతి భాస్కర్, ఎద్దు హరీష్, ఇజ్జగిరి పరుశు రాములు, నిడిగొండ సత్తయ్య, చల్ల సురేందర్ రెడ్డి, చల్ల సుధాకర్‌రెడ్డి, గంగరబోయిన మహేందర్, ఎల్లయ్య, చింతల కర్ణాకర్, పర్వతం యాదగిరి , బొట్టు సుధాకర్ తదితరులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు..



నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు కోడూరు మహాత్మాచారి జన్మదిన వేడుకలను తోటి మిత్రులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వేడుకలు నిర్వహించిన కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ పులిగిల్ల పూర్ణచందర్, జర్నలిస్టులు సందేల బాల సిద్ధులు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గుర్రపు బాలరాజు, సందెల సతీష్, ఎండి యాకూబ్, సందెల వెంకటేష్, చిమ్మల విజయభాస్కర్, రాగిరి మురళి నీల మల్లికార్జున్ తదితరులున్నారు.

కొలువుదీరిన గణనాథులు

నవతెలంగాణ-స్టేషన్ ఘనపూర్

నియోజక వర్గ వ్యాప్తంగా వాడవాడలా గణనాథులు శనివారం కొలువుతీరాయి. ముస్తాబు చేసిన మండపాల్లో వినాయక విగ్రహాలను ప్రతిష్టించి ప్రత్యేక పూజలు చేశారు. ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు ముందస్తుగా ప్రత్యేక అవగాహన సదస్సులు ఏర్పాటు చేశారు. మండలంలోని పలుచోట్ల గణనాథుడికి సీఐ జి.వేణు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భారీగా భక్తులు గణనాథులను దర్శించుకుని విఘ్నాలు తొలగాలని వేడుకున్నారు.

శాలివాహన సంఘం అధ్యక్షుడుగా తిరుపతి ఎన్నిక



నవతెలంగాణ- లింగాలఘణపురం

మండలంలోని గుమ్మడవెల్లి గ్రామంలో శాలివాహన సంఘ అధ్యక్షునిగా చెనిగచెర్ల తిరుపతిని శనివారం ఏకగ్రీవంగా ఎన్ను కున్నారు. .ఉపాధ్యక్షుడిగా చనిగచెర్ల కొమురయ్య ని ఎన్ను కున్నారు. సంఘ సభ్యులు వెంకటయ్య, సమ్మయ్య, చొక్కయ్య, బుగులయ్య వెంకటయ్య, సత్తయ్య, ఇస్తారు మల్లయ్య, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

అధికారులందరూ అప్రమత్తంగా ఉన్నారా..?



ముంపు ప్రాంతాల సమస్యలపై కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి ఆరా..

నవతెలంగాణ- మరిపెడ

మహబూబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురుస్తున్నందున అధికారులందరూ అప్రమత్తంగా ఉన్నారా అంటూ జిల్లా కలెక్టర్ ను కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి జి.కిషన్ రెడ్డి ఆరాతీశారు. ఆదివారం ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండల పర్యటన ముగించుకొని వెళుతున్న సందర్భంలో మరిపెడ పట్టణ కేంద్రంలో ని వారికోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ వద్దకు వెళుతున్న సందర్భంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వరదలు ముంపు ప్రాంతాల ప్రజల సమస్యల పై ఆరాదీశారు.వ రదల కారణంగా దెబ్బతిన్న ప్రాంతాల సందర్శన అనంతరం అధికారులతో సమాచారాన్ని తెలుసుకున్నారు. కిషన్ రెడ్డి వెంట రాష్ట్ర రెవెన్యూ,సమాచార, హౌసింగ్ శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, ప్రభుత్వ విప్, డాక్టర్ జాటోత్ రామచంద్రునాయక్ లను కలిసిన జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్, ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్ లతో మంత్రులు మాట్లాడారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలోని వరద బాధితులకు అందిస్తున్న సేవల గురించి వివరాలు అడగగా, జిల్లా కలెక్టర్ తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులుపెండ్లి రఘువీరారెడ్డి, పట్టణ అధ్యక్షులు తాజుద్దీన్, మాజీ సర్పంచ్ పానుగోత్ రామ్ లాల్, మాజీ ఎంపీటీసీ గంధసిరి అంబరీష, నాయకులు కాలం రవీందర్ రెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు అఫ్జల్, మేస్ప్ అశోక్ , గుండ గాని వెంకన్న, సుందర్ ,తదితరులు ఉన్నారు.

'సావిత్రమ్మ'కు ఘన నివాళి





తండోపతండాలుగా కదలొచ్చిన నాయకులు, అధికారులు ప్రజలు

నవతెలంగాణ-మహబూబాబాద్

సీపీఐ(ఎం) సీనియర్ నేత సోమన్న సతీమణి, ఐద్వా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షురాలు సూర్జపు సావిత్రమ్మ ఆదివారం అకాలమరణం పొందారు. ఆమె మృతి పట్ల పలువురు సంతాపం ప్రకటించి ఘన నివాళులర్పించారు. ఆమె మృతదేహానికి నివాళులర్పించేందుకు జిల్లా, పట్టణ ప్రజలు తండోపతండాలుగా తరలొచ్చి నివాళులర్పించారు. హైదరాబాద్ అపోలో ఆసుపత్రిలో ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళి నాయక్ ఆయన సతీమణి మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఉమా మురళి నాయక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి సందర్శించి పరామర్శించారు. ఆదివారం సోమన్నను మహబూబాబాద్ పట్టణానికి చెందిన వివిధ రాజకీయ పార్టీ నాయకులు పరామర్శించారు. సిపిఎం జిల్లా నాయకులు గునిగంటి రాజన్న ఆకుల రాజు అల్వాల వీరయ్య శెట్టి వెంకన్న కందునూరు శ్రీనివాస్ కుంట ఉపేందర్ బానోత్ సీతారాం నాయక్ సమ్మెట రాజమౌళి గునిగంటి మోహన్ డి రామ్మూర్తి కుర్ర మహేష్ భూక్య హరి నాయక్ బొమ్మెన అశోక్ కుమార్ సందర్శించి నివాళులర్పించారు. మానుకోట జిల్లా ఐద్వా అధ్యక్ష కార్యదర్శులు కందునూరి కవిత గాడి పల్లి ప్రమీల, చాగంటి భాగ్యమ్మ నివాళి అర్పించారు. యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ మల్లారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు ఏ మురళీకృష్ణ, ఎస్కే యాకూబ్ నివాళి అర్పించారు. కేజీకేఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు యమగాని వెంకన్న, గౌని వెంకన్న నివాళి అర్పించారు. గిరిజన సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బానోతు వెంకన్న, భూక్య హరినాయక్ నివాళి. అర్పించారు, కేవీపీఎస్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మండల మహేందర్, డి రామ్మూర్తి, వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు వి బాలకృష్ణ, ఎస్ఎఫ్ఐ జిల్లా కన్వీనర్ పట్ల మధు నాయకులు, గూగులోతు సూర్యప్రకాష్, అంగన్‌వాడీ సంఘం అధ్యక్ష కార్యదర్శులు బెస్త సంపూర్ణ ధారా స్నేహ బిందు, నాయకులు సరోజన పరామర్శించి సంతాపం తెలిపారు. కౌన్సిలర్లు చిట్యాల జనార్ధన్ బానోత్ హరినాయక్, తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు హరికోట్ల రవి, టీఎన్జీవో సంఘం రాష్ట్ర నాయకులు నాగబ్రహ్మాచారి, ప్రభుత్వ జిజిహెచ్ ఆస్పత్రి ఆర్ఎంఓ డాక్టర్ జగదీశ్వర్, పోస్టల్ ఎంప్లాయిస్ సంఘం నాయకులు రామచంద్ర రావు, మున్సిపల్ కమిషనర్ నోముల రవీందర్ డి ఈ ఉపేందర్ ఏ ఈ సురేష్ ఉద్యోగులు సుధాకర్ నాగేశ్వరరావు మహబూబాబాద్ ప్రముఖ వైద్యులు డాక్టర్ బి నెహ్రూ డాక్టర్ చింత రమేష్ డాక్టర్ జగన్మోహన్రావు డాక్టర్ అనిల్ గుప్తా డాక్టర్ ఇంద్రసేనారెడ్డి డాక్టర్ చంద్రశేఖర్ డాక్టర్ ఇంద్రసేనారెడ్డి రిటైర్డ్ సిఐ రవీందర్ జర్నలిస్టు సంఘం నాయకులు నవాబ్ దేవదాయశాఖ అధికారి కొడకండ్ల వెంకటరెడ్డి కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఘనపురం అంజయ్య నాయకులు చుక్కల ఉదయ్ చందర్ ఖలీల్ ఎడ్ల రమేష్ మైనార్టీ సంఘం నాయకులు ఎండి ఇక్బాల్ అమీద్ ముల్ సాబ్ జమీల్ ఫిరోజ్ ఫయాజ్ మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఎమ్మార్పీఎ జిల్లా అధ్యక్షులు కొండ్ర ఎల్లయ్య ఉపాధ్యాయ సంఘాల నాయకులు తక్కెళ్ళపల్లి ప్రభాకర్ రావు కళ్లెం వీరారెడ్డి సోమ గోవర్ధన్ చెంచు శ్రీశైలం బలాష్టి రమేష్ రాచకొండ ఉపేందర్ బిజెపి నాయకులు గద్దం అశోక్ మహబూబాబాద్ జిల్లా ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షులు నాలా నరసింహారావు నాయకులు సదాశివుడు భువనగిరి గిరిధర్ గుప్తా న్యూ డెమొక్రసీ నాయకులు మండల వెంకన్న లింగా నాయక్ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బానోత్ శంకర్ కోటేశ్వరరావు మున్సిపల్ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కాంపల్లి శ్రీను పార్వంది కృష్ణ జరిగిన విద్యావంతుల సిండికేట్ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు గుగులోతు కిషన్ నాయక్ వివిధ వార్డుల నుంచి మహిళలు వివిధ పార్టీ నాయకులు భారీ సంఖ్యలో తరలివచ్చి నివాళి అర్పించారు.

నిత్యం ప్రజా సేవకే అంకితం

మహబూబాబాద్ పట్టణంలో పాత బజార్లో గుమ్మనూరు ప్రాంతానికి చెందిన ప్రజలకు వెన్నుదన్నుగా అండదండగా సావిత్రమ్మ సేవలు అందించారు. ఆ ప్రాంత ప్రజలు తమకు ఏ కష్టం వచ్చినా సావిత్రమ్మ తలుపు తట్టేవారు సహాయం కోరి వచ్చిన వారందరికీ నేనున్నానంటూ అభయ హస్తమించి ఆదుకునేవారు ఎంత కష్టం వచ్చినా సావిత్రి అక్కకు చెప్పుకుంటే తీరిపోతుంది అని ఆ ప్రాంత ప్రజలు భావించేవారు. ఇంటికి ఎవరు వచ్చినా అల్పాహారం ఇచ్చి బాబులు అడిగి తెలుసుకునేవారు. మహిళలకు పేదలకు అన్యాయం చేసిన వారు ఎంతటి వారైనప్పటికీ వారిని నిలదీసి ప్రశ్నించడంలో సావిత్రమ్మ ముందు ఉండేవారు. పార్టీ జిల్లా రాష్ట్ర నాయకత్వం ఎవరు వచ్చినా సావిత్రమ్మను పేరు పెట్టి పిలిచి పలకరించేవారు. పార్టీ తీసుకునే పోరాటాలు నిర్ణయాలలో ఆమె సలహాలు సూచనలు తప్పకుండా ఉండేవి.

వరద బాధితులకు ఆర్థికసాయం.. నిత్యవసర సరుకులు పంపిణీ..



నవతెలంగాణ -మరిపెడ

మరిపెడ మండలం ఉల్లేపల్లి గ్రామంలోని ముంపు బాధిత కుటుంబాలకు సెన్సేషనల్ గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులను ఆదివారం మరిపెడ సీఐ రాజకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సై సతీష్ గౌడ్, ఎస్ఐ సతీష్ కుమార్. కంపెనీ సభ్యులు పాల్గొన్నారు.

సీతారంతండాలో..

ముంపు ప్రాంతమైన సీతారాం తండాలో మరిపెడ మాజీ ఎంపీపీలు అరుణ రాంబాబు, గుగులోతు వెంకన్నల ఆధ్వర్యంలో 56 కుటుంబాలకు రూ:1000 నగదు 25 కేజీల బియ్యం చొప్పున బాధితులకు అందజేశారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచ్ బిక్కు నాయక్, లక్ష్మీ లక్పతి నాయక్, పీఏసీఎస్ డైరెక్టర్ బాలనాయక్, పూర్ణ, ప్రకాష్, నరేందర్, తదితరులు ఉన్నారు.

బాల్నిధర్మారంలో..

మరిపెడ మండలం బాల్ని ధర్మారం గ్రామంలో వరద ముంపుకు గురైన 392 కుటుంబాలకు పలువురు వ్యాపారస్తులు ఆర్థిక సాయాన్ని, నిత్యవసర వస్తువులను పంపిణీ చేశారు. ఆర్థిక సహకారం అందించిన వారిలో ప్రముఖ వ్యాపారవేత్తలు కర్లపాటి మధు, ఉప్పల వెంకటేశ్వర్లు(సోమ ఫిల్లింగ్ స్టేషన్), గర్రెపల్లి కాంతారావు, ధారం దేవేందర్, వాబిలిశెట్టి వేణు, కర్లపాటి అనిల్, తల్లాడ లక్ష్మీకాంత్, కోసూరి రవి, ఉల్లి రాము, పర్వీన్ ప్లాస్టిక్, బాలాజీ ప్లాస్టిక్ (విశాల్), సోమ వీరభద్రం, గోండ్రాల భాస్కర్, ఉప్పల ఉదయభాస్కర్, ప్రతాపని నవీన్, తల్లాడ అశోక్, రాజమత కిరాణం, బోనగిరి సురేష్, తల్లాడ చంద్రమోహన్, ఉల్లి విజయ్,దారా నాగరాజు, భవాని కిరాణం, గర్రెపల్లి శ్రీనివాస్, ఉల్లి రమేష్, ముత్యాల నవీన్, సిరి ఫ్యాషన్, రవి బేకరీ, చారుగొండ్ల వెంకటేశ్వర్లు, ఉప్పల సురేష్, తల్లాడ శ్రీనివాస్ (అను కిరాణం), వంగపల్లి భరత్,, వెర్మారెడ్డి నర్సింహారెడ్డి. తదితరులు ఉన్నారు.

బాధితులకు టిఆర్ఎస్ కిట్లు పంపిణీ



నవతెలంగాణ-మహబూబాబాద్

మహబూబాబాద్ జిల్లాలో వరద బాతులకు మాజీ మంత్రి తన్ని హరీష్ రావు నిత్యవసర సరుకులు కిట్లు పంపిణీ చేసినట్లు జిల్లా అధ్యక్షురాలు మాలోత్ కవిత తెలిపారు ఆదివారం మానుకోట టిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బాధితులకు ఈ కిట్లు అందజేశారు. బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు మాలోత్ కవిత, మాజీ మంత్రి సత్యావతి రాథోడ్, డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్ మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయక్, మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌లు పాల్గొన్నారు.


కొలువుదీరిన గణనాథులు



నవతెలంగాణ-బయ్యారం:

గణపతి నవరాత్రి ఉత్సవాలు మండల వ్యాప్తంగా శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మండపాలను నిర్వాహకులు ఆకర్షణీయంగా రూపొందించారు. వినాయక విగ్రహాలను పండ్లు, పూలు, పత్రితో అలంకరించారు. మండల కేంద్రంతో పాటు, మండలంలోని ఏజెన్సీ గ్రామాలల్లో ఆకర్షణీయమైన రూపాల్లో వినాయక మండపాలను ఏర్పాటు చేశారు.

రాజమణి కుటుంబానికి మాజీ ఎంపీ కవిత పరామర్శ..



నవతెలంగాణ-కేసముద్రంరూరల్

కేసముద్రం మండల అర్పణపల్లి గ్రామానికి చెందిన కేంచ మోగిలి భార్య కేంచ రాజమణి శనివారం రోడ్డు ప్రమాదంలో మరణించగా మాజీ ఎంపీ కవిత మాలోతు కవిత పార్థివదేహన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. ఈ కార్యక్రమంలో గ్రామ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు షేక్ జానీ , మోడం రాజు, గంధసిరి సోమన్న , బబ్బురు ఉప్పలయ్య , ఈర యాదమ్మ, కేంచ కట్టయ్య సైదులు, వెంకటమల్లు సింగని యాకన్నా, నరేష్, భరత్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి మాజీ సర్పంచ్ లింగన్న గౌడ్ చేయూత

నవతెలంగాణ- తొర్రూర్ రూరల్

బాధిత కుటుంబానికి వెంకటాపురం మాజీ సర్పంచ్ శీలం లింగన్న గౌడ్ ఆర్థిక సహాయం అందజేశారు మండలంలోని వెంకటాపురం గ్రామంలో ఇటీవల అకాల భారీ వర్షం కారణంగా బర్లచెరువులో ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన గుండాల చిన్న నరసయ్య కుటుంబానికి పరామర్శించి ఆ కుటుంబానికి 50 కేజీల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలొ మాజీ సర్పంచ్ శీలం వెంకన్న,టిఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోరెడ్డి వీరారెడ్డి, బొలగాని మల్లేష్, గాదగాని రాంబాబు, గుండాల యాదగిరి, గుండాల సాయిలు, ప్రసాదు, రంజిత్, వెంకన్న, కాలనీవాసులు పాల్గొన్నారు.

తప్పిపోయిన వృద్ధురాలు... కేసు నమోదు

నవతెలంగాణ-గార్ల:

మండల పరిధిలోని పినిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన గోడిశాల యాకమ్మ(85) మతిస్థిమితం లేని వద్ధురాలు తప్పి పోయినట్లు ఎస్సై ఎస్.జీనత్ కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై జీనత్ కుమార్ వెల్లడించిన వివరాల ప్రకారం యాకమ్మ అనే వృద్ధురాలు 20 రోజుల క్రితం మతిస్థిమితం లేకుండా ఇంట్లో నుండి వెళ్ళిపోయిందని యాకమ్మ కూతురు మేక పోతుల రాజా ఇచ్చిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఘనంగా ఎమ్మెల్యే కనకయ్య జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-బయ్యారం:

ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య జన్మదిన వేడుకలను ఆదివారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. . ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు సనప సోమేశ్, బత్తిని రామ్మూర్తి గౌడ్, గోపాల్, సొసైటీ డైరెక్టర్ సీతారాం రెడ్డి, పోలేబోయిన వెంకటేశ్వర్లు, టౌన్ అధ్యక్షులు నాయిని శ్రీనివాస్ రెడ్డి, పర్షిక రాజు, బుగ్గారపు నాగేశ్వరరావు, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు భూక్య రవి, రమేష్, గోవర్ధన్, లింగయ్య, వెంకన్న, ఉపేందర్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల:

ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక పార్టీ కార్యాలయంలో పిఎసిఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గా ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు ల చేతుల మీదుగా కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణీ చేశారు. అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లో రోగులకు పాలు,పండ్లు, బ్రెడ్ ప్యాకెట్ లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు ఎం..రాము గౌడ్, బి నాగేశ్వరరావు, బి.సుందర్, ఎస్. ప్రవీణ్ కుమార్, యాకూబ్ పాషా, బి.రామ్ సింగ్, బాబూలాల్, లెనిన్, వెంకయ్య, కుమార్ గౌడ్, నరసయ్య, బి సురేష్, ఎం. వెంకన్న, తదితరులు ఉన్నారు.

పూజలందుకుంటున్న గణనాధులు

నవతెలంగాణ-గూడూరు

వినాయక చవితి సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలో వాడవాడల్లో గణనాథులను ఆయా ఉత్సవ కమిటీల నిర్వాహకులు ప్రతిష్టించారు సోమవారం ఉదయం నుండి గణనాధుని విగ్రహ ప్రతిష్టలను కొనసాగించారు. గ్రామాలలో పలు యూత్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నవరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. వేద మంత్రాల మధ్య గణనాథులను ప్రతిష్టించారు. గూడూరు మండల కేంద్రంలో పలు దేవాలయాల్లో గణనాథులను ప్రతిష్టించారు. తొమ్మిది రోజులపాటు నవరాత్రి వేడుకలు కొనసాగనున్నాయి.

గార్ల:

జై భోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ వినాయక చవితి పర్వదిన వేడుకల ను శనివారం మండల వ్యాప్తంగా వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. మండపాల వద్ద ప్రత్యేక అలంకరణ లు చేసి వాడవాడలలో ఏర్పాటు చేసిన మండ పాలలో ఉత్సవ కమిటీ సభ్యులు గణనాథులను ప్రతిష్ఠించారు.పలు మండ పాలలో భక్తులతో పాటు స్దానిక ప్రజలు గణనాథుడికి పూజలు నిర్వహించి స్వామి వారి ఆశీస్సులు అందుకున్నారు.

రెడ్ స్టార్ యూత్ అధ్వర్యంలో

వినాయక చవితి పర్వదిన వేడుకల సందర్భంగా మండలంలోని పినిరెడ్డిగూడెం లో రెడ్ స్టార్ యూత్ అధ్వర్యంలో గణనాథుడి విగ్రహాన్ని ప్రతిష్ఠించారు. డప్పు వాయిద్యాలతో,ప్రత్యేక పూజలతో అట్టహాసంగా వినాయకుడి విగ్రహన్ని ఏర్పాటు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువత, మహిళలు, చిన్నారులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

మండలంలోని వివిధ గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక వైద్యాధికారి డాక్టర్ నందనాదేవి తెలిపారు. మండలంలోని నైనాల, రావిరాల, మదనతుర్తీ, గ్రామాలలో ఉచిత వైద్య శిబిరాలను ఆదివారం నిర్వహించి మందులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను ఉచితంగా అందిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్‌వసంత ఏఎన్ఎం యశోద ఆశాలు, మహేశ్వరి. కవితలు పాల్గొన్నారు.

బాధితులకు నష్టపరిహారాన్ని అందించాలి.

మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నవతెలంగాణ -మరిపెడ

బాధితులకు నష్టపరిహారాన్ని ప్రభుత్వం త్వరగా అందించి ఆదుకోవాలని మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ అన్నారు. ఆదివారం మరిపెడ మండలం, ఉల్లేపల్లి, బాల్ని ధర్మారం గ్రామలల్లో ఇటివలే కురిసిన భారీ వర్షాలకు గాను ఆకేరువాగు పొంగి వరదలకు తీవ్రంగా నష్టపోయిన దాదాపు 130 కుటుంబాలకు నిత్యవసరవస్తువులు, సరుకులను మాజీ ఎమ్మెల్యే డిఎస్ రెడ్యానాయక్, మహబూబాబాద్ జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావుల చేతుల మీదుగా బాధితులకు పంపిణీ చేశారు. వారి వెంట బీఆర్ ఎస్ నాయకులు కుడితి మహేందర్‌రెడ్డి, గూగులోత్ వెంకన్న, రాంబాబు, తేజావత్ రవీందర్,గ్రామ మాజీ సర్పంచ్ చిరబోయిన ప్రభాకర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సూరయ్య, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

త్రుటిలో తప్పిన ప్రమాదం

నవతెలంగాణ- ఇనుగుర్తి

మండలంలోని చిన్ననాగారం గ్రామంలో శనివారం సాయంత్రం కురిసిన భారీ వర్షానికి రోడ్డుపై వరద నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలకు ఇబ్బందికరంగా మారింది. మండలంలోని పాత తండాకు చెందిన ఇస్లావత్ మోహన్ వాగు దాటితే తమ స్వస్థలానికి చేరుకుంటానని ద్విచక్ర వాహనంతో వెళుతుండగా వరద ప్రవాహం తీవ్రంగా రావడంతో ప్రవాహంలో కొట్టుకుపోయాడు. మధ్యలో చెట్టును పట్టుకొని ఉండడంతో వరద ప్రవాహం తగుముఖం అయ్యాక సురక్షితంగా బయటకి వచ్చాడు. సంఘటన స్థలానికి చేరుకున్న నెల్లికుదురు ఎస్ఐ రమేష్ బాబు స్థానికుల సహాయంతో ద్విచక్ర వాహనాన్ని బయటకి తీసుకురావడం జరిగింది. నెల్లికుదురు, కేసముద్రం మధ్య శనివారం రాత్రి రాకపోకలు నిలిచిపోవడంతో వాహనాలు రోడ్లపై నిలిచాయి.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: ఎంపీడీవో

నవతెలంగాణ-పెద్దవంగర:

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో జిల్లాలో రానున్న మూడు రోజులు పాటు భారీ వర్షాలు పండుతాయని, ప్రభుత్వం జిల్లాను రెడ్ అలెర్ట్ ప్రకటించిందని ఎంపీడీవో వేణుమాధవ్ తెలిపారు. మండలంలోని జౌసలి తండా, బొమ్మకల్ గ్రామాల్లో నిర్వహించిన వైద్య శిబిరాలను ఆయన సందర్శించారు. అనంతరం చిట్యాల గ్రామంలో కొనసాగుతున్న అవెన్యూ ప్లాంటేషన్ ను పరిశీలించారు.

